


విప్లవకర సిద్ధాంతం లేకుండా విప్లవోద్యమ నిర్మాణం సాధ్యం కాదు
- లెనిన్

# న్యూడెమోక్రసీ
బులెటిన్

2020 జూన్ | ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కమిటీ | సంపాదకుడు : వై.సాంబశివరావు

## 5 విడతలుగా కేంద్రం ప్రకటించిన కట్టుకథల కోవిడ్-19 ప్యాకేజి!

దేశ ప్రధాని మోడీ మే 12న ప్రకటించిన ఉపశమన సహాయ పథకానికి సంబంధించిన నిర్దిష్ట చర్యలను ఆర్థిక మంత్రి సీతారామన్ మే 13 నుండి 17 వరకు వరుసగా 5 రోజులు ప్రకటనలు చేశారు. ప్రజలకు సంబంధించిన ఉపశమన సహాయంలో చెప్పుకోతగినది ఒక్కటి కూడా ఈ ప్రకటనలలో లేదు. ఆమె బాగా తయారై, అందరికీ తెలిసిన నేర్పరితనంతో కూడా ప్రజలను పిచ్చివాళ్లను చేయటానికి మంత్రి ప్రయత్నించింది. ప్రభుత్వానికి ఏ విధమైన నిజాయితీ వుందని కూడా ప్రజలకు ఆమె హామీ ఇవ్వలేక పోయింది. దీనికి ప్రామాణికతగా ఆవిర్భవించిన, పెరుగుతున్న వలస కార్మికుల సంఖ్యలో ఇది స్పష్టంగా కనిపించింది. ప్రజలపై ప్రభుత్వం ప్రారంభించిన హిమాలయాల స్థాయి విషాదంలో వలస కార్మికులు పురాణ పాత్రలుగా వుండి, దుస్సాహసంతో తమ ఇళ్లకు కాలినడకన నడుస్తున్నారు. పేదలకూ, అవసరమైన వారికీ ఈ ప్యాకేజీలో ఏమీ లేదు. ఆ వైపు జేబు మొత్తం ఖాళీగానే వుంది.

అయితే, ప్యాకేజీకి మరోవైపు ఖాళీగా లేదు. మోడీ ఆధ్వర్యాన వున్న ఆర్‌యస్‌యస్-బిజేపి ప్రభుత్వం ప్రజల ఈ విషాదాన్ని విదేశీ, స్వదేశీ కార్పోరేట్లు, భూస్వాముల పండుగగా మార్చింది. సాధారణ పరిస్థితులలో చేపట్టలేని సంస్కరణలను ప్రస్తుత సంక్షోభాన్ని ఒక అవకాశంగా వినియోగించుకొని ప్రారంభించింది. కార్పొరేట్లు దీర్ఘకాలంగా అడుగుతున్న కార్మిక చట్టాలలో మార్పులనూ, పాలక వర్గాలు దీర్ఘకాలంగా కలలుకంటూ, అమలు చేయలేని మరీ ముఖ్యంగా వ్యవసాయ రంగంలో మార్పులనూ బలంగా ముందుకు తెచ్చింది.

మనం స్థూలంగా విషయాన్ని ముందుగా చూద్దాం. ఉపశమన సహాయ ప్యాకేజీగా చెప్పబడుతున్న ఈ ప్యాకేజీ ఎంత మాత్రం సహాయానికీ, ఉపశమనానికి తోడ్పడేదిగా లేదు. ఈ ప్యాకేజీ రూ॥ 20,97,053 కోట్లు వుందనీ, స్థూల జాతీయోత్పత్తిలో దాదాపు 10 శాతంగా వుంటుందని ఆర్థిక మంత్రి పేర్కొన్నది. ఆమె లెక్కలు కేవలం "శేరుంబావు గోధుమలకు" ఒక పేద రైతును బానిసగా చేసుకునే గ్రామ వ్యాపారి వ్యవహారంలా వుంది. అయితే, ప్యాకేజీని వివరంగా పరిశీలించినట్లయితే, లెక్కల బండారం వెల్లడవుతుంది. ఇందులో ప్రభుత్వం పెట్టే ఖర్చు ఎంత మాత్రం లేదు. బ్యాంకులకు రిజర్వు బ్యాంకు ఇచ్చే అప్పులు, అప్పులు ఇవ్వటానికి బ్యాంకులను ప్రోత్సహించటానికి చర్యలు, అప్పులకు హామీలు, అది కూడా పాక్షికంగా ఇచ్చే డబ్బుకు పూచీకత్తులు ఈ ప్యాకేజీలో వున్నాయి. కొనసాగుతున్న ప్రభుత్వ పథకాల ఖర్చు, ముందు సంవత్సరాలలో పెట్టే ఖర్చు, ఇప్పటికే ఆమోదించబడిన పథకాలపై పెట్టే ఖర్చులు కూడా ఈ ప్యాకేజీలో చేర్చుట జరిగింది. కరోనా వైరస్‌ను అదుపు చేయుటలో నిమగ్నమైనట్లుగానూ, అందువల్ల, మొత్తం చేసే ఖర్చు అంతా కరోనా ఉపశమనానికే ఖర్చు చేస్తున్నట్లుగానూ ప్రభుత్వం చిత్రించుకుంటూ పేర్కొంటోంది. కరోనా ఉపశమన సహాయం సంపన్నులు, శక్తివంతులైన వారి ప్రయోజనాలను దెబ్బతీస్తుందనీ, ప్రజల నుండి ప్రభుత్వం రాజకీయ దూరం పాటిస్తున్నట్లుగా మొత్తం వ్యవహారం కనిపిస్తోంది.

మొత్తం 5 రోజుల కసరత్తులో ప్రకటించిన ప్యాకేజీలో రెండు అత్యంత ముఖ్యమైన అంశాలు స్పష్టంగా కనిపిస్తాయి. 1) ప్రజలకు ఉపశమన సహాయం క్రింద ఖర్చులకు చాలా తక్కువ డబ్బు ప్రకటించుట జరిగింది. ఆర్థిక వ్యవస్థలో

( మిగతాది 2వ పేజీలో )

## వలస కార్మికుల చీకటి బ్రతుకులపై నల్లటి ముసుగుల్ని చింపిన 'కరోనా'! మరుగునపడ్డ మరో రెండు చీకటి కోణాలు - ఓ వ్యాఖ్య!

'కరోనా' ఇంతవరకూ ఊరూ, పేరూ తెలియనిది. అది అణుబాంబు వంటిది కాదు. పరమాణుబాంబు వంటిది కాదు. అది కేవలం ఓ వైరస్. అది క్రిమి కూడా కాదు. అర్ధ క్రిమి కూడా కాదు. కంటికి కనిపించని సూక్ష్మజీవి మాత్రమే. అది ప్రపంచాన్ని వణికించింది. కోట్లమందిని అభద్రతలోకి నెట్టింది. మినియన్ల మందిని ప్రాణభీతికి గురిచేసింది. లక్షల మందిని ఆసుపత్రులకు చేర్చింది. పదుల వేలమందిని శ్మశానాలకు చేర్చింది. అది ఆకస్మిక దాడితో ఇలాంటి వంద నేరాలను చేస్తే చేసివుండొచ్చు. కానీ ఈ నేరాలతోపాటు మరో అమానుష నేరాన్ని తొలిసారి బట్టబయలు చేసిన ఘనత కూడా చరిత్రలో కరోనా వైరస్‌కే దక్కుతుంది. కుహనా నాగరిక సమాజంచేత సుమారు 15 కోట్ల మందిని తొలిసారి మనుషుల జాబితాలో వేయడంలో కరోనా వైరస్ ఒక సాధనంగా మారింది. వాళ్ళే వలస కార్మికులు.

ఔనుమరి! దాదాపు 15 కోట్ల మంది వలస కార్మికులను రాజ్యం తొలిసారి రోడ్డెక్కించింది. ఈ రాజకీయ ప్రక్రియకి 'కరోనా వైరస్' ఒక ఉత్ప్రేరకంగా మారింది. వాళ్ళు కిక్కిరిసిన రైళ్ళలో ప్రయాణించినంత కాలం మనుషులుగా గుర్తింపుకు నోచుకోలేదు. వాళ్ళు తమ స్వంత కాళ్ళ మీద ప్రయాణానికి దిగడంతో మనుషులుగా గుర్తింపు పొందారు. అందుకే మానవజాతిపై ప్రాణాంతక వ్యాధిగా దాడికి దిగిన కరోనా వైరస్, మరో మంచిపని కూడా చేసింది. అదే కోట్లాది మంది వలస కార్మికులకు మనుషుల హోదాను కల్పించే పరివర్తనా ప్రక్రియలో ఒక సాధనంగా మారడం!

ఇంతవరకూ గడిచిన కాలంలో వలస కార్మికులకు మనుషులుగా గుర్తింపులేదు. ఆ కాలంలో వాళ్ళ చెమట వాసనను కుహనా నాగరిక సమాజం అసహ్యించుకున్నది. వాళ్ళు మురికి బట్టలను అసహ్యించుకున్నది. తమ శ్రమను మరిచిపోవడానికి అలవాటు చేసుకున్న ఖైనీ, గుట్కాలను అసహ్యించుకున్నది. రైళ్ళల్లో మరుగుదొడ్డి వద్ద తొక్కిసలాట మధ్య కూర్చొన్న దృశ్యాలను ఛీకొట్టింది. వాళ్ళ మొఖాలను చూస్తేనే 'ఛీఛీ' అంటూ దూరంగా జరిగింది. కానీ కరోనా కారణంగా వాళ్ళను తమ సాటి మనుషులుగా నాగరిక సమాజం ఆదరించింది. చెప్పులు లేని కాళ్ళను చూసి చెప్పుల్ని దానం చేసింది. వివస్త్రస్థితిని చూసి వస్త్రదానం చేసింది. వాళ్ళ ఆకలిని చూసి అన్నదానం చేసింది. ఇంకా ఎన్నెన్నో దానం చేసి ఆలింగనం చేసుకున్నది. కొన్ని దశాబ్దాల పాటు వలస కార్మికుల పట్ల ప్రదర్శించిన 'అసహ్యం' హఠాత్తుగా అదృశ్యమైనది. అభిమానం వెల్లువెత్తింది. కరోనాకు ముందున్న స్థితిని కరోనా హఠాత్తుగా మార్చివేసింది.

వలస శ్రామికవర్గం ఇప్పుడు నాగరిక సమాజం చేత హఠాత్తుగా ప్రేమాదరణ పొందిన చోట్లు వాళ్ళు నిత్యం శ్రమించే పనిస్థలాలు కావు. పనిస్థలాలను వదిలేసి ఇంటిమొఖం పట్టిన తర్వాత మాత్రమే. ఇంకా చెప్పాలంటే, రోడ్లమీద మాత్రమే! స్వర్ణభుజిగా పిలవబడే హైవేలతో కూడిన జాతీయ రహదారుల మీద మాత్రమే! అంతే తప్పా నిరంతరం తమ శ్రమశక్తిని సరుకుగా అమ్ముకునే పనిస్థలాలలో మాత్రం కాదు. ఇప్పుడు వెలుగుజూసిన వలస కార్మికుల వ్యథలన్నీ వారి పనిప్రదేశాలతో ఎలాంటి సంబంధమే లేని, నిజానికి వాళ్ళకు మనుషులుగా గుర్తింపు ఇవ్వని పనిస్థలాలు ఈనాటికీ తెరమరుగునే వున్నాయి.

( మిగతాది 16వ పేజీలో )

(మొదటి పేజీ తరువాయి)

డిమాండు పునరుద్ధరించటానికి పూతమిచ్చే చర్యలను పూర్తిగా విస్మరించుట జరిగింది. ఒక మేరకు ఈ రెండు అంశాలు కూడా ఒక దానితో మరొకటి కలిసి వున్నాయి. వలస కార్మికులకు ఉపశమనం కలిగించే ఏ సహాయక చర్యనూ ప్రకటించకుండా ఈ ప్యాకేజీ విస్మరించింది. వీరికి ఆహారం, రేషనూ అందజేయడానికి కంటినీటి తుడుపుగా కేవలం రూ॥ 3500 కోట్లు మాత్రమే కేటాయించారు. వీరికి రెండు నెలలు 1 మనిషికి నెలకు 5 కి.గ్రా. గోదుమలు/బియ్యం , 1 కుటుంబానికి నెలకు 1 కి.గ్రా. చనగ పప్పు ఇవ్వాలని నిర్ణయించారు. బఠాణీల లాంటి వీటిని వండుకోవటానికి మంచినూనె, ఇందనంలను కూడా ఆర్థిక మంత్రి మరిచిపోయారు. ఆ విధమైన ఉపశమన సహాయం చేయాల్సిన వలస కార్మికులు 8 కోట్ల మంది వున్నారని ప్రభుత్వం గుర్తించింది. వీరి వాస్తవ సంఖ్య కంటే, ఇది చాలా తక్కువగా వుంది. అయినప్పటికి కూడా, ప్రభుత్వం ప్రకటించిన 8 కోట్ల మందికి పంచితే, తలసరి ఒక్కొక్కరికి దాదాపు రూ. 400 మాత్రమే వస్తుంది. వలస కార్మికులు తమ ఇళ్లకు వెళ్లటానికి ఛార్జీలో 85 శాతం సబ్సిడీ ఇస్తున్నట్లుగా మోడీ ప్రభుత్వం ప్రకటించింది. అయితే, ప్రభుత్వం చెప్పుకుంటున్న ఈ సబ్సిడీ ప్రయాణీకులందరి ఛార్జీలలో ఇస్తూనే వుంది. ఇళ్లకు తిరిగి వెళ్లే వలస కార్మికుల ఛార్జీలో 85 శాతం సబ్సిడీ ప్రత్యేకంగా యిస్తున్నామనేది క్రూరమైన పరిహాసం.

డిమాండ్‌ను పెంచటాన్ని పూర్తిగా విస్మరించడం రెండో విషయం. కరోనాకు ముందే ఆర్థికవృద్ధి రేటు తగ్గుతుండటానికి డిమాండ్ తగ్గటం మూలంగా వున్న విషయాన్ని, వాస్తవంగా భారత ప్రభుత్వం నిరాకరిస్తూ వచ్చింది. కరోనా వల్ల, ఆర్థిక వ్యవస్థ నేడు తిరోగమనంలోకి వెళ్లింది. కేంద్రం ఇప్పటికీ, కాలం చెల్లిన సరఫరా (ఉత్పత్తి చేయుట) ఆర్థిక సూత్రాన్ని పెట్టుబడులను ఆకర్షించుటను కొనసాగిస్తోంది. దేశీయంగా డిమాండ్ తగ్గిన, ఎగుమతులు పెంచటానికి అవకాశం, ఆశలేని సమయాలలో వృద్ధి రేటును పెంచాలనే వ్యూహం వైఫల్యం చెందిన వ్యూహం. అయితే, దేశీయంగా డిమాండ్‌ను పెంచటమనే విషయం భారత ప్రభుత్వం దృష్టిలో చివరి విషయంగా వుంది. దేశీయ డిమాండ్‌ను పెంచాలంటే, రైతాంగం, వ్యవసాయ కూలీలు, కార్మికులు, తదితర అశేష ప్రజల కొనుగోలు శక్తిని పెంచాలి. దేశీయ డిమాండ్‌ను పెంచకుండా, సులభంగా ఎంత అప్పులు ఇచ్చినప్పటికీ లేక వడ్డీలో రాయితీ ఇచ్చినప్పటికీ, అవి ఆర్థిక కార్యక్రమాల క్షీణతను పరిష్కరించలేవు. ఏమైనప్పటికీ, వీరు ఎవరి కోసం ఉత్పత్తి చేయాలి?

ఉపశమన సహాయ ప్యాకేజీలో కొట్టొచ్చినట్లుగా కనిపించే ఈ బలహీనతలు పరిగణనలోకి తీసుకుని ఏమి చేయాలనే దాని కోసం ప్యాకేజీని విశ్లేషించాలి. ప్యాకేజీలో దాదాపు సగ భాగం తరువాత కాలంలో వినియోగించేవిగా వున్నాయి. మార్చి 26న ఆర్థిక మంత్రి ప్రకటన, 2020 ఫిబ్రవరి - ఏప్రిల్ నెలల మధ్య రిజర్వు బ్యాంకు నిర్ణయాలు ఇందులో వున్నాయి. ద్రవ్య సరఫరా పెంచే స్వభావంతో రిజర్వు బ్యాంకు నిర్ణయాలున్నాయి. అనగా, బ్యాంకులకు అందుబాటులో వుండే విధంగా డబ్బు సరఫరాను పెంచడం, ఆ విధంగా అందుబాటులో వుండే డబ్బును చౌకగా అందచేయుటం, వాటి వద్ద వుండే డబ్బు నిల్వలను పెంచటం మొదలగునవి. (మోడీ ప్రకటనపై 13.5.2020న ఆర్థిక మంత్రి ప్రకటన). ఈ చర్యలలో 8 లక్షల కోట్ల రూ॥లకు పైగా మొత్తం వుంది. ఇందులో ఒక్క పైసా భారం కూడా ప్రభుత్వంపై పడలేదు. లేక ఇందులో పెట్టుబడిగా పెట్టే మొత్తం కూడా లేదు. పరిశ్రమలకూ, ఇతర వృత్తులకూ డబ్బు లభ్యతను పెంచాలనే ప్రకటనలో వాస్తవాన్ని మరుగుపరిచే ఉద్దేశ్యంతో చేసింది. అయితే, డిమాండు పతనమైన దృష్ట్యా, మార్కెటు పునరుజ్జీవానికి ఆశలేని స్థితిలో కేవలం ఎగబెడదామనే వారు తప్ప, అప్పులు ఎవ్వరూ తీసుకోరు. ఆరెస్సెస్-బిజెపిలకు ఆ విధమైన నైపుణ్యం గల మిత్రులు చాలా మంది వున్నారు. బ్యాంకులు తమ డబ్బును ఎక్కువగా రిజర్వు బ్యాంకులో వుంచుట ఈ వాస్తవాన్ని స్పష్టంగా తెలియచేస్తున్నది. బ్యాంకులకు ద్రవ్య నిల్వలను ఎక్కువగా పెంచాలనే రిజర్వు బ్యాంకు నిర్ణయం తర్వాత - రిజర్వు బ్యాంకులో బ్యాంకులు వుంచే డబ్బు 2020 మార్చి 27 నుండి ఏప్రిల్ చివరి వరకు రూ॥ 3 లక్షల కోట్ల నుండి రూ. 8.4 లక్షల కోట్లకు పెరిగింది.

ఆర్థిక మంత్రి మార్చి 27న ప్రకటించిన ప్యాకేజీని కూడా ప్రస్తుత ప్యాకేజీలో చేర్చారు. నాటి ప్యాకేజీలో వచ్చే 3 నెలల్లో వాస్తవంగా చేసే ఖర్చు రూ॥ 61,380 కోట్లు మాత్రమే వుంది. ఇందులో జనధన్ ఖాతాదారులైన మహిళలకు రూ॥ 10,025 కోట్లు, విధవలు, వృద్ధులు, అంగవైకల్యం వారికి ఇచ్చే ఫింఛన్లకు రూ॥ 2,807 కోట్లు వున్నాయి. ఇవి 2020-21 కేంద్ర బడ్జెటులో అప్పటికే భాగంగా వున్నాయి. ప్రధానమంత్రి కిసాన్ పథకం క్రింద 1 రైతుకు ఏడాదికి రూ॥ 6000 లలో మొదటి విడత కింద రూ. 2000 చొప్పున చెల్లించాల్సిన రూ॥ 16,394 కోట్లు, నిర్మాణ కార్మికులకు వారి సంక్షేమ నిధి నుండి అందచేసే రూ॥ 31,000 కోట్లు వున్నాయి. ఇద్దరు స్నేహితులు రోడ్డుపై వెళుతుండగా, దారి దొంగను కనిపెట్టిన ఒకతను తన వద్ద వున్న డబ్బును రెండో వ్యక్తికి యిచ్చి, గతంలో నీవు యిచ్చిన అప్పు క్రింద జమ చేసుకోమన్న ఘటనను ప్రస్తుత ప్యాకేజీ గుర్తు చేస్తున్నది.

ప్రస్తుత ప్యాకేజీ స్థూల జాతీయోత్పత్తిలో ఒక శాతానికి మించి వుండదని వ్యాఖ్యాతలు సాధారణంగా అంగీకరిస్తున్నారు. అయితే, ఆ అంచనాలలో కూడా కొనసాగుతున్న పథకాలలో భాగంగా ఇప్పటికే వున్నవి లేక చెల్లించినవి లేక ఆదాయం కోల్పోయినందుకు లాంటి వాటికి కల్పిత చెల్లింపులు కూడా వున్నాయి. అందువల్ల, వాస్తవంగా పెట్టే ఖర్చు చాలా తక్కువగా వుంది. అది కూడా దీర్ఘకాలంలో ఖర్చు చేయుట జరుగుతుంది. ఆర్థిక మంత్రి 5 విడతలుగా ప్రకటించిన దానిలో భాగంగా మొదటి విడతగా ప్రకటించిన దానిలో రూ॥ 25,500 కోట్లు ఖర్చు చేయాలని అంచనా వేయుట జరిగింది. రెండవ విడత ప్రకటించిన దానిలో రూ॥ 5000 కోట్లు, 3వ విడతలో రూ॥ 38,000 కోట్లు, 4వ విడతలో రూ॥ 8100 కోట్లు, 5వదైన చివరి విడతలో రూ॥ 40,000 కోట్లు ఖర్చు చేయాలని ప్రకటించుట జరిగింది. చివరి విడతలో కేటాయించిన రూ॥ 40,000 కోట్లు, 2020-21 బడ్జెటులో గ్రామీణ ఉపాధి హామీ పథకానికి కేటాయించిన రూ॥ 61,000 కోట్లకు అదనంగా కేటాయించింది. అయితే, గత సం॥ ఉపాధి హామీ పథకం క్రింద చేసిన పనులకు చెల్లించాల్సిన బకాయి రూ॥ 10,000 కోట్లకు పైగా వుంది. అంతేకాక, ఈ పథకం కింద రోజు కూలి రూ॥ 182 నుండి రూ. 202లకు పెంచుట జరిగింది. ఈ రెండు పద్దుల క్రింద అదనంగా కేటాయించిన రూ॥ 40,000 కోట్లలో దాదాపు సగం పోతుంది. అదనంగా పెంచిన కేటాయింపు వల్ల, ఈ పథకం క్రింద కేవలం 20 శాతం పని దినాలు మాత్రమే పెరుగుతాయి. అయితే, ఉపాధి హామీ పథకం క్రింద పనులు కోరే వారి సంఖ్య ఇప్పటికే 65 శాతం పెరిగింది. మొత్తం ప్యాకేజీ స్థూల జాతీయోత్పత్తిలో 0.8 శాతం మాత్రమే వుంటుందని మీడియా వ్యాఖ్యాతలు కూడా వ్యాఖ్యానిస్తున్నారు. అయితే, ప్యాకేజీని నిశితంగా పరిశీలిస్తే, సమీప భవిష్యత్తులో ఖర్చు చేసేది రూ॥ 65,000 కోట్లు మాత్రమే. స్థూల జాతీయోత్పత్తిలో దాదాపు 0.3 శాతం మాత్రమేనని తెలియజేస్తున్నది. పేదలకు రూ॥ 65,000 కోట్లు సహాయంగా అందచేయాలని రిజర్వు బ్యాంకులో గతంలో డైరక్టరుగా పనిచేసిన వారు కూడా కోరారు. అయితే, ఇది యాధృచ్ఛికం అయినప్పటికీ, ఏ ఖాతా నుండి ఖర్చు చేయాలనేది భిన్నమైనప్పటికీ, డబ్బు మాత్రం ఒకే స్థాయి మొత్తంగా వుంది.

సులభంగా మోసపోయేవారిని అపహాస్యం చేయటానికి వాస్తవంగా ఈ ప్యాకేజి రూపొందించబడిందని పైన పేర్కొన్న విషయాలు స్పష్టం చేస్తున్నాయి. ప్రభుత్వ మద్దతుదారులకూ, కార్పొరేట్ మీడియాకు తెలియచేయటానికి ప్రభుత్వం ఏదో చేస్తున్నదనే భావం కలగ చేయటానికే ఈ ప్యాకేజిని ప్రకటించారని పై విషయాలు తెలియచేస్తున్నాయి. ఈ ప్యాకేజీ ప్రజలతో పరిహాసమాడుతోంది. ప్రభుత్వ ప్రజా వ్యతిరేకతనూ, చెడిపోయిన, పతనమైన స్వభావాన్ని ఈ ప్యాకేజి స్పష్టంగా తెలియచేస్తోంది.

మొదటి విడత ప్రకటించిన దానిలో సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలు (ఎంఎస్ఎంఇఎస్) పునరుద్ధరణ గురించి ప్రకటించుట జరిగింది. ఈ పరిశ్రమల ఉత్పత్తి జాతీయ స్థూల ఉత్పత్తి (జీడీపీ)లో 30 శాతం, మొత్తం సరుకుల తయారీరంగంలో 45 శాతం, ఎగుమతుల్లో 40 శాతం వుండి, 11-12 కోట్ల మంది కార్మికులకు ఉపాధి కల్పిస్తోంది. పారిశ్రామిక ఉత్పత్తికి ఈ రంగం వెన్నెముకగా వుంది. పెద్ద పరిశ్రమలకు విడి భాగాలు సరఫరా కూడా ఈ రంగం నుండే జరుగుతోంది. ఈ రంగంలోని పరిశ్రమలు కరోనాకు ముందు నుండే తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయి. ఈ అంటు వ్యాధి ఈ రంగంలో ఉత్పత్తిని స్తంభింప చేసింది. కరోనా వల్ల, రోగ నిరోధక శక్తి తక్కువగా

(మిగతాది 4వ పేజీలో)

# లాక్‌డౌన్ ఎత్తివేయాలి!

# విధాన నిర్ణయాల దిశని మార్చేందుకై బలమైన ఉద్యమ నిర్మాణం కోసం ప్రజలని సమీకరించండి!

# పోరాటాలకై ఐక్యమవుదాం, ఐక్యకార్యాచరణతో పోరాడుదాం!!

కేంద్ర ప్రభుత్వం లాక్‌డౌన్ ప్రకటించి ఈ రోజుతో 54 రోజులు పూర్తయ్యాయి. కేంద్ర ప్రభుత్వం ఈ లాక్‌డౌన్‌ని పొడిగించే సూచనలు కనిపిస్తున్నాయి.

కరోనా వైరస్ వ్యాప్తిని నిరోధించేందుకు ప్రకటించిన లాక్‌డౌన్ అన్ని రంగాలలో విఫలమైంది. శ్రామిక ప్రజలని అన్ని రకాల కష్టాలకి గురిచేయడంతో పాటు, వైరస్ వ్యాపించకుండా అడ్డుకోవడం అనే తన ప్రధాన ప్రకటిత లక్ష్యాన్ని సాధించడంలోనూ విఫలమైంది. నిన్నటి రోజుకి కరోనా పాజిటివ్‌గా నిర్ధారించిన కేసుల సంఖ్య 90,615 కాగా, మరణించిన వారి సంఖ్య 2,874కు చేరుకుంది. వ్యాధికి గురైన వారి సంఖ్య రీత్యా చైనాని అధిగమించేశాము. వ్యాధి నిర్ధారణ పరీక్షలని అత్యంత తక్కువ స్థాయిలో నిర్వహిస్తూ, మరణాల సంఖ్యని తక్కువగా నమోదు చేస్తున్న నేపథ్యంలోనే ఈ సంఖ్యలు ముందుకు రావడం గమనించాలి. ఢిల్లీ ప్రభుత్వం ప్రకటిస్తున్న మరణాలతో పోల్చితే, ఢిల్లీలోని ఆసుపత్రులు ప్రకటిస్తున్న మరణాల సంఖ్య చాలా ఎక్కువగా వుండడంపట్ల వివాదం చెలరేగుతున్నది. ఇతర రాష్ట్రాలలో కూడా ఇలాంటి పరిస్థితులే ఉండవచ్చును, అందుకు పరిశీలనలు జరపాల్సివుంది. ప్రమాదాలు, అలసట, ఆకలితో చనిపోతున్న వలస కార్మికుల మరణాలని ఇందులో లెక్కలోకి తీసుకోవడంలేదు. ఆసుపత్రులకు చేరలేక, డాక్టర్లు అందుబాటులో లేక, చికిత్స అందక వేర్వేరు వ్యాధులతో చనిపోయిన వేలాదిమంది మరణాలని కూడా ఇందులో చేర్చడం లేదు. ఇంకా ఆసుపత్రులకు చేరకుండానే కోవిడ్ వ్యాధిని పోలిన లక్షణాలతో చనిపోయిన వారి సంఖ్యని కూడా ఇందులో కలపడంలేదు.

కరోనా వ్యాధిని అరికట్టడంలో ప్రభుత్వ వైఖరి పూర్తిగా విఫలమైంది. ఈ వైఫల్యానికి ప్రభుత్వం జవాబు చెప్పుకోవాల్సి వుంది.

భారత దేశంలో వలస పాలన కాలంలో అంటువ్యాధుల విపత్తులు తలెత్తిన సందర్భంలో ప్రభుత్వం ప్రజల పట్ల పూర్తి నిర్లక్ష్యాన్ని ప్రదర్శించింది. అదే కాలంలో తలెత్తిన కరువు, ఆకలి చావుల పట్ల కూడా అదే నిర్లక్ష్యాన్ని ప్రదర్శించింది. ప్రస్తుత పాలకులు కూడా ప్రజల విషయంలో అదే వైఖరిని ప్రదర్శిస్తున్నారు.

లాక్‌డౌన్ ని ఇక్కడ వైద్యపరమైన కారణాలరీత్యా ప్రకటించలేదు గనక అది విఫలమయ్యింది. వ్యాధి విపత్తుని ఎదుర్కోవడంలో వైద్యపరమైన సలహాల కంటే, ప్రభుత్వానికి రాజకీయ పథకాలే ముఖ్యమయ్యాయి. అనతికాలంలో వ్యాధి సామూహిక స్థాయిలో విస్తృతంగా వ్యాపించిన సందర్భంలో మాత్రమే లాక్‌డౌన్ ఉపయోగకరంగా వుంటుంది. అప్పుడుకూడా దానిని వైద్య సదుపాయాలని మరింతగా సన్నద్ధం చేసుకోవడానికి ఉపయోగించుకోవాలి. కానీ ప్రభుత్వం సామూహిక వ్యాప్తి జరగనే జరగలేదని బుకాయిస్తున్నది. తొలిదశలో విదేశాల నుంచి వచ్చినవారిని తప్పనిసరిగా క్వారంటైన్ చేయడం, పరీక్షలు నిర్వహించడం వంటివి నిర్వహించకపోవడంతో వ్యాధి వ్యాప్తిని అరికట్టడంలో ప్రభుత్వం విఫలమైంది. దీంతో ఎలాంటి ఆలోచన లేకుండా దేశవ్యాపితంగా లాక్‌డౌన్ ప్రకటించారు. ఇతరేతర ప్రయోజనాలని నెరవేర్చుకోవడంతో పాటు దేశవ్యాపితంగా ఒక గాభరాని సృష్టించారు. ఒక్క కేసు సైతం లేని ప్రాంతాల్లో కూడా లాక్‌డౌన్ ప్రకటించారు. అమలు చేయడానికి తగిన ఏర్పాట్లు ఏమీ చేయకుండానే లాక్ డౌన్ ప్రకటించారు. వ్యాధుల వ్యాప్తి పట్ల అవగాహన కలిగిన ఎపిడెమాలజిస్టుల సలహాలకి విరుద్ధంగా లాక్‌డౌన్ ప్రకటించారు. 'పరీక్షించడం, వ్యాధి సోకినవారిని వేరు చేయడం, చికిత్స నిర్వహించడం' అనే విధానాన్ని విస్తృత స్థాయిలో అమలు జరిపేందుకు ఎలాంటి ప్రయత్నాలూ చేయలేదు.

ప్రస్తుత లాక్‌డౌన్ సరైన చర్యకాదు. అయినా కనీసం ఆరోగ్య సేవలని మెరుగుపరచుకోవడం కోసమైనా ఈ లాక్‌డౌన్‌ని ఉపయోగించుకోవలసింది. ప్రభుత్వం ఆ పని చేయలేదు. నిజానికి ఆ విషయంలో ఎలాంటి ఆలోచనలూ చేయలేదు. ఆరోగ్య సేవలలో 80 శాతం ప్రయివేటు రంగం ద్వారానే అందుతున్నాయి. వైద్యులలో 80 శాతం ప్రయివేటు రంగంలోనే పనిచేస్తున్నారు. ఈ రంగాన్ని గానీ, వైద్యులని గానీ ఉపయోగంలోకి తెచ్చే ఎలాంటి ప్రయత్నం చేయలేదు. ప్రభుత్వం ఏదో చేస్తుందన్న ప్రచారంలో సమయాన్ని వృధా చేశారు, ఆచరణలో ఏమీ చేయలేదని వెల్లడవుతూ వుంది.

మరొకవైపు కష్ట జీవులని అనేక ఇక్కట్ల పాల్జేశారు. కరోనా వ్యాధి ప్రమాదాన్ని గుర్తింపజేయడం కోసం వివిధ రాష్ట్రాల వలస కార్మికులు, అసంఘటిత రంగాలలో పనిచేసే కార్మికులు, గ్రామీణ పేదలు, మత్స్యకారులు, మిగతా వివిధ రంగాల ప్రజలని నానా చిత్రహింసలకు గురిచేశారు. వ్యాధిని ఎదుర్కోవాలంటే ప్రజల సహకారం తప్పనిసరి అవసరం. వ్యాధి ప్రమాదాన్ని గుర్తించేలా చేయడం, వ్యాధి వ్యాప్తి, నివారణల పట్ల శాస్త్రీయ అవగాహన అందించడం, జాగ్రత్తలు తీసుకునేలా చేయడం అవసరం. అందుకు భిన్నంగా ప్రజలనే శత్రువులుగా పరిగణించి, ఆ ప్రజల పైనే 'యుద్ధాన్ని' ప్రారంభించారు. బాధిత ప్రజలకి సహకారాన్ని అందిస్తున్న వారిపై కేసులు కూడా మోపారు.

ప్రభుత్వానికి ఇతర పథకాలు వున్నాయి. అది కరోనా వ్యాధి ఉత్పాతాన్ని అడ్డం పెట్టుకుని తన ప్రయోజనాలని నెరవేర్చుకోజూస్తున్నది. ప్రజలపై తీవ్ర నిర్బంధాన్ని ప్రయోగించి, ఆ నిర్బంధాన్నే మార్గంగా చూపుతున్నది. ఆర్.ఎస్.ఎస్-బిజెపి ప్రభుత్వం తన ఇతరేతర ప్రయోజనాలని నెరవేర్చుకునేందుకు కరోనా ఉత్పాతాన్ని ఒక అవకాశంగా మలుచుకున్నది. అన్ని రకాలైన నిరసనలు, ఆందోళనలని అణచివేసి, పౌరసత్వ సవరణ చట్టాన్ని వ్యతిరేకిస్తున్న ఆందోళనకారులపైన కక్ష తీర్చుకోవడానికి, ప్రత్యేకించి ముస్లిం యువకులు, విద్యార్థులు, మేధావులపైన కేసులు మోపి నిర్బంధించడానికి పూనుకుంది. బీమా-కోరేగావ్ కేసులో అరెస్టులకి పూనుకుంది.

వలస కార్మికుల దీనస్థితి ప్రజలందరినీ కదిలించి వేసింది. కానీ ప్రభుత్వానికి చీమకుట్టినట్లు కూడా లేదు. ఈ పరిస్థితులలో పేద ప్రజలకోసం ఏదో ఒకటి చేసేలా వత్తిడికి గురైన మోడీ ప్రభుత్వం, ఒక మహా ప్రయత్నాన్ని మొదలు పెట్టింది. అది ప్రజావ్యతిరేక ఆర్థిక విధానాలని మరింత వేగవంతంగా అమలులోకి తీసుకొచ్చే ప్రయత్నం. కార్పొరేట్ కనుసన్నలలో నడిచే మీడియా సహకారంతో దీనికి సహాయ పథకం అనే పేరు పెట్టారు. సామ్రాజ్యవాద శక్తుల అడుగులకి మడుగులొత్తే విధానానికి "స్వావలంబన భారతదేశం" 'ఆత్మ నిర్భర్ భారత్' అనే పేరు పెట్టారు. ఈ విధానం పాశ్చాత్య సామ్రాజ్యవాద దేశాల పెట్టుబడికి ఎర్ర తివాచీ పరుస్తున్నది. కార్మికులపైనా, రైతాంగంపైనా దాడులని ప్రారంభించింది. కార్మిక హక్కుల చట్టాలని ఎత్తివేస్తున్నారు. పబ్లిక్ రంగ ఆస్తులనీ, ప్రభుత్వ భూములనీ కార్పొరేట్లకు ధారాదత్తం చేస్తున్నారు. కాంట్రాక్టు వ్యవసాయాన్ని ప్రోత్సహిస్తున్నారు, కార్పొరేట్ పెట్టుబడుల ప్రవేశాన్నీ, ప్రధానంగా విదేశీ పెట్టుబడుల ప్రవేశాన్ని ప్రోత్సహిస్తూ, అందుకు అనుగుణమైన చట్టాల్ని రూపొందిస్తున్నారు. రైతుల భూములను తేలికగా కొల్లగొట్టే విధానాలలో భాగంగా భూసేకరణ చట్టానికి తూట్లు పొడుస్తున్నారు. ప్రజలపై దాడి చేసి, కొల్లగొట్టడం, కార్పొరేట్లకూ, అభివృద్ధి నిరోధకులకూ వెసులుబాటు కల్పించి, సహాయ పడడమే ఈ సహాయ పథకం సారాంశం. భవిష్యత్తులో రాబోయే సంవత్సరాలలో అమలు చేయబోయే వాగ్దానాల పేరుతో ప్రజలని మోసగిస్తున్నారు. ఈ క్రమంలో వాళ్ళని మరింత రుణగ్రస్తులుగా మార్చుతున్నారు. ఇప్పటికిప్పుడు మాత్రం ఎలాంటి సహాయాన్ని అందించడం లేదు. మరొకవైపు, అటవీ సంరక్షణకు ఉద్దేశించిన కాంపా నిధుల్ని కూడా దారి మళ్లిస్తున్నారు. ఎస్.సీ, ఎస్.టీలకు కేటాయింపులూ, ప్రజా సంక్షేమానికి ఉద్దేశించిన కేటాయింపులనూ కుదించివేస్తున్నారు.

మోడీ ప్రభుత్వ విధానాలు ప్రజలు వాటిని ప్రతిఘటించక తప్పని స్థితిలోకి నెడుతున్నాయి. ఈ విధానాలు ప్రజలపైన దాడిని మరింత ముమ్మరం చేస్తున్నాయి.

మోడీ ప్రభుత్వం లాక్ డౌన్ నిబంధనల్ని సడలిస్తున్నది. అయితే, ఆ

(మిగతాది 8వ పేజీలో.... )

( 2వ పేజీ తరువాయి )

వుండి బలహీనంగా వున్నవారు, తీవ్రంగా రోగ పీడితులుగా వున్న ప్రజలు ఏ విధంగానైనా చనిపోతూనే వున్నారు. కరోనా ప్రబలటం ఒక విధంగా పాలక వర్గాలకు ఉభయతారక వరంగా మారింది. ఆర్థిక దుస్థితి సహజ స్వభావాన్ని మరుగుపరచటానికి పాలక వర్గాలు ప్రయత్నిస్తున్నాయి. దేశ స్థూల జాతీయ ఉత్పత్తిలో ప్రజల వినియోగం 60 శాతం వుందనే విషయాన్ని మనం దృష్టిలో వుంచుకోవాలి. ఆర్థిక వ్యవస్థ పునరుద్ధరణకు ఈ అంశం అత్యంత కీలకమైనది. ఈ అత్యంత ముఖ్యమైన అంశాన్నే ఉపశమన సహాయ ప్యాకేజీలో పూర్తిగా విస్మరించుట జరిగింది. లాక్‌డౌన్ ప్రకటించినప్పటి నుండి 12 కోట్ల మందికి పైగా ఉపాధి కోల్పోయి, నిరుద్యోగుల్లో చేరారు. అందులో 3/4 వంతు మంది రోజువారీ కార్మికులు వున్నారు.

మొదటి విడతలో ప్రకటించిన ప్యాకేజి వివిధ పద్దుల క్రింద రూ॥ 3.7 లక్షల కోట్ల కేటాయింపు రుణమేళాను తలపిస్తోంది. ఇందులో రూ॥ 3 లక్షల కోట్ల అప్పులకు పూచీకత్తు పడటం, మిగిలినది పన్నుల మినహాయింపు, వడ్డీపై పరిమితి విధించడం మొదలైనవి వున్నాయి. 2-2-2020 నాటికి ఉన్న అప్పుల్లో 20 శాతం ఏ విధమైన పూచీకత్తు లేకుండా వినియోగించే పెట్టుబడి (వర్కింగు క్యాపిటల్) కొరకు తీసుకోవటానికి అనుమతించుట జరిగింది. ఈ అప్పు చెల్లించాల్సిన వ్యవధి 4 సం॥గా నిర్ణయించి, మొదటి సం॥ములో అసలు అప్పు తీర్చాల్సిన అవసరం లేకుండా వెసులు బాటు కల్పించారు. సూక్ష్మ, చిన్న తరహా పరిశ్రమలకు క్రెడిట్ గ్యారంటీ ఫండు ట్రస్టు ద్వారా ప్రభుత్వం మద్దతు అందిస్తుంది. 45 లక్షల సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమల మొత్తం అప్పు రూ॥ 16-18 లక్షల కోట్లు వుంటుంది. ఇందులో 20 శాతం అంటే, 3 లక్షల కోట్లకు పైగా వుంటుంది. పెద్ద యజమానులను వీటి పరిధిలోకి తేవటానికి సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమల నిర్వచనాన్ని మార్చారు. వాటాల క్రింద అందచేసే మొత్తాన్ని రూ॥ 10,000 కోట్లకు పరిమితం చేశారు. తమ సరుకులు అమ్ముకోటానికి అవకాశాలు లేని ప్రస్తుత స్థితిలో ఈ అప్పు ఎవరు తీసుకుంటారనే విషయం ఎవరైనా వూహించవచ్చు. ప్రభుత్వం ప్రావిడెంటు నిధికి ఏ విధమైన సహాయం చేయకుండా, ప్రావిడెంటు నిధిని 12 నుండి 10 శాతానికి తగ్గించి కార్మికులను దెబ్బతీసింది. యజమానులు చెల్లించే ప్రావిడెంటు నిధి డబ్బు అంతా కార్మికులదైనప్పటికీ, హేతువిరుద్ధంగా ప్రావిడెంటు ఫండు తగ్గింపును కూడా ఉపశమన సహాయ ప్యాకేజీ క్రింద చూపించుట జరిగింది. వీటన్నింటికీ మించి, ఉద్యోగుల ప్రావిడెంటు ఫండు రేటును ఒక వైపున తగ్గిస్తూ, మరోవైపున భారత దేశంలో ప్రభుత్వ ఖజానాను కొల్లగొట్టుటలో ఒక ముఖ్యమైన భాగంగా వున్న బ్యాంకింగేతర ఫైనాన్షియల్ కంపెనీల (ఎన్.బి.ఎఫ్.సి.ఎస్)కు ప్యాకేజీలో మరో పెద్ద పీట వేయుట జరిగింది. వీటికి రూ॥ 45,000 కోట్లు కేటాయించారు. వీటిలో నష్టాలు పొందిన మొదటి 20 శాతంకు పూచీకత్తు, మరో రూ॥ 30,000 కోట్లు పెట్టుబడి పథకాలకు పూర్తి పూచీకత్తు ఇవ్వటం జరుగుతుందని ప్రకటించారు. విద్యుత్ రంగంలో డిస్కంలకు పవర్ ఫైనాన్స్ కార్పొరేషన్, ఆర్‌సీల నుండి రూ॥ 90,000 కోట్లు కేటాయిస్తున్నట్లుగా ఆర్థిక మంత్రి ప్రకటించారు. ఇందులో ప్రభుత్వ ఖర్చేమీ లేదు. పన్ను తగ్గింపు (టీడీఎస్), పన్నుల వసూళ్ళు (టీసీఎస్) నుండి తగ్గింపు 25 శాతం కొరకు మరో రూ॥ 50,000 కోట్లు కేటాయించారు.

ఆర్థిక మంత్రి మొదటి దఫా ప్రకటించిన దానిలో ఏ విధమైన ఖర్చు లేదనే విషయం, అందులో ఏది కూడా సమీప భవిష్యత్తులో ఖర్చు పెట్టేది లేదనే విషయం ఎవరైనా చూడగలుగుతారు. ఇచ్చే అప్పు కూడా పరిమితంగానే వుంది. అందులో కూడా ఎక్కువ భాగం పూచీకత్తుల రూపంలో వుంది. ఈ రంగాన్ని కాపాడటానికి ఇది తోడ్పడదు.

మరోవైపున దేశంలో కార్మికులను మరింతగా పీల్చివేయటానికి రాష్ట్రాలు కార్మిక చట్టాలలో చేస్తున్న మార్పులను ఆర్థిక మంత్రి ఆమోదించి, దేశంలో కార్మిక చట్టాలను మార్చాలనే కేంద్ర ప్రభుత్వ ఉద్దేశ్యాన్ని వివరించారు. దీనితోపాటు, లాక్‌డౌన్ సమయంలో కూడా కార్మికుల వేతనాలు చెల్లించటానికి ఏ విధమైన కేటాయింపులు చేయలేదు. కార్మికులకు వేతనాలు చెల్లించే విషయం యజమానులకు విడిచి పెట్టుట జరిగింది. వేతనాలు యజమానులు చెల్లించాలనే ఉత్తర్వును సుప్రీంకోర్టు నిలుపుదల చేసింది. తనకు తానుగా ఏర్పరచుకున్న, ఎంపిక చేసుకొని విడిగా వుండటం (క్వారంటైన్) నుండి బయటకు వచ్చి, వేతనాలు చెల్లించనందుకు యజమానులపై శిక్షను నిషేధించింది. ప్రధాన మంత్రి ఆవాస్ యోజన (ఇళ్ల పథకం) క్రింద వలస కార్మికులకు ఇళ్లు నిర్మించి, అద్దెకు ఇవ్వాలనే ప్రకటనలో మోసపూరిత ఎత్తుగడ దాగి వుంది. ఎందుకంటే, ఈ పథకానికి నిధులేమీ కేటాయించలేదు.

రెండో విడత ఆర్థిక మంత్రి ప్రకటనలో ఎక్కువ భాగం అప్పుల భాగమే వుంది. ఈ విడతలో కార్మికులకు సంబంధించి వివరించింది. ఉదాహరణకు వీధి వ్యాపారులకు రూ॥ 5000 కోట్లు కేటాయించింది. వలస కార్మికులకు ఆహారం, రేషను కొరకు రూ॥ 3500 కోట్లు కేటాయించింది. వలస కార్మికులు మోడీ, నిర్మలల హృదయాలకు బాధ కల్గించారు. అయితే, వారు దీనిని తేలికగా తీసుకున్నారు. వలస కార్మికుల ఇళ్ల నిర్మాణ రంగానికి సబ్సిడీపై అప్పుకు రూ॥ 70,000 కోట్లు కేటాయించారు. చిన్న వ్యాపారులకు వడ్డీ రాయితీ పథకానికి కొద్ది మొత్తం రూ॥ 1500 కోట్లు కేటాయించారు.

అయితే, రెండో విడత ప్రకటించిన దానిలో వ్యవసాయదారులకు అప్పు ముఖ్యమైన విషయంగా వుంది. నాబార్డు ద్వారా అదనంగా అత్యవసర అప్పుల కొరకు రూ॥ 30,000 కోట్లు కేటాయించారు. కిసాన్ క్రెడిట్ కార్డులు (కేసీసీ) ద్వారా వ్యవసాయదారుల అప్పుల కొరకు రూ॥ 2 లక్షల కోట్లు బ్యాంకుల నుండి కేటాయించారు. వ్యవసాయదారులకు బడ్జెటు కేటాయింపులో కిసాన్ క్రెడిట్ కార్డుల ద్వారా అప్పు ఒక ముఖ్యమైన విషయంగా వుంది. అప్పుల వూబిలో కూరుకు పోయిన రైతాంగానికి ఇదో విషగుళికలా వుంది. భూస్వాములు, గ్రామీణ ప్రాంతంలోని కులీనుల ప్రయోజనాలు నెరవేర్చటానికీ, ఈ నిధులపై గుత్తాధిపత్యం సాధించి, వినియోగించుకోటానికి ఇదో ముఖ్యమైన సాధనంగా వుంది. వీరు ఈ నిధులను అప్పుగా యిస్తూ, గ్రామీణ ప్రాంత జీవితాలను తమ ఆధీనంలో వుంచుకోవటంతో పాటు, వీరి నుండి అదనంగా కొల్లగొట్టటాన్ని ఇది బలో పేతం చేస్తుంది.

ఈ విడత కేటాయింపులో "అడవులను వృద్ధి చేసే పరిహార నిధి (సీఎఎంపిఎ)ని అడవీ ప్రాంతాలకు బయట ఉపాధి కల్పించటానికి రూ॥ 6000 కోట్లు కేటాయించడం అత్యంత దుర్మార్గమైన అంశాలలో యిదొకటి. దీనితోపాటు, కరోనా అంటు వ్యాధి పేరు మీద యస్.సీ, యస్.టీ. సబ్ ప్లాన్ల నిధులలో కూడా కోత పెడుతున్నారు. అణచివేతకు గురవుతున్న తరగతులపై దాడికి ఏ సంక్షోభమైనా మంచి విషయంగానే కనిపిస్తోంది.

మూడో దఫా ప్యాకేజీ ప్రకటన గ్రామీణాభివృద్ధి పథకాలపై దృష్టి పెట్టింది. అసలు విషయాల నుండి దృష్టి మళ్లించటానికి కసరత్తు జరిగింది. వ్యవసాయ భూముల దగ్గరలోనూ, వ్యవసాయ కేంద్రాలలోనూ పథకాలు చేపట్టటానికి వ్యవసాయ మౌలిక సదుపాయాల నిధి (అగ్రి ఇన్ ఫ్రాస్టక్చర్ ఫండు)కి రూ॥ 1 లక్ష కోట్లు కేటాయించారు. వ్యవసాయ పంటలు, మరీ ముఖ్యంగా శీతల గిడ్డంగులు, వ్యవసాయోత్పత్తిని శుద్ధి చేయటాన్ని అభివృద్ధి చేయటానికి వ్యవసాయ సహకార సంఘాలు, వ్యవసాయోత్పత్తి దారుల సంస్థలు తదితరాలకు నిధులు అందించాలి. ఈ పథకం నాబార్డు ఆధ్వర్యాన గత 6 సం॥లుగా కొనసాగుతున్న పాత పథకమే. అంతేకాక, ఇది కూడా అప్పు పథకమే. ఆర్థిక మంత్రి వివరాలను వెల్లడించలేదు.

సూక్ష్మ ఆహార పరిశ్రమలు సాంకేతిక పరిజ్ఞానాన్ని పైస్థాయికి పెంపొందింప చేయటానికి, ఆహార భద్రతా ప్రమాణాలు, మార్కెటింగు పెంచటానికి రూ॥ 10,000 కోట్లు కేటాయించుటకు హామీ యిచ్చింది. ఆహారాన్ని శుద్ధి చేసే పరిశ్రమలను ఆధునీకరించటానికి, సామర్థ్యాన్ని పెంచటానికీ, పరిశ్రమను ఏర్పరచటానికి అయ్యే ఖర్చులో 95 శాతం వరకు అప్పులు పొడిగించటానికీ, ఏర్పడి వున్న ఆహారశుద్ధి పరిశ్రమలను ప్రోత్సహించటానికీ యిప్పటికే ఒక పథకం వుంది. ఇప్పటికే అమలులో వున్న పథకాన్ని పొడిగించటమే ఈ అప్పు పథకం కూడా. అప్పులు రూ॥ 2000 కోట్ల నుండి రూ॥ 10,000 కోట్లకు పొడిగించటాన్ని కూడా చాలా అనుమానంతో చూడాల్సి వుంటుంది. ఎందుకంటే, ఇవి చాలా వరకు అమలు కొరకు కాక, ప్రచారం కొరకు ఉద్దేశించుట జరుగుతోంది.

అదే విధంగా, మత్స్య కార్మికులకు ప్రకటించిన రూ॥ 20,000 కోట్లు కూడా, ప్రస్తుతం అమలులో వున్న ప్రధాన మంత్రి మత్స్య సంపద పథకం కొనసాగింపులో భాగమే. చేపల పెంపకం, రొయ్యల పెంపకం, అభివృద్ధికయ్యే

( మిగతాది 6వ పేజీలో )

## మోడీ ప్రభుత్వం కొనసాగిస్తున్న నిర్లక్ష్యానికి వ్యతిరేకంగా, కరోనా విపత్తు కాలంలో కూడా కష్టపడి పండించి దేశానికి ఆహారాన్ని అందిస్తున్న వ్యవసాయదారులను అభినందిస్తూ దేశవ్యాపితంగా మే 16న కార్యక్రమాలు నిర్వహించండి!

# రైతాంగ సమస్యలను, వలస కార్మికుల సమస్యలను పరిష్కరించాలని మే 16 నుండి 25వరకు ప్రచారం నిర్వహించి 27న నిరసన కార్యక్రమాలు చేపట్టండి!

అఖిల భారత రైతాంగ పోరాట సమన్వయ సమితి (ఏ.ఐ.కె.ఎస్.సి.సి), వర్కింగు గ్రూపు సమావేశం వీడియో కాన్ఫరెన్సు ద్వారా తే.9-5-2020న జరిగింది. కేంద్ర ప్రభుత్వం అనాలోచితంగానూ, ఒక ప్రణాళిక లేకుండానూ ప్రకటించిన లాక్ డౌన్ వల్ల రైతాంగం, వ్యవసాయ కూలీలు, వలస కార్మికులు తీవ్ర సమస్యలను ఎదుర్కొంటున్నారు. వాటిని పరిష్కరించుటలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వైఫల్యం పట్ల సమావేశం తీవ్ర ఆందోళనను వ్యక్తం చేసింది.

వలస కార్మికుల పట్ల ప్రభుత్వ నిర్లక్ష్యం, అశ్రద్ధ వల్ల వారు గత్యంతరం లేని స్థితిలో కాలినడకన తమ స్వగ్రామాలకు తిరిగి వెళ్ళడానికి ప్రయత్నించారు. రైలుపట్టాలపై నడుస్తూ ప్రయాణిస్తున్న వీరిపై తే.9-5-2020న ఔరంగాబాద్ వద్ద గూడ్సు రైలు ఢీకోనడంతో 16 మంది దుర్మరణం పాలయ్యారు. వేలాది మంది తీవ్రంగా క్షతగాత్రులయ్యారు. అలాగే విశాఖ పట్టణంలో యల్.జీ. పాలిమర్స్ నుండి అత్యంత ప్రమాదకరమైన స్టైరీన్ విషవాయువు వెలువడిన దుర్ఘటనలో 12 మంది మరణించారు. వీరందరి స్మృతిలో ఎఐకెఎస్‌సిసి శ్రద్ధాంజలి ఘటిస్తున్నది.

కరోనా విపత్తు సమయంలో ఎన్ని ఆటంకాలు, కష్టాలు వున్నప్పటికీ, కష్టపడి పనిచేసి, దేశభక్త ఆహార యుద్ధ సైనికులుగా వున్న రైతాంగం యొక్క కృషిని గుర్తించుటలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వైఫల్యాన్ని ఏ.ఐ.కె.ఎస్.సి.సి తీవ్రంగా గర్హిస్తున్నది. ఆ విధంగా రైతాంగ కృషిని గుర్తించి, అభినందించుటమనేది కనీసంగా కూడా ప్రభుత్వాలు చేయలేదు. అందువల్ల, దేశంలోని గ్రామాలలో మే 16న ఉదయం 9 గం॥లకు రైతాంగాన్ని అభినందించే కార్యక్రమం చేపట్టాల్సిందిగా దేశంలోని అన్ని విభాగాలకీ వర్కింగు గ్రూపు పిలుపు నిస్తోంది. ఆరోగ్య రక్షణకు సంబంధించిన అన్ని పద్ధతులు పాటిస్తూ, వీలైన ప్రతి పద్ధతిలో అందరూ పాల్గొన వలసిందిగా కోరుతున్నది.

మొత్తం రైతాంగం, కౌలు రైతులు, వ్యవసాయ కూలీల అప్పులన్నింటినీ పూర్తిగా రద్దు చేసి, కిసాన్ క్రెడిట్ కార్డుల అప్పుల వసూలను వెంటనే స్తంబింప చేయాలనీ, ఖరీఫ్‌కు పంట రుణాలు కొత్తగా మంజూరు చేయాలనే మా ప్రధాన డిమాండులను మరోసారి పునరుద్ఘాటిస్తున్నాం. కొద్ది రోజుల క్రితమే ఆశ్రిత కార్పొరేట్ల రుణ భారం తగ్గించటానికి రూ॥ 68,607 కోట్లు మోడీ ప్రభుత్వం కేటాయించిన వాస్తవాన్ని దృష్టిలో వుంచుకుంటే, న్యాయమైన ఈ రైతాంగ డిమాండ్‌ను సులభంగానే పరిష్కరించవచ్చని నొక్కి చెపుతున్నాం.

అత్యధిక ధనికులైన వారిపై పన్నులు పెంచుటకూ, విదేశీ బ్యాంకుల్లో వున్న నల్లధనాన్ని వెనుకకు తెప్పించుటకు ప్రభుత్వం కృషి చేయాలి. ముడిచమురు ధరలు తీవ్రంగా తగ్గుట వల్లనూ, విమానాలలో వినియోగించే ఆయిలు 1 లీటరు ధర రూ॥ 22.54 లకు తగ్గించినందువల్లనూ, డీజిలు 1 లీటరు రూ॥ 22లకు తగ్గించాలని కూడా వర్కింగ్ గ్రూపు డిమాండ్ చేస్తోంది. వ్యవసాయోత్పత్తులకు కనీస మద్దతు ధర (యం.యస్.పి) ఇచ్చి సేకరణను వేగవంతం చేయాలనీ, ప్రజలందరినీ బ్రతికించటానికి ఆహారాన్ని సరఫరా చేయాలనీ, పని అడిగిన వారందరికీ ఉపాధి హామీ పథకం (MNREGA) ద్వారా ఉపాధి కల్పించాలనీ, వలస కార్మికులందరికీ ఆహారం అందించి వారిని తమ స్వంత గ్రామాలకు ఛార్జీలు లేకుండా పంపించాలనీ, వారికి తగిన వేతనాలతో ఉపాధి కల్పించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం.

నష్టపోయిన, కొనుగోలు చేయని, దెబ్బతిన్న పంటలకు పూర్తి నష్టపరిహారం, లాక్ డౌన్ పరిహారంగా కుటుంబానికి రూ॥ 10,000లు, ప్రధాని మంత్రి కిసాన్ పథకాన్ని రూ॥ 18,000లకు పెంచాలి. ఉచితంగా విత్తనాలు, ఎరువులు, పురుగు మందులు వగైరా ఇవ్వాలి. కూరగాయలు, పండ్లు, పాలు, గుడ్లు, తేనెలతో సహా వ్యవసాయోత్పత్తులన్నింటికీ ఉత్పత్తి ఖర్చులపై (సి+50%) 50 శాతం అదనంగా యం.యస్.పిగా నిర్ణయించి సేకరించాలి. అలాగే కౌలుదారులందరికీ న్యాయమైన, సమాన పరిహారం, వైద్య సౌకర్యాలు మెరుగుపర్చుట మొదలగునవి కూడా డిమాండ్ చేస్తున్నాం.

తీవ్ర నిర్లక్ష్యానికి గురైన వలస కార్మికులు, రైతాంగాన్ని దృష్టిలో వుంచుకుని, ప్రభుత్వాలు పెడచెవిన పెట్టిన పై సమస్యలన్నింటినీ పరిష్కరించాలని కోరుతూ ***మే 16 నుండి 25 వరకు ప్రజా ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించి మే 27న నిరసనలను చేపట్టాలనీ ఏ.ఐ.కె.ఎస్.సి.సి పిలుపునిస్తున్నది.***

***1) రైతాంగం అన్ని రకాల రుణాలను రద్దుచేయాలి! రైతాంగ వ్యవసాయోత్పత్తులను కనీస మద్దతు ధర ఇచ్చి సేకరించాలి!***

***2) గ్రామీణ పేదలకు ఉపాధి హామీ పథకం ద్వారా ఉపాధి కల్పించాలి!***

***3) వలస కార్మికులను ఎటువంటి చార్జీలు వశూలు చేయకుండా వారిని స్వంత గ్రామాలకు పంపించి తగిన వేతనాలతో ఉపాధి కల్పించాలి!***

***4) రైతాంగానికి లాక్ డౌన్ పరిహారంగా కుటుంబానికి నెలకి రూ॥ 10వేలు ఇవ్వాలి! ప్రధాన మంత్రి కిసాన్ పథకాన్ని రూ॥ 18వేలకు పెంచాలి!***

***5) విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు అన్నీ ఉచితంగా సరఫరా చేయాలి!***

**అఖిల భారత రైతు సంఘాల పోరాట సమన్వయ సమితి**
**(AIKSCC) కేంద్ర వర్కింగ్ గ్రూపు**

## ప్రజాస్వామికవాదులు, ప్రజాపక్ష మేధావులు కా॥ వరవరావు తదితరులను వెంటనే విడుదల చేయాలని నిరశన కార్యక్రమాలు

ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై స్పందిస్తూ, ప్రజల పోరాటాలకు అండగా నిలబడి గొంతెత్తుతున్న ప్రజాస్వామిక వాదులపై బిజెపి-ఆరెస్సెస్ ప్రభుత్వం 'ఉపా' చట్టం క్రింద సంవత్సరాల తరబడి నిర్బంధంలో వుంచుతున్నది. నేడు దేశంలో కరోనా విపత్తు పరిస్థితులలో జైళ్ళలో కూడా కరోనా వైరస్ పాజిటివ్ కేసులు విజృంభిస్తున్నాయి. ఈ స్థితిలో వృద్ధాప్యం, అనారోగ్యాలతో తీవ్ర సమస్యలను ఎదుర్కొంటున్న రాజకీయ ఖైదీలను విడుదల చేయకుండా కేంద్ర ప్రభుత్వం క్రూరంగా వ్యవహరిస్తున్నది. అలాగే ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రాష్ట్రంలో మానవ హక్కుల కమీషన్‌ని ఏర్పాటుచేయకుండా ప్రజల హక్కులకు భంగకరంగా వ్యవహరిస్తున్నది.

ఈ పరిస్థితులలో నిర్బంధంలో వున్న కా॥ వరవరావు, ప్రొ॥ సాయిబాబా, ప్రొ॥ ఆనంద్ తేల్తుంబ్డే, సుధా బరద్వాజ్, గౌతమ్ నవలఖా తదితర ప్రజాస్వామికవాదులను తక్షణం విడుదల చేయాలని, రాష్ట్రంలో మానవ హక్కుల కమీషన్‌ని ఏర్పాటుచేయాలని డిమాండ్ చేస్తూ వివిధ ప్రజా సంఘాల ఆధ్వర్యంలో తే. 29-05-2020న రాష్ట్ర వ్యాపితంగా నిరశన కార్యక్రమాలు జరిగాయి.

విజయవాడలోని న్యూడెమోక్రసీ కార్యాలయంలో ఐ.ఎఫ్.టి.యు, పీ.ఓ.డబ్ల్యూ, పి.డి.ఎస్.యు ఆధర్యంలో, బార్ కౌన్సిల్ వద్ద న్యాయవాద, హక్కుల సంఘాల ఆధ్వర్యంలో , ప్రెస్‌క్లబ్ వద్ద 'ఉపా' రద్దుకమిటీ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో నిరశన ప్రదర్శనలు జరిగాయి. ఏలూరులోని ఐ.ఎఫ్.టి.యు ఆధ్వర్యంలో, జంగారెడ్డిగూడెంలో పి.డి.ఎస్.యు ఆధ్వర్యంలో నిరశన కార్యక్రమం చేసారు. కొవ్వూరులో న్యాయవాద సంఘాలు, పౌరహక్కుల సంఘాలు, ఇతర ప్రజా సంఘాల ఆధ్వర్యంలో రాష్ట్ర మానవ హక్కుల కమీషన్‌ని ఏర్పాటు చేయాలని ఆందోళనా చేసారు. పార్వతీపురంలో ఏ.ఐ.కె.ఎం.ఎస్ ఆధ్వర్యంలో నిరశన తెలిపారు.

అనంతపురంలోని ప్రెస్‌క్లబ్‌లో ఏ.ఐ.కె.ఎం.ఎస్, ఓ.పి.డి.ఆర్, మానవ హక్కుల వేదికల ఆధ్వర్యంలో రాజకీయ ఖైదీలను విడుదల చేయాలని, మానవ హక్కుల కమీషన్‌ని ఏర్పాటు చేయాలని డిమాండ్ ప్రదర్శన చేసారు. శ్రీకాకుళంలో రచయితలు, కవులు, ప్రజా సంఘాలతో కూడిన వేదిక ఆధ్వర్యంలో తే.31-05-2020న సమావేశం నిర్వహించి రాష్ట్ర ముఖ్యమంత్రికి జైళ్ళలో వున్న ప్రజాస్వామిక వాదులు, రాజకీయ ఖైదీలను విడుదల చేయాలని లేఖని పంపారు

( 4 పేజీ తరువాయి )

ఖర్చు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వాటాలుగా భరిస్తున్నాయి. అనేక సం॥ల నుండి కొనసాగుతున్న ఈ పథకాన్ని కూడా ఈ ప్యాకేజీలో చేర్చారు. కేటాయింపు కొంత పెంచినప్పటికీ, దీనిని ఎప్పటిలోగా ఖర్చు చేయాలనే కాలవ్యవధిని నిర్ణయించలేదు.

పశువులకు టీకాలు వేయించటానికి " నేషనల్ యానిమల్ డిసీజ్ కంట్రోలు కార్యక్రమం " కు రూ॥ 13,343 కోట్లు ప్రకటించారు. ఇది కూడా గతంలో ప్రకటించిన పాత పథకమే. 2019–2024 సం॥ల మధ్య ఇదే స్థాయి మొత్తం ఖర్చు చేయటానికి ప్రకటించటం జరిగింది.

పశు సంవర్ధక మౌలిక సదుపాయాల అభివృద్ధినిధి (ఎహెచ్ఐడిఎఫ్)కి రూ॥ 15,000 కేటాయించారు. ఈ పథకం ఇప్పటికే అమలులో వుంది. పాలను శుద్ధి చేయుట, పాలతో ఇతర ఉత్పత్తుల విలువను జోడించుట, పశువుల మేతతో సహా ఇందులో ప్రైవేటు పెట్టుబడికి మద్దతుగా నిధిని కేటాయించింది. కరోనా విజృంభణ సమయంలో ఉపశమన సహాయ ప్యాకేజీలో ఇది కూడా భాగం చేశారు. కేటాయింపులు కొద్దిగా పెంచినప్పటికీ, ఖర్చు పెట్టే విషయంలో నిర్ణీత కాలవ్యవధి లేదు. అదే విధంగా, మందుల మొక్కల పెంపకాన్ని అభివృద్ధి చేయటానికి రూ॥ 4000 కోట్లు కేటాయించారు. ఈ పథకం 2008–09 నుండి అమలులో వుంది. తేనే టీగల పెంపకం పథకానికి రూ॥ 500 కోట్లు కేటాయించారు. అయితే, ఈ పథకం కూడా పాతదే. 1993 నుండీ ఈ పథకం కొనసాగుతోంది. దీని మాదిరిగానే "ఆపరేషన్ గ్రీన్స్" పథకానికి రూ॥ 500 కోట్లు కేటాయించగా, ఈ పథకానికి ప్రస్తుత బడ్జెటులో ఇంతే మొత్తాన్ని కేటాయించుట జరిగింది. ఇప్పుడు ఈ పథకానికి పండ్లు, కూరగాయలకు విస్తరింప చేశారు. గతంలో ఈ పథకంలో టమాటోలు, అలుగడ్డలు, ఉల్లిపాయలు వుండేవి. ఇవన్నీ కొనసాగుతున్న పథకాలే. అంతేకాక, చేర్చినవి కూడా అప్పుల పథకాలు. అవి కూడా ఈ ప్యాకేజీలో చేర్చుట జరిగింది.

ఈ దఫా ప్రకటించిన దానిలో అత్యంత తీవ్రమైన అంశం ఏమిటంటే, ముందు పేర్కొన్నవన్నీ ప్రజల చేత మింగించటానికి చక్కెర పూసిన చేదు మాత్రల లాంటివి. మార్కెట్లను మరింతగా తెరిచి, కాంట్రాక్టు వ్యవసాయానికి మార్గాన్ని సులభతరం చేయుట కొరకే ఇవి. ఆ విధంగా రైతాంగాన్ని తమ భూముల్లోనే బానిస కార్మికులుగా చేయటానికే. అత్యవసర సరుకుల చట్టాన్ని సవరిస్తామని ఆర్థిక మంత్రి ప్రకటించారు. కాంట్రాక్టు వ్యవసాయం కొరకు చట్టబద్ధ చట్రాన్ని ఏర్పరచటానికి వ్యవసాయ ఉత్పత్తి మార్కెటు చట్టాన్ని సవరిస్తున్నారు. ఒక వైపున ప్రజలు ప్రభుత్వ లాక్‌డౌన్ వల్ల బాధ పడుతుండగా, రైతు వ్యతిరేక చర్యలను రుద్దుటం ఆరెస్సెస్–బిజెపి ప్రభుత్వ వాస్తవ ఉద్దేశాన్ని తెలియచేస్తున్నది. వ్యవసాయానికి సంబంధించి దీనిని '1991' (ప్రపంచీకరణ సంస్కరణలు)గా వ్యాఖ్యాతలు పిలుస్తున్నారు. 1991లో ప్రారంభించిన నూతన ఆర్థిక విధానాలు పరిశ్రమల రంగాన్ని మార్చి వేశాయి. ఇప్పటి వరకు వ్యవసాయ ఆర్థిక వ్యవస్థలో ప్రవేశించని భాగాలకు విదేశీ పెట్టుబడి ప్రవేశం ద్వారా వ్యవసాయ రంగాన్ని మార్చాలని మోడీ ప్రభుత్వం పథకం రూపొందిస్తోంది.

అంతర్రాష్ట్ర రవాణాకు అనుమతించి, ఆహారజోన్ల రద్దు గురించి ఆర్థిక మంత్రి ఎక్కువగా మాట్లాడారు. అది ఏ విధంగానూ రైతాంగానికి ఉపయోగపడదు. చిన్న, సన్నకారు, మధ్యతరగతి రైతులు, చివరికి ధనిక రైతాంగం కూడా తమ ఉత్పత్తులను దేశంలోని దూర ప్రాంత మార్కెట్లకు తీసుకెళ్లలేరు. ఈ విధానం వ్యాపారస్తులకూ, భూస్వాములలోని కొంత మందికీ లాభం చేకూర్చుతుంది. దీనితోపాటు, నిల్వలపై పరిమితిని రద్దు చేయుట వల్ల, దొంగ నిల్వలను ప్రోత్సహిస్తుంది. ఇది వ్యవసాయోత్పత్తుల సేకరణ నుండి ప్రభుత్వం వైదొలగటానికీ, కనీస మద్దతు ధరల విధానం రద్దు చేయటానికి కూడా భూమికను ఈ ప్యాకేజీ తయారు చేస్తుంది. ప్యాకేజీ అనేది రైతాంగంపై పెద్ద దాడి. దొంగ నిల్వల ఫలితంగా ధరలు పెరిగి, వినియోగదారులపై భారం పడుతుంది. ఆ విధంగా ఈ విధానం వినియోగదారులకు కూడా వ్యతిరేకమైంది.

ఆర్థిక మంత్రి దశల వారీగా ప్యాకేజీ వివరాలు ప్రకటించే కొద్దీ, అది అంతకంతకూ ప్రజా వ్యతిరేకంగానూ, సామ్రాజ్యవాదానికీ, కార్పొరేట్లకు అనుకూలంగానూ ముందుకు వచ్చింది. 3వ విడతలో కాంట్రాక్టు వ్యవసాయ పథకాన్ని ప్రకటించగా, 4వ విడతలో విదేశీ, దేశీయ కార్పొరేట్లకు అనుకూలంగా భారీ స్థాయిలో ముందుకు వచ్చింది. చాలా కాలం నుండి ఈ చర్యలు తీసుకోవాలని మోడీ ప్రభుత్వం ఆలోచిస్తోంది. లాక్‌డౌన్ భారం క్రిందా, భూతం మాదిరిగా కరోనాను చూచి ప్రజలు భయపడుతున్న సమయంలో ముందుకు తేవటానికి మోడీ ప్రభుత్వం పూనుకుంది. బొగ్గు గనులు వాణిజ్య వేలంపాట ద్వారా ప్రైవేటు సంస్థలకు అమ్మి వేయటానికి నిర్ణయాన్ని ప్రకటించింది. బొగ్గు గనులు (ప్రత్యేక నిబంధన) చట్టం – 2015, గనులు, ఖనిజాలు (అభివృద్ధి, క్రమబద్ధీకరణ) చట్టం – 1957 (ఈ చట్టం ప్రైవేటు బొగ్గు గనులను స్వాధీనం చేసుకోటానికి అవకాశం కల్పించింది) లను సవరించాలనే ప్రభుత్వ ప్రణాళికను కూడా ఆర్థిక మంత్రి ప్రకటించింది. ఖనిజాలను ఎలక్ట్రానిక్ విధానం ద్వారా వేలంపాట (ఆన్లైన్) నిర్వహిస్తామని ఆర్థిక మంత్రి ప్రకటించింది.

ఒడిషా రాష్ట్రంలోని తాల్చర్‌లో వున్న ఎరువుల కర్మాగారాన్ని (ఎఫ్‌సీఐ) ప్రైవేటీకరించాలనే విధాన నిర్ణయాన్ని కూడా ఆర్థిక మంత్రి ప్రకటించింది. విద్యుత్ సంస్థలు, పంపిణీ కంపెనీలను ప్రైవేటీకరించాలనే ప్రభుత్వ ప్రణాళికలను ప్రకటించింది. మరో 6 విమానాశ్రయాలను ప్రైవేటీకరించే ప్రణాళికను కూడా ఆర్థిక మంత్రి ప్రకటించింది. గగనతలంలో వాణిజ్య అవసరాలకు వినియోగించే స్థలాన్ని కూడా విస్తరించుట జరిగింది.

4వ విడత ప్రకటించిన ప్యాకేజీ వివరాలు ఆసక్తికరంగా వున్నాయి. అంతరిక్ష పరిశోధన, న్యూక్లియర్ రియాక్టర్ల పరిశోధన గురించి ప్రభుత్వ ప్రణాళికలు ప్రకటించింది. వైద్య ఐసోటోపులు కొరకు రీసెర్చి రియాక్టర్లను ప్రభుత్వం, ప్రైవేటు భాగస్వామ్యం (పీపీపీ) పద్ధతిలో అభివృద్ధి చేస్తామని వివరించింది. భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ (ఐఎస్ఆర్ఓ)లో ప్రైవేటు సంస్థలకు అనుమతిస్తామనీ, ఆ విధంగా అంతరిక్ష పరిశోధనను కూడా ప్రైవేటీకరిస్తామని ప్రకటించింది. భూమి మీద కరోనాను అరికట్టటానికి కొద్దిగా చేసిన ఆరెస్సెస్–బిజెపి నాయకులు, కరోనాను తప్పించుకోటానికి అంతరిక్షంలోనే వుండటానికి ప్రణాళికలు రూపొందిస్తున్నారా అని ఎవరికైనా ఆశ్చర్యం కలుగుతుంది. అయితే, ఈ విధంగా అన్ని విషయాలలో మొదట్లో వస్తున్న ఒడుదుడుకులు చూస్తే, ఇదంతా ఒకేవైపు నుండి జరుగుతున్న వ్యవహారంగా వారు దృష్టిలో వుంచుకోవడం మంచిది.

4వ విడత ప్రకటించినది ప్రైవేటీకరణకు సంబంధించినది.

5వ విడత, చివరిది అయిన దానిలో ఉపాధి హామీ పథకానికి కేటాయింపులు పెంచిన విషయాన్ని ఇంతకు ముందే చర్చించుట జరిగింది. పట్టణాల నుండి పెద్ద ఎత్తున వలసలు రావటం వల్ల, గ్రామీణ ఉపాధిపై ఒత్తిడి పెరిగింది. ఈ కేటాయింపు అత్యంత తక్కువగా కంటి నీటి తుడుపుగా వుంది. లక్షలాది మంది గ్రామీణ ప్రాంతాలకు వెళ్లడం వల్ల, గ్రామీణ దుస్థితి తీవ్రమవుతుంది. ఈ దుస్థితిని తగ్గించటానికి ఆయా ప్రాంతాలకు తగిన పరిశ్రమలు ప్రారంభించి, ఉపాధి కల్పించటానికి కానీ, భూమి కేటాయించటానికి కానీ ప్యాకేజీలో ఏ విధమైన కనీస ప్రస్తావన కూడా లేదు.

రాష్ట్రాలు చేసే రుణాల పరిమితిని పెంచటమనేది 5వ దఫా ప్రకటించిన దానిలో మరో ముఖ్యమైన భాగం. రాష్ట్రాల స్థూల జాతీయోత్పత్తిలో ప్రస్తుతం వున్న రుణ పరిమితి 3 శాతం నుండి 5 శాతానికి – అనగా రూ॥ 6.41 లక్షల కోట్ల నుండి రూ॥ 10.69 లక్షల కోట్లకు పెంచటం జరిగింది. ఒకవైపున రాష్ట్రాల రుణ పరిమితిని పెంచుతూనే, ఈ పెంచిన పరిమితితో రాష్ట్రాలు రుణం పొందటానికి కేంద్రం కొన్ని షరతులు పెట్టింది. ఒకే దేశం – ఒకే రేషను కార్డు (దేశంలో ఎక్కడైనా రేషను పొందే సౌలభ్యం), వ్యాపారం చేసుకోటానికి సులభతరం చేస్తూ చర్యలు, విద్యుత్ పంపిణీ సంస్థలను ప్రైవేటీకరణ చేయుట, పట్టణ, స్థానిక సంస్థలు ఆదాయాన్ని పెంచుకొనుటకు సంస్కరణలు – ఈ 4 షరతులు యిందులో వున్నాయి. ప్రకటించిన దానిలో 4వ వంతు మాత్రమే (0.50%) బేషరతుగా రాష్ట్రాలు రుణం సేకరించుకోవచ్చు. ఒక షరతు పూర్తయితే (0.25%) పెంచిన దానిలో 8వ వంతు చొప్పున – 4 షరతులు పూర్తయితే పెంచిన దానిలో సగం (1%), 3 షరతులు పూర్తయితే మిగిలిన 4వ వంతు 0.50% రుణం తీసుకోవటానికి రాష్ట్రాలకు అవకాశం లభిస్తుంది. రాష్ట్రాలకు పెంచిన రుణ పరిమితికి షరతులు విధించడం ఫెడరల్ వ్యవస్థకు తీవ్రమైన దెబ్బ తగిలి, కేంద్రానికి రాష్ట్రాలను బందీలుగా మారుస్తుంది. మరోవైపున 2019 డిశంబరు నుండి జీయస్‌టీ నష్టపరిహారం ఏ రాష్ట్రానికి కూడా చెల్లించలేదు. మోడీ మే 12న ప్రకటించిన దానిని నిర్దిష్టంగా మొత్తం

( మిగతాది 7వ పేజీలో )

( 6పేజీ తరువాయి )

5 విడతలుగా ప్రకటించుట జరిగింది. ప్రజల బాధలను పోగొట్టేందుకు ప్రభుత్వం వద్ద ఏ విధమైన ప్రణాళిక లేదని ప్యాకేజీ తెలియచేస్తోంది. మరోవైపున ఆరెస్సెస్–బిజెపి ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలనూ, కార్పొరేట్ల అనుకూల విధానాలనూ వేగంగా అమలు చేయటానికి ప్రస్తుత పరిస్థితిని చక్కగా వినియోగించుకుంటోంది. నీతి ఆయోగ్ ఉపాధ్యక్షుడు పేర్కొన్నట్లుగా, " నరకం వైపు ప్రయాణిస్తున్న ఈ సంక్షోభాన్ని అవకాశంగా (ప్రధాన మంత్రి మోడీ) మార్చుకుంటున్నాడు. "

ఇతర ప్రభుత్వాలు తీసుకున్నట్లుగా భారత ప్రభుత్వం ఎందుకు చర్యలు తీసుకోవటం లేదనే విషయం ఎవరికీ ఆశ్చర్యం కలిగించదు. భారత ప్రభుత్వ ప్యాకేజీ స్థూల జాతీయోత్పత్తిలో 0.75 శాతం మాత్రమే ఎందుకు వుంది? సమీప భవిష్యత్తులో చేసే వాస్తవ ఖర్చు, జాతీయ స్థూల ఉత్పత్తిలో 0.3 శాతం మాత్రమే వుందని బూర్జువా ఆర్థికవేత్తలు కూడా మాట్లాడుతున్నారు. దీనితోపాటు, పాలక వర్గాలలో అంతర్గతంగా వుండే ప్రజా వ్యతిరేక స్వభావం, పాలకులు సేవ చేస్తున్న వారి ప్రయోజనాలు కూడా ఇందులో యిమిడి వున్నాయి.

మొత్తం ప్యాకేజి ''స్వావలంబన భారతదేశం'' నిర్మించటానికి వుద్దేశించినదిగా చిత్రించటానికి మోడీ ప్రభుత్వం పూనుకుంది. మొత్తం ప్యాకేజీ విదేశీ కంపెనీలకు అంతకంతకూ పూర్తిగా తెరిచేదిగా వుంది. దీని వెనుక స్పష్టంగా కనిపించే ఓ పథకం వుంది. అమెరికన్ సామ్రాజ్యవాదానికీ, చైనాకీ మధ్య పెరుగుతున్న వైరుధ్యంలో భారత దేశం అమెరికా సామ్రాజ్యవాదం పంచన బాహాటంగా చేరింది. కరోనా సంక్షోభం పెరుగుతున్న ఈ వైరుధ్యాన్ని చాలా తీవ్రం చేసింది. చైనా కంపెనీల నుండి ఎక్కువగా దిగుమతి అవుతున్న రంగాలను భారత ప్రభుత్వం దాడికి లక్ష్యంగా చేసుకుంది. పశ్చిమ సామ్రాజ్యవాద దేశాలు కోరిన రంగాలకు విదేశీ పెట్టుబడిని మరింతగా సరళీకరించింది. భారతదేశం తనతో భౌగోళిక సరిహద్దులు కలిగిన దేశం నుండి భారత కంపెనీలలోకి యధేచ్ఛగా పెట్టుబడులు అనుమతించటాన్ని నిషేదిస్తూ, ఇటీవల తీసుకున్న నిర్ణయంలో భారత ప్రభుత్వ గమనాన్ని చూడవచ్చు. ఈ దాడి లక్ష్యం చైనా అనేది స్పష్టంగానే కనిపిస్తోంది. అంతేకాక, ప్రాంతీయ సమగ్ర ఆర్థిక ఒప్పందం (ఆర్‌సిఇపి)లో భాగస్వామ్యం కావాలనే దానిని భారత వ్యవసాయ రంగ ప్రయోజనాలకు హాని కలిగిస్తుందని చెప్పి, భారత ప్రభుత్వం తిరస్కరించింది. వాస్తవం ఏమిటంటే, ప్రాంతీయ సమగ్ర ఆర్థిక ఒప్పందంలో భారతదేశం చేరటాన్ని అమెరికా సామ్రాజ్యవాదం వ్యతిరేకిస్తోంది. అమెరికా సామ్రాజ్యవాదం ప్రాంతీయ సమగ్ర ఆర్థిక ఒప్పందాన్ని బాహాటంగా వ్యతిరేకిస్తూ, ముందుకు వచ్చిన తర్వాతనే, భారత దేశం ఒప్పందంలో చేరకూడదని నిర్ణయం తీసుకుంది. ఈ ఒప్పందం గ్రూపులో 10 ఆగ్నేయ ఆసియా దేశాలు, చైనా, జపాను, దక్షిణ కొరియా, ఆస్ట్రేలియా, న్యూజిలాండు దేశాలు వున్నాయి. ఆరెస్సెస్–బిజెపి చేతిలో "స్వావలంబన భారత దేశం" అనేది ఆడుకునే ఒక బంతి లాంటిది తప్ప, దీనికీ, స్వావలంబన భారత దేశాన్ని నిర్మించాలనే దానికి కొంత కూడా సంబంధం లేదు.

చైనా నుండి అమెరికా, దాని మిత్రుల కంపెనీలను ఆకర్షించ గలుగుతామని భారత పాలకులు ఆశతో వున్నారు. కార్మిక చట్టాలను నీరుగారుస్తూ, పన్నుల చట్టాలు, నిశిత పరిశీలనల నుండి మినహాయింపు, మొదలగు చర్యల ద్వారా ఎర్ర తివాచీని భారత పాలకులు పరుస్తున్నారు. కరోనా అంటువ్యాధి తర్వాత కరోనా ప్రబలటానికి ముందే తీవ్రమవుతున్న అమెరికా, చైనాల మధ్య వైరుధ్యం ఇంకా తీవ్రమవుతుందనీ, అమెరికా నుండి కంపెనీలు, వీటితోపాటు అమెరికా ఇతర మిత్రుల కంపెనీలు ఎర్ర తివాచి పైకి వస్తాయని భారత పాలకులు ఆశిస్తున్నారు. ఈ కంపెనీలకు చౌకగా లభించే శ్రామికులు ఖచ్చితంగా ఒక సానుకూలమైన, ముఖ్యమైన అంశం అయినప్పటికీ, భారత మౌలిక సదుపాయాలను కూడా వారు పరిగణనలోకి తీసుకుంటారు. ఇటీవల భారత దేశం మౌలిక సదుపాయాలలోనూ, దేశీయ మార్కెటులోనూ కొంత పురోభివృద్ధి సాధించినప్పటికీ, వీటిని చైనాతో పోల్చలేము. 2030 నాటికి ప్రపంచంలో అతి పెద్ద మార్కెటుగా చైనా వుంటుందని అంచనాలు వేయుట జరుగుతోంది. 2025 నాటికే ప్రపంచంలో పెద్ద మార్కెటుగా చైనా ఆవిర్భవిస్తుందనే అంచనాలున్నాయి. అమెరికా, ఇతర పశ్చిమ దేశాల నుండి వచ్చే కంపెనీలకు కేంద్ర గమ్యస్థానంగా భారత దేశం లేదనీ, వియత్నాం ఆవిర్భవించిందనే విషయాన్ని కూడా ప్రముఖంగా పేర్కొనాలి. అయితే, మానవ మస్తిష్కంలో ఆశ అనేది ఎల్లప్పుడూ వుంటూనే వుంటుంది.

విదేశీ కంపెనీలను ఆకర్షించటం ప్రభుత్వానికి జరూరైన కర్తవ్యంగా మారి, దానినే ఏకైక అంశంగా ప్రభుత్వం చేపట్టింది. దీనితోపాటు, కార్మిక చట్టాలను మార్చుట, వ్యవసాయ రంగం, చిల్లర వర్తకం, ఆర్థిక వ్యవస్థలోని దాదాపు అన్ని రంగాలను విదేశీ పెట్టుబడికి తెరవడంతోపాటు, ఎక్కువ ఖర్చు పెట్టి, కోశాగారభారాన్ని పెంచటానికి ప్రభుత్వం సిద్ధంగా లేదు. భారత దేశం క్రెడిట్ రేటింగ్ ఇప్పటికే బీబీబీ స్థాయిలో వుంది. ఇది దాదాపుగా పెట్టుబడులు వచ్చే దాని స్థాయిలోనే వుంది. ఇది మరింత దిగజారకుండా క్రెడిట్ రేటింగ్‌ను నిలబెట్టుకోవాలని ప్రభుత్వం చూస్తోంది. ఖర్చు ఏ మాత్రం పెరిగినా, ఇది క్షీణించి, విదేశీ కంపెనీలు భారత దేశానికి రావు అని ఆరెస్సెస్–బిజెపి నాయకులు, వారి కార్పొరేట్ మిత్రులు భయపడుతున్నారు. భారతదేశంలో బ్యాంకింగురంగ పరిస్థితి ఇప్పటికే అందరికీ తెలిసిన విషయం. ఈ విషయం విదేశీ పెట్టుబడిదారుల్లో ఆసక్తిని కలిగిస్తోంది. ఇంకా ఖర్చును పెంచే పంథాను అనుసరించటానికి ప్రభుత్వానికి ఇష్టం లేదు. అది విదేశీ పెట్టుబడిదారులను ఆందోళనలకు గురి చేస్తుందని భావిస్తోంది. వాళ్ళ కోరుకుంటున్నట్లుగా భారత దేశాన్ని అభివృద్ధి చేయుటే, వారి ముందున్న ఏకైక మార్గంగా మిగిలింది. "స్వావలంబన భారతదేశం" కాదు, ప్రజల అవసరాలకు స్పందించే భారతదేశం కాదు. ఇవి సహించ కలిగే ఉప ఉత్పత్తులుగా వుండవచ్చు. అయితే, ఈ అభివృద్ధి నమూనా ఆర్థిక, సామాజిక కులీనుల ఆధిపత్యాన్ని బలోపేతం చేస్తుంది. ఇది స్వతంత్ర అభివృద్ధి పంథా ద్వారా కాక, సామ్రాజ్యవాదానికి లొంగి వుండుట ద్వారానే జరుగుతుంది.

ఆరెస్సెస్–బిజెపి పాలనలో ప్రజలు సజీవంగా వుండి, సంతోషంగా వుంటారని మోడీ అన్నాడు. (జాన్ హైతో జహాన్ హై). వారు అంతకు మించి ఏమీ కోరుకోరు. సామ్రాజ్యవాదానికి లొంగి వున్న పాలక వర్గాల అభివృద్ధి నిరోధక, పురాతన పాలనలో భారతీయులందరినీ పాలితులుగా (పౌరులుకాదు) మార్చటం జరిగింది.

కరోనా వైరస్ పాలక వర్గాలను కదిలించింది. అయితే వారిని కంపింప చేయలేదు. కనీసం తగినంతగా కంపింప చేయలేదు. ఆ విధంగా చేయలేదు కూడా. దానిని ప్రజలు మాత్రమే, పోరాటాల ద్వారా మాత్రమే చేయగలరు. ఆ విధంగానే భౌతిక పరిస్థితి మెరుగవుతుంది. ప్రభుత్వ దాడులకు వ్యతిరేకంగానూ, ప్రజల తక్షణ సమస్యల పైనా పోరాటాలలోకి ప్రజలను సమీకరించుట విప్లవ సంస్థలు, పోరాట అనుకూల శక్తుల కర్తవ్యం.

**19.5.2020** కేంద్ర కమిటీ,
సి.పి.ఐ (ఎం–ఎల్) న్యూడెమోక్రసీ.

( 8పేజీ తరువాయి )

తీసుకుపోవాలంటే మనకు ఒక దృఢమైన, సృజనాత్మకమైన, స్థిరమైన, సాహసోపేతమైన దృక్పథమూ, ఆచరణా కావాలి. ఐక్య కార్యాచరణ ద్వారా తక్షణ పోరాటంలోకి కలిసి వచ్చే శక్తులన్నిటినీ కలుపుకువచ్చి పోరాటంలోకి కదిలించాల్సిన అవసరం వుంది. అయితే, ఆయా శక్తుల పరిమితులనీ, ఉద్యమంపై వాటి ప్రభావాన్ని మనం స్పష్టంగా గుర్తించాల్సి ఉంటుంది. సారాంశంలో, మన పార్టీ మొత్తం ఈ కర్తవ్యాలని చేపట్టేందుకు సమాయాత్తం కావాలి.

**కేంద్ర కమిటీ**
**మే 17, 2020,** **సి.పి.ఐ (ఎం.ఎల్) న్యూడెమోక్రసీ**

## అమరుడు కామ్రేడ్ అరుణోదయ రామారావు ప్రథమ వర్ధంతి

**సందర్భంగా 'అరుణోదయ' విశాఖ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కా॥ రామారావు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు.**



( 3పేజీ తరువాయి )

సడలింపుల సరళి కష్టజీవుల ప్రయోజనాలకు భిన్నంగా వున్నాయి. లాక్‌డౌన్ ని ఇక ఎంత మాత్రమూ కొనసాగించరాదు. తక్షణమే దానిని ఎత్తివేయాలి.

కరోనా వ్యాధి ఉత్పాతాన్ని ఎదుర్కోవడంలో ప్రభుత్వం తన చేతకానితనాన్నీ, అసమర్ధతనీ బయట పెట్టుకుంది. అన్నింటికీ మించి ప్రభుత్వానికి అందులో ఆసక్తి కూడా లేదు. అత్యధిక ప్రజానీకం ఈ విషయంలో ప్రభుత్వంపై నమ్మకాన్ని కోల్పోయారు. అందుకని, కరోనా ఉత్పాతం నుండి ప్రజలే తమను తాము కాపాడుకునే చర్యలు తీసుకోవాలి. వ్యాధి నుంచి మాత్రమే కాక, దానికి మిత్రులుగా వ్యహరిస్తున్న ప్రభుత్వాల నుంచి కూడా కాచుకోవాలి.

ప్రజలు మాస్కులని ధరించాలి. బయటికి వెళ్ళినప్పుడు గానీ, పని స్థలాలలోగానీ, పొలాలలో పని చేస్తున్నపుడుగానీ, మార్కెట్లలోగానీ భౌతిక దూరాన్ని పాటించాలి. ప్రభుత్వం అందుకు తగిన ఏర్పాట్లు చేయాలనే అంశంపై క్యాంపెయిన్ నిర్వహిస్తూనే, ప్రజలు ఈ జాగ్రత్తల అవసరాన్ని గుర్తించి, వాటిని పాటించేలా ప్రజలను చైతన్య పరచాలి. చేతులని శుభ్ర పరచుకోవడం, ముఖాన్ని తాకక పోవడం వంటి జాగ్రత్తలు పాటించాలి.

వృద్ధులు, ఇతర వ్యాధులతో బాధపడుతున్న ప్రజలని కాపాడుకునేలా జాగ్రత్తలు తీసుకోవాలి. కరోనా వ్యాధి లక్షణాలతో బాధపడుతున్న వారిని వెంటనే ఆసుపత్రులకు తరలించాలి.

ఎక్కడెక్కడ వ్యాధి సోకినా, ఆయా ప్రాంతాలపై కేంద్రీకరించి, అక్కడ 'పరీక్షించడం, వ్యాధి సోకినవారిని వేరు చేయడం, చికిత్స నిర్వహించడం' అనే చర్యలకు పూనుకోవాలి.

ఈ జాగ్రత్తలు తీసుకుంటూనే, ప్రభుత్వం ఈ క్రింది డిమాండ్లని అమలు చేయాలనే నినాదంతో శ్రామిక ప్రజలని మనం సమీకరించాలి. ప్రజలని సమీకరించాలి. అయితే, నిరసన ఆందోళనలలో భౌతిక దూరం పాటించాలి. ప్రజలు గుంపులుగా గుమికూడకుండా ప్రభుత్వం నిరోధిస్తుంది. అది ప్రజలు తన ప్రజా వ్యతిరేక విధానాల అమలుని ఎదిరించకుండా చూసేందుకు ఉద్దేశించినదే తప్ప కరోనా వ్యాధిని ఎదుర్కోవడానికి ఉద్దేశించినది కాదని ప్రజలకి తెలియజెప్పాలి. అందుకే వాళ్ళు ఎంపిక చేసిన నిబంధనలతో ఇంకా లాక్‌డౌన్‌ని కొనసాగిస్తున్నారని తెలియజెప్పాలి.

ప్రజలు వీధులలోకి వచ్చి, ఒక విశాలమైన, బలమైన పోరాటాన్ని నిర్మించాలి. తమ ప్రజా వ్యతిరేక విధానాల చట్రం నుంచి కనీసం తాత్కాలికంగానైనా బయట పడే విధంగా పాలకవర్గాల పునాదులు ఇంకా కదిలిపోలేదని మనం గుర్తించాలి. ఆర్.ఎస్.ఎస్-బిజెపిలు తమ ఫాసిస్టు ఎజెండానీ, కార్పొరేట్ అనుకూల విధానాలనీ కొనసాగిస్తూనే వున్నాయి, వాటిని ఇంకా వేగవంతం చేస్తున్నాయి. ప్రతిపక్ష పార్టీలు కొన్ని కొన్ని విధానాల్ని విడిగా వ్యతిరేకిస్తున్నప్పటికీ, ఆ విధాన చట్రాన్ని మాత్రం సవాలు చేయడం లేదు. ప్రభుత్వ దాడులని ఎదిరించే పోరాటానికి ప్రజలని సమీకరించే విషయంలో తమ ఒంటెత్తు పోకడల్ని కూడా వదులుకోవడం లేదు. కరోనా విపత్తు సమయంలో కూడా వాళ్ళు తమ పాత విధానాలను అలాగే కొనసాగిస్తున్నారు.

అంతర్రాష్ట్ర వలస కార్మికులకి తక్షణమే ఆహారం, ఇతర సదుపాయాలతోపాటు, ఉచిత ప్రయాణ వసతిని తక్షణమే కల్పించాలి. ప్రయాణ సదుపాయాలలో తగు భౌతిక దూరం పాటించేలా ఏర్పాట్లు చేయాలి. వారికి పూర్తి వేతనాలతో పాటు, రావలసిన ఇతర బకాయిలని చెల్లించాలి. కూడు, గూడు వసతి కల్పించాలి. రవాణా సౌకర్యాలని తక్షణమే పునరుద్ధరించాలి. రవాణా సేవలలో భౌతిక దూరం పాటించడానికి అనువుగా అవసరమైన సౌకర్యాలకూ ఆర్థిక సహాయం అందించాలి.

పరిశ్రమలలో తక్కువ మంది కార్మికులతో ఎక్కువ గంటలు పనిచేయాల్సి ఉంటుంది, అయితే, పూర్తి వేతనాలు, తక్కువ పని గంటలతో, ఎక్కువ మంది కార్మికులని వినియోగించాలి. ప్రభుత్వ ఉద్యోగులు, పబ్లిక్‌రంగ సంస్థల ఉద్యోగుల వేతనాలలో ఎలాంటి కోత విధించ కూడదు. కార్మిక చట్టాలలో మార్పులు తేరాదు. కార్మిక చట్టాలలో మార్పులు తీసుకువస్తూ, 12 గంటల పనిదినాన్ని ప్రవేశపెడుతూ జారీ చేసిన ఆర్డినెన్సులన్నిటినీ ఉపసంహరించాలి.

కష్టజీవులందరికీ ఆరునెలల పాటు, అంటే అక్టోబరు 2020 వరకూ లేదా పూర్తి స్థాయి ఉత్పత్తిని పునరుద్ధరించే వరకూ నెలకు రూ. 10,000 చొప్పున చెల్లించాలి. ఇది, అప్పటి వరకూ వారు జీవికని కొనసాగించడానికీ, డిమాండుని పెంపొందించడానికీ ఉపయోగపడుతుంది.

తక్షణమే, వ్యవసాయ ఉత్పత్తులన్నిటినీ గిట్టుబాటు ధరల ప్రకారం సేకరించి, అందుకు వెంటనే చెల్లింపులు జరపాలి. MNREGA ఉపాధి కల్పన పథకాలలో పని దినాల సంఖ్యపై ఆంక్షలను ఎత్తివేయాలి. అందరికీ, అవసరమైనన్ని రోజులపాటు ఉపాధి హామీ కల్పించాలి. నగరాల నుంచి కార్మికులు పెద్ద సంఖ్యలో గ్రామాలకి తిరిగి వచ్చారు. వీరికి ప్రభుత్వ భూములు, మిగులు భూములు, చెరువు శిఖం భూముల వంటి వాటిని కేటాయించాలి. గ్రామీణ వెనుకబాటుతనానికి వ్యతిరేకంగా పోరాటం, భూమి కోసం పోరాటం, అన్ని ప్రాంతాల అభివృద్ధి కోసం పోరాటం ఎజెండాలోకి వచ్చాయి.

మెరుగైన ఆరోగ్య సేవలు - వ్యాధుల నివారణ, చికిత్స సార్వత్రికంగా అందరికీ అందించాలని పోరాడాలి. బడ్జెట్‌లో ఆరోగ్య రంగానికి కేటాయింపులని ఐదు శాతంకు పెంచాలి. ఆరోగ్య రంగంలో పనిచేస్తున్న వారందరికీ తగిన వ్యక్తిగత సంరక్షణ పరికరాలు అందజేసి, రిస్క్ అలవెన్సులు చెల్లించాలి. ఆరోగ్య రంగంలో పనిచేస్తున్న సిబ్బంది అందరినీ రెగ్యులరైజ్ చేయాలి. ఆశా వర్కర్లందరినీ ప్రభుత్వ ఉద్యోగులుగా మార్చాలి. ప్రయివేటు ఆరోగ్య సంస్థల సదుపాయాలన్నిటినీ కరోనా వ్యాధి చికిత్సలో ఉపయోగించాలి. ప్రయివేటు వైద్య సంస్థల్ని వేధించడం మానుకోవాలి, తగిన అజాగ్రత్తలతో ప్రభుత్వ ఆసుపత్రులన్నిటినీ తెరవాలి. విజ్ఞాన శాస్త్ర రంగానికి బడ్జెట్ కేటాయింపులు పెంచాలి. శాస్త్రవేత్తలని వేధించరాదు, ఛాందసవాద ఎజెండాని శాస్త్రవేత్తలపై రుద్దకూడదు.

రాజకీయ లక్ష్యం ఉంటే ఈ చర్యలన్నిటినీ అమలు చేయవచ్చు. సహాయ ప్యాకేజి పేరిట ప్రభుత్వ ప్రయత్నాల్ని వ్యతిరేకించాలి. ప్రజలకు తక్షణ సహాయం అందించేందుకు స్థూల జాతీయోత్పత్తిలో 10 శాతం వెచ్చించి ఖర్చు చేయాలి. అది దీర్ఘకాలిక ప్రణాళికలు, అప్పుల రూపంలో కాదు, తక్షణ సహాయంగా వెచ్చించాలి. భూ చట్టాలు, కార్మిక చట్టాలలో సామ్రాజ్యవాద అనుకూల, కార్పొరేట్ అనుకూల సవరణలను తిరస్కరించాలి.

ఈ సహాయ చర్యలకు అవసరమైన నిధుల్ని సంపద పన్నుని తిరిగి ప్రవేశ పెట్టడం ద్వారా, వారసత్వ పన్నుని పెంచడం ద్వారా, ఏడాదికి కోటి రూపాయలకి పైగా ఆర్జిస్తున్న వ్యక్తులపై క్రమబద్ధమైన ఆదాయపు పన్ను విధించడం ద్వారా, విదేశాలలో వున్న నల్లధనాన్ని వెనక్కి తీసుకురావడం ద్వారా, పారిశ్రామిక వేత్తలు చెల్లించకుండా వదిలేసిన మొండి బకాయిలని వారి ఆస్తుల స్వాధీనంతో రాబట్టడం ద్వారా సమకూర్చుకోవచ్చు.

విమానాలకు అవసరమైన ఇంధనం ధరల్ని తగ్గించిన విధంగానే డీజిల్ ధరను లీటరుకి రూ. 22/- మేర తగ్గించాలి. పెట్రోలు ధరనూ తగ్గించాలి. పరోక్ష పన్నుల్ని ఎత్తివేసి, ప్రజలకి అవసరమైన వస్తువులని చవకగా అందేలా చేయవచ్చు. ప్రజావసరాలకి తగిన వస్తువులని పెద్ద ఎత్తున ఉత్పత్తి చేయాల్సిన అవసరం వుంది.

ఆర్థిక పతనాన్ని అధిగమించేందుకు కీలక మైనవి ఇవీ - ప్రజల ఆదాయాన్ని పెంపొందించి కొనుగోలు శక్తిని పెంచడం, దానితో పాటు వస్తువులు చవకగా అందేటట్లు చూడడం.

యూనివర్సిటీలు, కాలేజీలను తెరవాలి.

ప్రజాస్వామిక హక్కులను పునరుద్ధరించాలి, పౌరసత్వ సవరణ చట్టాన్ని (సిఎఎ) వ్యతిరేకించిన వారిపై కేసుల్ని ఎత్తివేయాలి. భీమా కోరెగావ్ కేసుని ఎత్తివేయాలి.

ప్రభుత్వాలు ఈ చర్యలకి అంగీకరించవు, ఈ ఎజెండాని వాటి ముందుకు తెచ్చేలా ఒక బలమైన ఉద్యమాన్ని నిర్మించాలి.

ప్రజలు లాక్‌డౌన్ మూలాన చెప్పరాని కష్టాలని అనుభవిస్తున్నారు. ప్రజలపట్ల ప్రభుత్వానికి ఎలాంటి పట్టింపు లేదు. పోరాట అనుకూల శక్తులు జోక్యం చేసుకొని, ప్రజలని ఉద్యమంలోకి సమీకరించేందుకు అనువైన భౌతిక పరిస్థితులని ఇవి సృష్టించాయి. విప్లవ శక్తులు ఎంతో కాలంగా ప్రచారం చేస్తున్న సమస్యలని ప్రజలు అంగీకరిస్తున్నారు. అయితే, ఉద్యమ శక్తులని బలోపేతం చేసి, ఉద్యమాన్ని అభివృద్ధి చేసేందుకు ఆచరణాత్మకమైన, అవసరమైన చర్యలు మనం తీసుకోవాలి. ఈ పోరాటాన్ని నిర్మించి, పాలక వర్గాల విధానాల్నీ, ప్రభుత్వాన్ని సవాలు చేసే రీతిలో అభివృద్ధి చేయడానికి తగిన విధంగా ఇచ్చిపుచ్చుకునే వైఖరినీ, సంపూర్ణమైన చొరవనీ ప్రదర్శించాలి. ఇదేమంత తేలికైన పని కాదు, సులభంగా సాధ్యపడేదీ కాదు. అందుకనే, ఈ లక్ష్యాల్ని ముందుకు

( మిగతాది 7వ పేజీలో )

## లాక్‌డౌన్ కాలంలో సువిశాల ఐక్యతతో, సమరశీల చైతన్యం తో సాగిన ఆంధ్ర జూటు కార్మికవర్గ పోరాటం స్ఫూర్తిదాయకం

1990 నుండి దేశంలో అమలు జరుగుతున్న నూతన ఆర్థిక, పారిశ్రామిక విధానాలు భారత కార్మికవర్గానికి సార్వత్రికంగానే మరింత హానికరంగా మారాయి. ఐతే దేశంలోనే అతిపురాతనమైన గోనె సంచుల పరిశ్రమ (జూట్ ఇండస్ట్రీ)కు అవి ఏకంగా మారణశాసనాన్ని రాస్తున్నాయి. గత ముప్పై ఏళ్ల సరళీకరణ పాలనలో ఒకవైపు ఆయా ప్రభుత్వాలు గోనె సంచుల ఉత్పత్తులకు బదులు ప్లాస్టిక్ లాబీకి లొంగిపోయాయి. సింథటిక్ & ప్లాస్టిక్ సంచులు, దారం వస్తూత్పత్తుల వినియోగాన్ని ఇబ్బడి ముబ్బడిగా పెంచడానికి అవకాశం ఇచ్చాయి.

ఇదిలా వుండగా మరోవైపు జూటు కార్మికులకు అంతవరకూ ఎంతో కొంత ఉపయోగపడ్డ కార్మిక చట్టాల్ని కూడా ఆయా ప్రభుత్వాలు క్రమంగా సరళీకరిస్తూ వచ్చాయి. దీనితో జూట్ కార్మికుల కష్టాలూ, కడగండ్లు తీవ్రతరం అయ్యాయి. అప్పటి వరకు హక్కుల కోసం పోరాడుతూ సమ్మెలు చేసిన పరిస్థితి ఉండేది. ఆ తరువాత క్రమంగా జూట్ యాజమాన్యాలు తరచూ లాకౌట్లు వేస్తూ వచ్చాయి. సంక్షోభం పేరుతో జూట్ కార్మికుల జీతభత్యాలపై, హక్కులపై దాడి చేస్తూ వచ్చాయి. వీటికి వ్యతిరేకంగా రాష్ట్రంలో జూటు కార్మికులు పెద్ద ఎత్తున పోరాటాలు చేశారు. ఈపోరాటాల్లో ముఖ్యంగా నెల్లిమర్ల జూటు కార్మికోద్యమం మినీ చికాగోగా పేరు గాంచింది. కారణాలు ఏమైనా గత దశాబ్ద కాలంగా జూటు ఉద్యమంలో స్తబ్దత ఏర్పడింది. రాష్ట్రంలో ప్రధానమైన చిట్టివలస, గుంటూరు, బొబ్బిలి, ఈస్ట్ కోస్టు, అరుణా తదితర అనేక జూట్ మిల్లులు శాశ్వతంగా మూతబడ్డాయి. ఈ పరిణామాలు జూటు కార్మికోద్యమానికి ప్రతికూలంగా తయారయ్యాయి. ఇలాంటి అనేక ప్రతికూలతల మధ్య కూడా నేడు జూటు కార్మికవర్గం లాక్‌డౌన్ కాలంలో ప్రభుత్వ జీవో ప్రకారం జీతాల సాధన కోసం సుదీర్ఘ పోరాటం సాగించింది. నేటి నిర్దిష్ట ప్రతికూల భౌతిక పరిస్థితుల్లో ఇదో ఆశాకిరణం వంటిది. ఈ ఉద్యమంలో ఉన్న మరో ప్రత్యేకత ఏమిటంటే కార్మిక సంఘాల, కార్మికుల విశాల ఐక్యత! ఈ ఉద్యమం ద్వారా సాధించిన ఆర్థిక ఫలితాలు స్వల్పమైనవి కాదు. లాక్‌డౌన్ కాలం కార్మికవర్గానికి అదనపు ఆర్థిక కష్టాల్ని తెచ్చింది. ఈ నేపథ్యంలో ఎదురయ్యే ఆర్థిక దుస్థితిలో జూట్ కార్మికవర్గానికి నేటి ఆర్థిక విజయాలు ముమ్మాటికీ ఉపశమనం కలిగించాయి. ఐతే అంత కంటే రాజకీయంగా కార్మికులు సాధించిన ఐక్యత, ప్రభుత్వాల కార్మిక వ్యతిరేక వైఖర్లను బట్టబయలు చేసింది. అది చాలా రాజకీయ ప్రాధాన్యత గలది.

దేశమంతా లాక్‌డౌన్ నిబంధనలతో ప్రజలెవ్వరు విధులలోకి రాకుండా కర్ఫ్యూ వాతావరణం కొనసాగుతన్న పరిస్థితుల్లో జూటు కార్మికవర్గం మిల్లుల వారిగా రోడ్డెక్కారు. ఆయా మిల్లులలో కార్మిక సంఘాలన్ని చివరికంట ఐక్యంగా ఉద్యమానికి నాయకత్వం వహించారు. ఇది కూడా ఒక విశేషమే. జూటు కార్మిక రంగంలో గతంలో అనేక సార్లు ఐక్య ఉద్యమాలు జరిగాయి. అయినా వాటిలో ఎన్నో కొరతలు ఉండేవి. గతంతో పోల్చితే ఈసారి ఐక్య కార్యాచరణ సాపేక్షికంగా చాలా మెరుగ్గా ఉంది.

బహిరంగంగా యాజమాన్య బంటుగా దశాబ్దాలుగా నెల్లిమర్లలో ఉన్న తొత్తు శ్రామిక సంఘం మినహా రాష్ట్రంలోని మిగిలిన అన్ని మిల్లుల సంఘాలు ఈ ఉద్యమంలో భుజం భుజం కలిపి నడిచాయి. ఇది కార్మికులకు గొప్ప స్ఫూర్తిని ఇచ్చింది.

ఆ స్ఫూర్తితోనే లాక్‌డౌన్ కాలానికి జీతాలు ఇవ్వాలని ఓవైపు ప్రభుత్వాన్ని, మరోవైపు జూట్ యజమానులను నిలదీస్తూ కార్మికవర్గం ఐక్యంగా, సమరశీలంగా పోరాడింది. లాక్‌డౌన్ కాలానికి జీతాలు ఇవ్వాలని తానే ఇచ్చిన జీఓలను ప్రభుత్వం అమలు చేయలేదు. ప్రభుత్వం, సంబంధిత అధికారులు లేబర్, రెవిన్యూ, పోలీసు యంత్రంగం మొత్తం యజమానుల పక్షంగా నిలిచింది.

యాజమాన్యాలు అనేక కుట్రలకు, కుతంత్రాలకు పాల్పడ్డారు. ఒక ప్రక్క పని చేయని లాక్‌డౌన్ కాలపు జీతాలు ఇవ్వలేదు. మరోవైపు పై జీవోలపై స్టే ఇవ్వాలంటూ కోర్టులను ఆశ్రయించారు. ఇంకోవైపు మిగిలిన అన్ని జూట్ మిల్లులు జీతాల్ని చెల్లిస్తే, తాము కూడా చెల్లిస్తామని మడత పేచీలు పెట్టారు. ఇదే కుతర్కంతో ఏ మిల్లుకు ఆ మిల్లు యాజమాన్యం కార్మికులను మభ్యపరిచేందుకు పన్నాగం పన్నాయి. కుటిల ఎత్తుగడలు వేసాయి. ఒకటి రెండు చోట్ల కార్మికులను మాయ చేయగలిగిన స్థితి తప్ప స్థూలంగా ఆయా జూట్ యాజమాన్యాలు చిత్తుగా ఓటమి పొందాయని చెప్పొచ్చు.

కార్మిక సంఘాలు ఓపిగ్గా అలాంటి కార్మికులను చైతన్యం చేయడానికి కృషి చేసాయి. యాజమాన్య మాయ నుండి బయటపడ్డ కార్మికులు తిరిగి అదే యజమాన్యాల్ని సామూహికంగా నిలవేస్తూ ముట్టడించిన ఘటనలు కూడా సంభవించాయి. ఆయా మిల్లుల యజమానులు పోటీ కూలీలతో పనులు చేయించేందుకు ప్రయత్నించడం, పోలీసు యంత్రాగాన్ని ఉపయోగించడం, కార్మిక నాయకులను అరెస్టులు చేయించడం, కార్మికులను భయభ్రాంతులకు గురిచేయడం వంటి ప్రయోగాలు జరిగాయి. అయినా స్థూలంగా కార్మిక వర్గం చెక్కుచెదరకుండా నిలబడింది. పని చేయని పదిహేను, ఇరవై రోజుల జీతం కోసం, పని చేసుకునే రోజుల జీతం పోగొట్టుకుంటారా అంటూ ఆర్థిక వాదాలతో కార్మికులను బలహీనపర్చే ప్రయత్నాలూ చేశారు. అందరికి వస్తే మనకి వస్తుందనీ, మనం పనిచేసుకుందామనే తప్పుడు సంకేతాలు తమ బ్రోకర్ల ద్వారా యజమానులు ప్రచారం చేయించారు. వీటన్నింటిటిని కార్మిక వర్గం తిప్పికొట్టింది. మిల్లులను ముట్టడించడం, పెద్ద ఎత్తున ప్రభుత్వ కార్యాలయాల ముందు ధర్నాలు చేశారు. అప్పటివరకు కోర్టులో వ్యవహారం ఉన్నందున తాము జోక్యం చేసుకోలేమని తప్పించుకు తిరిగిన లేబర్ అధికారులు తుదకు కార్మికుల సామూహిక ప్రతిఘటనతో దిగిరాక తప్పలేదు. ఏ మిల్లుకు ఆ మిల్లు ఒప్పందాలు జరిగాయి.

రెండు నెలల జూటు కార్మికుల పోరాటం అంతిమంగా విజయం సాధించింది. ఆర్థికంగా ఎంత లబ్ది పొందారనే ఆర్థికవాద దృక్పథంతో లెక్కించే కంటే, ప్రభుత్వాల వైఖరిని రాజకీయంగా ఎండగట్టిన తీరు ఎంతో ప్రాముఖ్యత గలది. జీతాల కంటే, దాన్ని ఒక హక్కుగా భావించి, ఐక్యంగా నిలబడి పోరాడిన చైతన్యం గుర్తింప దగినది. ఇలాంటి చైతన్యాన్ని నిలబెట్టేందుకు, పెంచేందుకు మరింతగా కృషి చేయాల్సిన భాధ్యతను ఈ పోరాటం కార్మికసంఘాలకు సూచిస్తున్నది. ఆదిశగా తన కృషిని, ఐక్య కార్యాచరణ కర్తవ్యాలను అన్నిరంగాల్లో కొనాసాగించుటకు ఇప్పూ ముందు వుంటుంది. ఈ సందర్భంగా రాష్ట్ర జూటు కార్మిక వర్గానికి ఇప్టూ జేజేలు తెలియజేస్తున్నది. భవిష్యత్తులో జూట్ పరిశ్రమ పరిరక్షణ వంటి ప్రధాన డిమాండ్లపై కూడా ఇదే ఐక్యతా స్ఫూర్తితో ఉద్యమించాల్సి ఉంది. అందుకు సిద్ధమవుదాం.

– కె.పోలారి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, IFTU, AP

## డాక్టర్ సుధాకర్‌పై సాగించిన పోలీసుల భౌతిక దాడిని, ప్రభుత్వ అమానుష చర్యలను ఖండించండి!

విశాఖ జిల్లా సర్పీపట్నం ఏరియా ఆసుపత్రిలో దాదాపు 8 ఏళ్ళుగా మత్తు డాక్టర్ (ఎనీస్తిషియన్)గా పనిచేస్తూ, కరోనా కోవిడ్-19 వైద్య నిర్వహణలో పిపిఇ కిట్ల పాత్రను, వాటి కొరతను వెల్లడించి, అవి కావాలని కోరినందుకు డాక్టర్ సుధాకర్‌ని జగన్ ప్రభుత్వం అత్యంత దుర్మార్గంగా విధుల నుండి సస్పెండ్ చేసింది. అంతటితో ఆగకుండా క్రిమినల్ కేసులు కూడా డాక్టర్‌పై బనాయించి భయభ్రాంతులకు గురిచేసారు. అన్ని రకాలుగా వేధింపులకు గురిచేసారు. చాలా హడావుడిగా డాక్టర్‌తో ఒక కమిటీ వేసి ఆయనపై క్రమశిక్షణ చర్య తీసుకున్నారు. తనతో పాటు పనిచేసిన డాక్టర్లు కూడా ప్రభుత్వానికి పూర్తిగా వత్తాసు పలకడంతో, డాక్టర్ల సంఘాలు కూడా మద్దతుగా నిలవకపోవడంతో ఆయన తీవ్రమైన క్షోభకు గురయ్యారు.

ఈ నేపథ్యంలో డాక్టర్ సుధాకర్ తనకు జరుగుతున్న అన్యాయాన్ని భరించలేక లోకానికి వెల్లడి చేయటానికి ఒంటరిగా అర్ధనగ్న ప్రదర్శన చేసాడు. పోలీసులు ఒంటరిగా ఉన్న మనిషి చేతులు వెనక్కి విరిచి కట్టి, లాఠీలతో కొట్టారు. ఇదంతా పూర్తిగా జగన్ ప్రభుత్వం యొక్క నియంతృత్వ ధోరణిని రుజువు చేస్తున్నది. డాక్టర్ వృత్తిపై, దళితులపై మొత్తంగా సభ్య సమాజంపై హేయమైన దాడిగా దీనిని పరిగణించాలి. ప్రభుత్వం బేషరతుగా ఆయనకి క్షమాపణ చెప్పి, ఆయనపై బనాయించిన కేసులు ఎత్తివేయాలి. వెంటనే విధుల్లోకి తీసుకోవాలి. ఆయనపై భౌతికదాడి చేసి అవమానపర్చిన పోలీసులను సెస్పెండ్ చేసి, సమగ్ర విచారణ జరపాలని డిమాండ్ చేస్తున్నాం.

తే16-05-2020. **సి.పిఐ (ఎం.ఎల్) న్యూడెమోక్రసీ - ఆం.ప్ర. రాష్ట్ర కమిటీ**

# రాష్ట్రంలో మద్యం అమ్మకాలను, తయారీని సంపూర్ణంగా రద్దుచేయాలని ప్రజా సంఘాల నిరశనాందోళనలు

**లాక్‌డౌన్ కాలంలో మద్యం దుఖానాలు లేకపోవడంతో ఎన్నో కుటుంబాలు ఆర్థిక ఇబ్బందులు ఉన్నా, సుఖ సంతోషాలతో ఉండగలిగారు. కానీ ఆ సంతోషాన్ని బ్రాందీ షాపులు ఓపెన్ చేసి జగన్ ప్రభుత్వం నాశనం చేసింది.** మద్యం అమ్మకాలను తిరిగి ప్రారంభించింది. కోవిడ్ నిబంధనలను తుంగలోత్రొక్కి ప్రజల ప్రాణాలకు హాని కలిగించేలా మద్యం షాపులను తెరిచి పోలీసులను కాపలాపెట్టిమరీ అమ్మకం సాగిస్తున్నది. **రాష్ట్రానికి ఆదాయం మద్యం అమ్మకాలే అని భావించడం సిగ్గుచేటు.** లాక్‌డౌన్‌లో దాదాపు రెండు నెలలపాటు మద్యం అమ్మకాలు నిలిపివేయడంతో చాలా మంది మద్యం లేకపోయినా జీవించగలిగి ఈ దురలవాటును మానుకోవడానికి అవకాశం లభించిందని, క్రమంగా తమ భర్తలు త్రాగుడు వ్యసనాన్ని వదిలివేస్తారని ఎంతోమంది గృహిణులు ఆశపడ్డారు. కానీ వీరి ఆశలను అడియాశలు చేస్తూ తిరిగి ప్రభుత్వం మద్యం షాపులు తెరిచింది. మద్యం షాపుల వద్ద కోవిడ్ నిబంధనలు పాటించకపోవడంతో వ్యసనపరులు కరోనా బారినపడే ప్రమాదం ఏర్పడింది. కానీ దీన్ని పాలకులు ఏమాత్రం ఖాతరు చేయడం లేదు.

మద్యం అమ్మకాలు, తయారీని సంపూర్ణంగా రద్దుచేయాలని డిమాండ్ చేస్తూ రాష్ట్రంలోని వివిధ మహిళా, ప్రజా సంఘాలు నిరశన ప్రదర్శనలకు పిలుపునిచ్చాయి. ఈ పిలుపులో భాగంగా రాష్ట్రంలో పలు ప్రాంతాల్లో నిరశన కార్యక్రమాలు జరిగాయి.

– పశ్చిమ గోదావరి జిల్లాలో ఉర్రెంక, చింతపల్లి, దొండపూడి, గిన్నేపల్లి, కన్నాపురం, నాగన్నగూడెం, రామనర్సాపురం, ఉప్పరిల్ల గ్రామాలలో పీ.ఓ.డబ్ల్యూ, ఏ.ఐ.కె.ఎం.ఎస్‌ల ఆధ్వర్యంలో మహిళలు, యువకులు పెద్దఎత్తున పాల్గొని నిరశన కార్యక్రమాలు నిర్వహించారు.

– విశాఖపట్నంలోని అంబేద్కర్‌నగర్ కాలనీ, జ్ఞానాపురం జెఎన్‌ఎన్‌యుఆర్‌ఎం కాలనీలలో మహిళలు పీ.ఓ.డబ్ల్యూ, ఎం.ఎన్.ఎస్.ఎస్‌ల ఆధ్వర్యంలో ప్లేకార్డులు పట్టి నిరశన ప్రదర్శనలు చేసారు.

ఇంకా రాష్ట్రంలో ఇతర ప్రాంతాల్లో నిరశన ప్రదర్శనలు జరిగాయి.



విశాఖ (అంబేద్కర్ కాలనీ)



విశాఖ (జ్ఞానాపురం)



విజయవాడ



ప॥గో॥జిల్లా–నాగనర్సాపురం,



ఉప్పరిల్ల,



గిన్నేపురం,



ఉర్రెంక

## విశాఖలో ఎల్.జీ పాలిమర్స్‌ను తక్షణం ఎత్తివేయాలని వివిధ ప్రాంతాలలో సాగిన ప్రజాందోళన – ఫోటోలు



విశాఖ (పెందుర్తి)



విశాఖ (అంబేద్కర్‌నగర్ కాలనీ)



విశాఖ (జ్ఞానాపురం)



విశాఖ (మాధవధార)



విశాఖ (వేపగుంట)



ప॥గో॥జిల్లా (దొండపూడి)



ప॥గో॥జిల్లా జంగారెడ్డిగూడెం

### ఆటో కార్మికుల సమస్యలు పరిష్కరిస్తానని రవాణా శాఖా మంత్రి పేర్ని నానీ గారు హామీ

లాక్‌డౌన్ కాలంలో ఆటో కార్మికులపై కట్టిన కేసులను, వేసిన పెనాల్టీలను రద్దుచేయాలని తే.30-05-2020న విజయవాడలోని ప్రగతిశీల ఆటో కార్మిక సంఘం (ఇఫ్టూ) ఆధ్వర్యంలో ప్రతినిధులు బందరు వెళ్లి రవాణా శాఖామాత్యులు శ్రీ పేర్ని నానిగారిని కలిసి వినతిపత్రం ఇచ్చారు. కేసులను ఎత్తి వేయించడంతో పాటు ఎలాంటి పెనాల్టీలు లేకుండా చేసేందుకు ముఖ్యమంత్రి గారితో మాట్లాడి పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. కార్మికులు విన్నవించిన ఇతర సమస్యల పరిష్కారానికి కూడా కృషి చేస్తానని మంత్రి హామీ ఇచ్చారు. మంత్రిగారిని కలిసిన IFTU బృందంలో యూనియన్ అధ్యక్షుడు దాది శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి సిహెచ్,పెద్దిరాజు నాయకులు ముని శంకర్, ఏ.కామేశ్వరరావు, డి.శ్రీధరబాబు, ఎమ్.చెంగళ్రావు, కె.నాగేంద్ర తదితరులు వున్నారు.

# కార్పొరేట్ కంపెనీల ధనదాహం, రాజకీయ నాయకత్వాల దాసోహం, ప్రభుత్వాధికారుల అవినీతి కలిసి సృష్టించిన పెను జీవన, పర్యావరణ విధ్వంసమే విశాఖ ఎల్.జి పాలిమర్స్ ఘటన

గ్రేటర్ విశాఖనగరం పరిధిలోని గోపాలపట్నం ప్రాంతంలో ఆర్.ఆర్.వెంకటాపురం గ్రామానికి చేరువలో ఎల్‌జి పాలిమర్స్ కంపెనీ ఉంది. ఇది అంతర్జాతీయ కార్పొరేట్ కంపెనీ. అందుకే ఇది సృష్టించే కార్పొరేట్ నేరాలు కూడా అంతార్జాతీయ స్థాయిలోనే సంచనలం కలిగించాయి. ప్లాస్టిక్ ఉత్పత్తులను, వాటికి అవసరమైన బల్క్ ఉత్పత్తులను ఈ పరిశ్రమ తయారు చేస్తుంది. ప్లాస్టిక్ ప్రపంచాన్ని గడగడ లాడిస్తున్నది. ప్లాస్టిక్, సింథటిక్, పాలిథిన్ ఉత్పత్తులను, అమ్మకాన్ని, వాడకాన్ని నిషేధిస్తూ ప్రపంచ వ్యాపితంగా ప్రభుత్వాలన్నీ తీర్మానాలు చేస్తున్నాయి. భారతదేశం కూడా అందులో అగ్రగామిగా ఉంటానని ప్రకటించింది. అందుకే మన భారత ప్రధానమంత్రి గారు గాంధీ జయంతినాడు ప్లాస్టిక్, సింథటిక్, పాలిథిన్‌ల ఉత్పత్తిని, వాడకాన్ని నిషేధిస్తూ, వాటి ప్రమాదాన్ని తెలియజేస్తూ జాతి నుద్దేశించి ప్రసంగించారు. రాష్ట్ర ప్రభుత్వాలు, కేంద్రపాలిత ప్రాంతాలు, నగరపాలక సంస్థలు, మున్సిపాలిటీలు, పంచాయితీలు మొత్తంగా సకల పాలకమండళ్ళు ప్లాస్టిక్‌ని నిషేధిస్తూ తీర్మానాలు వివిధ రూపాలలో, వివిధ రకాలుగా చేసాయి.

అయినా భారత ప్రభుత్వం యొక్క కన్నుగప్పి, ఎపి ప్రభుత్వానికి, నగరపాలక సంస్థకు, జిల్లా అధికార యంత్రాంగానికి టోకరా వేసి అత్యంత ప్రమాదకరమైన విషతుల్య రసాయనంతో ఉత్పత్తిని ఎల్‌జి పాలిమర్స్ కంపెనీ ఎలా కొనసాగించగలిగింది? సమాధానం చాలా సూటిగా, సరళంగా, సులువుగా బయటపడింది.

ప్రపంచమంతా కార్పొరేట్ కంపెనీల కనుసన్నల్లో నడుస్తున్నది. మన ప్రధానమంత్రిగారు అధికారంలోకి వచ్చాక భారత ప్రజల పోరాటాల నుండి ప్రపంచ ప్రజల అనుభవాల నుండి రూపొందించుకున్న అనేక ప్రజా రక్షిత చట్టాలు అభివృద్ధికి ఆటంకంగా ఉన్నాయని ప్రకటించారు. అందుకే అన్ని కార్మిక చట్టాలను, పారిశ్రామిక చట్టాలను, పర్యావరణ చట్టాలను, భూసంబంధ చట్టాలను, కార్పొరేట్ నేరాల నియంత్రణ చట్టాలను వీలైనంత సడలించారు. తగిన బలముంటే పార్లమెంట్లు, అసెంబ్లీల ద్వారా ఈ పనిని సుగమనం చేసారు. లేనట్లయితే ఆర్డినెన్సులు, సర్క్యులర్‌ల ద్వారా ఈ పనిని సులువు చేసారు. విదేశీ, స్వదేశీ కార్పొరేట్ పెట్టుబడులు ఏ రంగంలోకైనా అపరిమితంగా, అప్రతిహతంగా ప్రవేశించేలా అవకాశం కల్పించారు. ఆ ఆఫీసు, ఈ ఆఫీసు అని అనుమతుల కోసం పలురకాల ఆఫీసులకు తిరిగే పనిలేకుండా హెూల్‌సేల్‌గా ఇమెయిల్ ద్వారా కంపెనీలు వారి వారి ఆఫీసుల్లో కూర్చొని దరఖాస్తు చేసుకుంటే వెంటనే పరిగెత్తి, పరిగెత్తి మెయిల్ ద్వారా అనుమతులు మంజూరు చేసే సులువయిన ' సింగిల్ విండో ' పద్దతి ఉనికిలోకి వచ్చింది.

దరఖాస్తుదారుడు అతని దరఖాస్తులో పేర్కొన్న వివరాలను ఏ ఒక్క ప్రభుత్వ విభాగం కానీ, అధికారిగానీ తనిఖీ చేయనవసరం లేదు. 3వ పార్టీ(థర్డ్ పార్టీ సర్టిఫికేషన్) ధృవీకరణతో సంబంధిత ప్రభుత్వ విభాగ అధికారి ఆన్‌లైన్ అనుమతి మంజూరు చేయాలి. దానిని పర్యవేక్షించే అధికారం కూడా నిరోధించబడింది, నియంత్రించబడింది. ఏదో కొద్దో గొప్పో అధికారం మిగిలి ఉంటే, అది అవినీతి ముందు తలవాల్చింది. వెరసి ఎల్‌జి పాలిమర్స్ కంపెనీ వదిలిన విష ఆవిరికి ఇప్పటికి 14 మంది ప్రాణాలు ఆవిరైపోయాయి. స్టైరీన్ విష ఆవిరిని పీల్చిన లక్షలాది మంది ప్రజలు క్యాన్సర్ లాంటి జబ్బుల బారినపడే ప్రమాదముందని వార్తలు వస్తూ వుంటే భయకంపితులవుతున్నారు.

ప్రమాద నేపథ్యంలో బాధ్యతగా వ్యవహరించాల్సిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నేరాన్ని కప్పిపుచ్చే వైఖరిని, తగ్గించి చూపే వైఖరిని చేపట్టాయి. ఎపి ప్రభుత్వం మరణించిన కుటుంబాల వారికి ఇంతకు ముందు దేశంలోగానీ, రాష్ట్రంలోగానీ ఏ ప్రభుత్వాలు ఇవ్వనంత ఎక్కువ పరిహారాన్ని చాలా త్వరితగతిన చెల్లించాననే పేరిట ఒక భయంకరమైన విపత్తుని చాలా చిన్నదిగా చూపించి కంపెనీని రక్షించడానికి పూనుకుంటున్నది. ఈ ప్రమాదానికి కారణం కంపెనీ యాజమాన్య నిర్లక్ష్యం, ప్రభుత్వ అధికారుల ఉదాసీనత బాహాటంగా సాధారణ పౌరులకు సైతం అర్ధమయ్యే రీతిలో వ్యక్తమైనప్పటికీ, ఏదో తెలియని రహస్యం దాగుందనే పేరిట భారీగా పోలీసు బలగాలను దించి, ప్రజల నోళ్ళు మూయించి కార్పొరేట్ నేరాన్ని కప్పిపుచ్చుటానికి అష్టకష్టాలు పడుతున్నది. బాధిత ప్రజలను అన్ని రకాలుగా మేమే ఆదుకుంటుంటే ప్రతిపక్షాలు ఎందుకు? మీడియా ఎందుకు? స్వతంత్ర విచారణలు ఎందుకు? ప్రజా సంఘాలు ఎందుకు? మంత్రులు రాత్రుళ్ళు నిద్ర నటించి ప్రజల మనోధైర్యం నింపుతుంటే కొరియా నుండి వచ్చిన కంపెనీ అధికారులకు రాచమర్యాదలు చేసి, నేర స్థలాన్ని సిఆర్‌పిసికి విరుద్ధంగా వారికి అప్పజెప్పి నేరాన్ని మాఫీ చేస్తూ ఉంటే మధ్యలో ఈ కోర్టుల జోక్యం ఏమిటని 151 సీట్ల అత్యధిక మెజారిటీతో అధికారంలోకి వచ్చిన వైసిపి ప్రభుత్వం అంటోంది. వారి ప్రభుత్వం చెప్పింది వినాలి. వారి పత్రిక రాసింది చదవాలి. అదే ప్రజాస్వామ్యం. కానీ ప్రజలు తమ నిరసన జ్వాలలతో వాస్తవాన్ని ప్రపంచం ముందుకు తెచ్చారు. మీడియా ద్వారా బహిర్గతమయిన వాస్తవాలు కోర్టుల్ని కదిలించాయి.

నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ (ఎన్‌జిటి) కోర్టు ప్రధాన కేంద్రం ఢిల్లీలో ఉంది. ఈ కోర్టు మీడియాలో వచ్చిన వార్తల ఆధారంగా సుమోటో (తనకుతానే స్వయంగా)గా కేసు నమోదు చేసింది. విశాఖలోని ఎల్‌జి పాలిమర్స్ కంపెనీలో 7వ తేదీ వేకువజామున 3.45 గంటలకు ప్రమాదకరమైన స్టైరీన్ ఆవిరి విడుదలై 11 మంది చనిపోయారని, వంద మందికి పైగా ఆసుపత్రి పాలయ్యారనీ, అందులో 25 మందికి సీరియస్‌గా ఉందనీ, వెయ్యిమందికి పైగా ప్రభావానికి గురయ్యారనీ, పర్యావరణానికి, నివాశిత ప్రాంతాలకు తీవ్రమైన నష్టం జరిగిందని వార్తలు వెలువడుతున్న నేపథ్యంలో తే.8-5-2020న సుమోటో కేసు నమోదు చేసింది. ప్రమాదకరమైన రసాయనాన్ని నిల్వ ఉంచడం, ఉత్పత్తిలో వినియోగించడం చేసే సందర్భాలలో విధిగా అనుసరించాల్సిన నిబంధనలను పాటించలేదని రిపోర్టులు వస్తున్న సందర్భంలో, కంపెనీ 1989 రూల్స్‌ని పాటించలేదని వెల్లడయిన పరిస్థితిలో, వాటిని పర్యవేక్షించాల్సిన ప్రభుత్వం యంత్రాంగం, అధికారులు కూడా విఫలమయ్యారని అర్ధమయిన స్థితిలో ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలికి జిల్లా కలెక్టర్ మరియు మెజిస్ట్రేట్‌కి, కేంద్ర కాలుష్య నియంత్రణా మండలికి, కేంద్ర అటవీ, పర్యావరణ, వాతావరణ మార్పుల శాఖకు, ఎల్‌జి పాలిమర్స్ కంపెనీకి నోటీసులు జారీ చేసింది. హైకోర్టు రిటైర్టు జడ్జి జస్టిస్ బి.శేషశయనారెడ్డి అధ్యక్షతన ఆరుగురి సభ్యులతో కమిటీని వేసి క్రింద పేర్కొన్న అంశాల మీద క్షేత్రస్థాయి పరిశీలన జరిపి నివేదిక అందజేయమని గ్రీన్ ట్రిబ్యునల్ చెప్పింది.

ఎ) ఘటన జరిగిన క్రమాన్ని, బి) వైఫల్యానికి కారణమైన వ్యక్తులు, బాధ్యులైన అధికారులు, సి) మనుషులపైన, ఇతర జీవరాశులపైన ప్రమాదం కలిగించిన ప్రభావం, ప్రజారోగ్యపై ప్రభావం, పర్యావరణంపైన అందులో నీరు, భూమి, గాలిపై ప్రభావం, డి) బాధితులకు అందించిన పరిహారంపైన, పర్యావరణానికి, ఆస్థులకు కలిగించిన నష్టాన్ని పూడ్చుటానికి చేపట్టిన చర్యలపైన, ఇ) తిరిగి అలాంటి ప్రమాదం తలెత్తకుండా ఉండటానికి చేపట్టిన చర్యలపైన, ఎఫ్) దీనికి అనుబంధంగా తలెత్తిన ఇతర సమస్యలేమైనా వుంటే వాటిపైనా రిపోర్టు తయారుచేయాలని కోర్టు నిర్ణయించింది. అదేవిధంగా 50 కోట్ల రూ॥లు విశాఖ కలెక్టర్ వద్ద డిపాజిట్ చేయమని కంపెనీని ఆదేశించింది.

**నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ కోర్టు** సుమోటోగా కేసు నమోదు చేసి విచారణ చేపట్టడాన్ని ఎల్‌జి పాలిమర్స్ కంపెనీ యాజమాన్యం వ్యతిరేకిస్తూ సుప్రీంకోర్టులో స్టే ఉత్తర్వుల కొరకు కేసు వేసింది. ఆ కేసులో తన వాదనను ఎన్‌జిటి ముందే లేవనెత్తమని సుప్రీంకోర్టు కంపెనీకి తెలిపింది. తే.8-5-2020న ఎన్‌జీటి కోర్టు ఇచ్చిన నోటీస్‌కి తే.14-5-2020న కేంద్ర అటవీ, పర్యావరణ, వాతావరణ మార్పుల శాఖ జవాబిచ్చింది. అందులో 12 మంది చనిపోయినట్లు 4 వేల మంది ప్రభావానికి గురయినట్లు తెలిపింది. పర్యావరణ ప్రభావ అంచనా **(ఎన్విరానిమెంటల్ ఇంపాక్ట్ అసెస్‌మెంట్ - ఇఐఏ)** 2006 పరిధిలోకి ఎల్‌జి పాలిమర్స్ కంపెనీ వస్తుందని తెలిపింది. ఇది ఏ కేటగిరిలో ఉందని చెప్పింది. అయితే ఆ కంపెనీ ఉల్లంఘన కేటగిరీలో 2018లో రాష్ట్ర పర్యావరణ ప్రభావ అంచనా అధికారి (స్టేట్ ఎన్విరానిమెంటల్ ఇంపాక్ట్ అసెస్‌మెంట్ అధారిటీ - ఎస్‌ఇఐఏ)వద్ద దరఖాస్తు చేసినట్లు పేర్కొన్నారు. అయితే ఎస్‌ఇఐఏ నుండి కేంద్ర

( మిగతాది 12వ పేజీలో )

( 11వ పేజీ తరువాయి)

పర్యావరణ మంత్రిత్వశాఖకు ఆ దరఖాస్తు ఇంకా బదిలీ కాలేదని తెలిపింది. ఎల్‌జి పాలిమర్స్ కంపెనీ డిజాస్టర్స్ మేనేజ్‌మెంట్ రూల్స్ 1986 ప్రకారం రాష్ట్ర పర్యావరణ కాలుష్య నియంత్రణ మండలి (పిసిబి)కి దరఖాస్తు చేస్తే దానిని ఏర్పాటు చేసుకోవడానికి, దానిని నడపటానికి కూడా సమ్మతి తెలియజేస్తూ అనుమతిచ్చినట్లు తెలిపింది. 2012లో కంపెనీ తన ఉత్పత్తి సామర్థ్యాన్ని పెంచింది. కంపెనీ నడపడానికి, ప్రమాదరకరమైన వ్యర్థాల నిర్వహణకు తే.31-12-2025 వరకు అనుమతిచ్చినట్లు పేర్కొన్నారు. అది ఇప్పుడు అమలులో ఉన్నట్లు పేర్కొన్నారు. రాష్ట్ర పర్యావరణ ప్రభావ అంచనా అథారిటీ 2017లో ఇఐఎ కొరకు కేంద్ర పర్యావరణ శాఖకు క్లారిఫికేషన్ (నివృత్తి) కొరకు లేఖ రాసినట్లు పేర్కొన్నారు. కంపెనీ తన ఉల్లంఘనను తెలియపరుస్తూ తే.14-03-2017న కేంద్ర పర్యావరణశాఖ ఎన్విరాన్‌మెంటల్ క్లియరెన్స్ (పర్యావరణ అనుమతి) ఇసి కొరకు దరఖాస్తు చేసినట్లు తెలిపారు. లాక్‌డౌన్ కాలంలో జరిగే పరిణామాలను అర్థం చేసుకోవడంలో కంపెనీ విఫలమయిందని పేర్కొన్నారు.

ఫ్యాక్టరీస్ డిపార్ట్‌మెంట్ (కర్మాగారాలశాఖ) డైరెక్టరేట్ విచారణ నిర్వహించి తే.17-05-2020న ఎన్‌జిటీకి నివేదించింది. అందులో లాక్‌డౌన్ కాలంలో స్టైరీన్ మోనోమర్‌ని నిల్వ ఉంచినప్పుడు జరిగే మార్పులను యాజమాన్యం అర్థం చేసుకోవడంలో విఫలమైందని, స్టైరీన్ ట్యాంక్ లోపల గల పైభాగంలోని ఖాళీ ప్రదేశంలో జరిగే మార్పుల వల్ల పాలిమరైజేషన్ జరిగే అవకాశం ఉన్న ప్రాంతాల నుండీ శాంపిల్స్ తీసుకోకుండా, ట్యాంకు దిగువ భాగం నుండే శాంపిల్స్ తీసారని, పైభాగాన్ని అర్థం చేసుకోలేదనీ, ట్యాంక్‌లో ఏర్పడే ఆవిరి ఉష్ణోగ్రతను లెక్కించే విధానమేదీ లేదనీ, ట్యాంకులో టిబిసి అనే రసాయనాన్ని కలపడానికి ట్యాంకు ఉష్ణోగ్రతను తక్కువ స్థాయిలో ఉంచే పద్ధతిలో ఆక్సిజన్ కలపడంగానీ, ఇతర ట్యాంకులతో అనుసంధానం చేయడంగానీ చేయలేదనీ, నైట్రోజెన్‌ని కలిపి నడపడంగానీ చేయలేదనీ, ప్రమాదం జరిగే సమయానికి ఉత్పత్తి కార్యకలాపాలు లేవు కాబట్టి, ఏ రకమైన విడుదలలూ లేవనీ చెప్పింది. ఎల్‌జి పాలిమర్స్‌కి ఇచ్చిన అనుమతిని రద్దుచేసి, ఉత్పత్తిని నిలుపుదల చేయమని తే.7-5-2020న ఉత్తర్వు ఇచ్చినట్లు పేర్కొంది.

కంపెనీకి అవకాశం ఇచ్చినప్పటికీ ప్రమాదానికి గల కారణాలను తనవైపు నుంచి నిర్ధారించినది ఏమిటనే విషయాన్ని ఎన్‌జిటి కోర్టుకు తెలియపరచలేదు. కేంద్ర పర్యావరణ మంత్రిత్వశాఖ, కర్మాగారాలశాఖ, ఎపి కాలుష్య నియంత్రణ మండలి ఇచ్చిన నివేదికలపై కూడా కంపెనీ స్పందించలేదు. ఎన్‌జిటి కోర్టులో కంపెనీ లాయరు సబంధిత రికార్డులు అందుబాటులో లేనందున తమ వాదన వినిపించలేకపోయామని చెప్పడం వాస్తవ విరుద్ధమైనదని ఎన్‌జిటి కోర్టు వ్యాఖ్యానించింది.

పై రిపోర్టుల మీద (ఎన్‌జిటి నియమించిన ఆరుగురు సభ్యుల బృందం ఇచ్చిన నివేదిక మీద) ఆధారపడి ఎన్‌జిటి కోర్టు వాదనలను క్రోడీకరించి విచారించింది. అందులో కంపెనీ యాజమాన్యం లేవనెత్తిన అంశం ఎన్‌జిటి కోర్టుకి సుమోటోగా కేసు నమోదు చేసే అధికారపరిధి లేదన్న వాదనను సోదాహరణంగా వివరించి, కంపెనీ వాదనను తిరస్కరించింది. పర్యావరణ నష్టానికి గురయిన బాధితులకు సహాయపడటానికి, కోల్పోయిన ఆస్థి నష్టాన్ని పూరించే చర్యలను చేపట్టడానికి, పర్యావరణాన్ని పునరుద్ధరించటానికి ఎన్‌జిటికి అధికారాలివ్వడం జరిగిందనీ తెలిపింది. వాటిని అమలు చేయటానికి విస్తృతమైన అధికారాలున్నాయని చెప్పింది. అది సుమోటోగా కేసులు నడపవచ్చునీ, జీవించే హక్కుకి, పర్యావరణానికి, ఆస్థులకు, ప్రజారోగ్యానికి తీవ్రమైన నష్టం వాటిల్లుతున్నప్పుడు ఎన్‌జిటి చేతులు కట్టుకొని కూర్చోవాల్సిన పనిలేదని, మరీ ముఖ్యంగా బాధితులు పేదవారు/వికలాంగులు/ఆర్థికంగా, సామాజికంగా వెనుకబడినవారయినప్పుడు వారు కోర్టుని ఆశ్రయించలేదనే కారణంతో ఆగనక్కరలేదని కోర్టు స్పష్టం చేసింది. ఈ వైఖరిని నిర్ధారించడానికి ఎన్‌జిటి చట్టం 2010ని, అనేక కోర్టు తీర్పులను ఉదహరించింది. అనేక విభాగాల వద్ద తన వాదన చెప్పుకోవాల్సి రావటం తనకు ఇబ్బందిగా ఉంటుందని కంపెనీ చేస్తున్న వాదన అసంబద్ధమైనదనీ, జీవిచే హక్కుని, ప్రజారోగ్యాన్ని, పర్యావరణాన్ని దెబ్బతీయటానికి పూర్తి బాధ్యురాలైన కంపెనీ అలాంటి వాదనలు చేయటం సరికాదనీ ఎన్‌జిటి తేల్చిచెప్పింది.

రికార్డు పూర్వకంగా ఉన్న విషయాల్లోని వాస్తవికతను ఆధారంగా చేసుకొని కొన్ని నిర్ధారణలు ఎన్‌జిటి చేసింది. ఎల్‌జి పాలిమర్స్ కంపెనీ యాజమాన్య నిర్లక్ష్యం కారణంగా జరిగిన పర్యావరణ నష్టానికి, ఆ కారణంగా జరిగిన ప్రాణ నష్టానికి, ప్రజారోగ్యం దెబ్బతినడానికి యాజమాన్యానిదే పూర్తి బాధ్యత అని నిర్ధారించింది. కేంద్ర పర్యావరణ మంత్రిత్వశాఖ మరియు రాష్ట్ర కాలుష్యనియంత్రణ మండలి రెండూ కూడా కంపెనీకి తగిన పర్యావరణ అనుమతి లేదని నిస్సంకోచంగా ప్రకటించిన విషయాన్ని, ఎన్‌జిటి నియమించిన జాయింట్ కమిటీ కూడా నిర్ధారించింది. స్టైరీన్ మానోమెర్‌ని పాలిమర్‌గా మారకుండా నిలువరించే టెర్షియర్ బ్యుటైల్ కేతేకాల్ కంపెనీ వద్ద తగినంత లేదు. ఆవిరిలో ఉండాల్సిన ఆక్సిజన్ శాతాన్ని తగిన పాళ్ళలో నిలబెట్టే వ్యవస్థ ఏదీలేదు. దానితో 6 శాతానికంటే దిగువకు ఆక్సిజన్ పడిపోయింది. స్టైరీన్ ట్యాంక్‌లోని పైభాగంలో ఏర్పడే ఉష్ణోగ్రతలను పర్యవేక్షించే వ్యవస్థలు లేవు. ఈ ప్రమాదం జరిగడానికి 24 గంటలు ముందు నుండి శీతలీకరణ చేసే వ్యవస్థ పనిచేయలేదు. కర్మాగారానికి ఇన్‌చార్జ్‌గా ఉన్న వ్యక్తి యొక్క, నిల్వ ఉంచిన ట్యాంకులను నిర్వహించాల్సిన వ్యక్తుల యొక్క తప్పిదం, వైఫల్యం, బాధ్యతారాహిత్యం ప్రాథమికంగా మొత్తంగా పైన పేర్కొన్న కారణాలన్నీ ఆవిరి లీక్‌కి కారణమయ్యాయని ట్రిబ్యునల్ నిర్ధారించింది. నిల్వ ఉంచిన ట్యాంకును సరిగ్గా నిర్వహించని కారణంగానే స్టైరీన్ దానికదే పాలిమరైజ్ అయ్యి బయటకు వచ్చిందని నిర్ధారించింది.

ఎల్‌జి పాలిమర్స్ ఇండియా కంపెనీగానీ, దాని ప్రధాన యజమాని అయిన ఎల్‌జి కెమ్, కొరియాకి గానీ నిండుగా వున్న చాలా కాలం ఎటూ కదలకుండా నిల్వగా ఉన్న స్టైరీన్ ట్యాంకులను నిర్వహించే అనుభవం లేదనీ, పాత ట్యాంకును వినియోగించటం వల్ల కూడా సమస్య వచ్చిందని నిర్ధారణ చేసింది. ఈ వైఫల్యాలకు కంపెనీ మేనేజింగ్ డైరెక్టర్, ధృవీకరణ అధికారి, సేఫ్టీ డిపార్ట్‌మెంట్, ప్రొడక్షన్ డిపార్ట్‌మెంట్ వాళ్ళు కారకులై బాధ్యత వహించాల్సి ఉంటుందని నిర్ధారణ చేసింది. క్రమానుగతంగా తనిఖీలు నిర్వహించి సేఫ్టీ సర్టిఫికేట్‌లు ఎప్పటికప్పుడు ఇవ్వాల్సిన పరిశ్రమల, కర్మాగారాల, బాయిలర్స్ శాఖలది కూడా ప్రాథమిక బాధ్యత అవుతుందని ట్రిబ్యునల్ చెప్పింది.

మానవాళికి, మానవేతర జీవుల జీవించే హక్కులకు, ప్రజారోగ్యానికి, పర్యావరణానికి అంటే నీరు, భూమి, గాలులకు జరిగిన నష్టాన్ని అంచనా కట్టాలని చెప్పింది. బాధితులకు పరిహారం, ఆస్థులకు జరిగిన నష్టం, పర్యావరణ నష్టం అన్నీ లెక్కకట్టాలని చెప్పింది. ఇలాంటి ప్రమాదాలను నిరోధించడానికి 22 పాయింట్లతో కూడిన నివారణా చర్యలను ఎన్‌జిటి ప్రతిపాదించింది. అదేవిధంగా భూగర్భ జలాలను, ఉపరితల జలాలను, మట్టిని రాబోయే 10-12 నెలలపాటు పరీక్షించి దీర్ఘకాలంలో స్టైరీన్ మోతాదుని అధ్యయనం చేయాలనీ, ఆవిరిమేఘాలు కదలికను అధ్యయనం చేయడం, పర్యావరణంలో స్టైరీన్ మోతాదుని అంచనావేయడం, కాలుష్యం బారినపడిన మట్టిని, నీటిని శుద్ధిచేయడం, ప్రమాదం సంభవిస్తే జరిగే రిస్క్‌ని అంచనావేయడం, ప్రమాదాలు జరిగితే స్వల్పకాలంలో – దీర్ఘకాలంలో కలిగే ప్రభావాలను అంచనా వేయడం, నీళ్ళలో విషతుల్య మోతాదుని గుర్తించే పరీక్షలు నిర్వహించడం చేయాలని చెప్పింది.

కంపెనీ ఎలాంటి పర్యావరణ అనుమతి లేకుండానే ఉత్పత్తి కార్యకలాపాలు నిర్వహించిందనీ, ఎపి కాలుష్య నియంత్రణ మండలి కంపెనీకి పర్యావరణ అనుమతి లేదనే చట్టపరమైన అంశాన్ని గుర్తించకుండానే ఎల్‌జి పాలిమర్స్ కంపెనీకి చట్టాన్ని ఉల్లంఘించి సమ్మతిని తెలిపింది.

తప్పులు చేసిన అధికారులను, ప్రభుత్వాన్ని బాధ్యులను చేయడం ద్వారా న్యాయం చేయాలి. ఇప్పుడు ఎల్‌జి పాలిమర్స్ కలెక్టర్ వద్ద డిపాజిట్ చేసిన మొత్తాన్ని పరిహార చెల్లింపుల కోసం వినియోగించాలి. దీనిని మొత్తం పరిహారంలో కొంత భాగంగానే పరిగణించాలి. చివరగా పర్యవేక్షక యంత్రాంగాన్ని బలోపేతం చేయాలనీ, చట్టాలను సక్రమంగా వర్తింపజేయడానికి హామీపడే విధంగా ఉండాలనీ భద్రతా ప్రమాణాలను, వాటి పద్ధతులను పాటించడానికి తగిన నిబంధనలు రూపొందించాలనీ, భవిష్యత్తులో ఇలాంటి ప్రమాదాలు జరగకుండా నిబంధనలు ఏర్పరుచుకోవాలనీ, వైఫల్యాలు జరుగకుండా ప్రభుత్వం హామీ పడాలనీ ఎన్‌జిటి అభిప్రాయపడింది.

( మిగతాది 14వ పేజీలో )

# రాయలసీమకు నీరు - పోతిరెడ్డిపాడు విస్తృతికి జి.ఓ.ఆర్.టి 203

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఇరిగేషన్‌శాఖ ద్వారా పోతిరెడ్డిపాడు ప్రాజెక్టు నుండి వరదకాలంలో రోజుకు 6 నుండి 7 టి.ఎం.సి.ఎఫ్ నీటిని డ్రా చేసుకోవడానికి జి.ఓ.ఆర్.టి 203ని విడుదల చేసింది. ఇందులో విషయాలపై తెలంగాణా వారు అభ్యంతరం పెట్టడం ద్వారా వివాదమైంది. అయితే ఈ సమయం - సందర్భం గురించి, సమస్య - పరిష్కారం గురించి పరిశీలిచాలి.

**జి.ఓ ఇచ్చిన సందర్భం - అందులోని విషయాలు :** రాయలసీమకు నీరు - అందులోనూ నికర జలాలు ఇవ్వాలి అనేవారు కూడా ఈ జి.ఓని వివాదం చేసారు. తెలంగాణాకి నష్టం జరుగుతుంది. రాయలసీమ, ఆంధ్రా వారి భారీ జలదోపిడీకి ఆస్కారం ఇస్తుంది అని కామెంట్లు చేస్తూన్నారు. కమ్యూనిస్టు విప్లవకారుల వేదికలు జీ.ఓని ఉపసంహరించుకోవాలని, తదుపరి నిలుపుదల చేసే చర్యల ద్వారా పరిష్కారం చేసుకోవాలని, రెండు రాష్ట్రాల మధ్య సామరస్య వాతావరణం కొనసాగాలని వాదనలు చేసారు. మరొకవైపు రాయలసీమలోని జలసాధన, ఇతర ప్రజా సంఘాల వేదికలు జీ.ఓ 203ని అమలుచేయాలని, ఉభయ రాష్ట్రాల మధ్య చర్చల ద్వారా ఇరువైపుల వున్న కరువు ప్రాంతాలకు న్యాయం జరగాలని కోరారు. ఇరువైపుల ప్రజల మధ్య వివాద వాతావరణం ఏమీలేదు. చర్చల ద్వారా పరిష్కారం కావాలనే అభిప్రాయం వున్నది. జీ.ఓ 203ని ఆపాలని తెలంగాణావారు, కొనసాగించాలని రాయలసీమ వారు డిమాండ్ చేస్తుండటం వల్ల విభేదం తలెత్తింది. దీనిని ఆలోచించాలి.

కరోనా లాక్‌డౌన్ పిరియడ్ పూర్తిచేసారు. అన్‌లాక్ పిరియడ్ జూన్ 8 నుండి ప్రారంభం అవుతుంది. ఆగిపోయిన అనేక కార్యక్రమాలు ప్రారంభం అవుతున్నాయి. ఆంధ్రప్రదేశ్‌లో జగన్ ప్రభుత్వం గ్రామ పంచాయితీ ఎన్నికలు నిర్వహించే అంచనాతో ఉంది. అందుకు అణుగుణమైన ప్రజానుకూలతను తెచ్చుకోవాలి. ఈ జీ.ఓతో ఆ మేరకు రాయలసీమ ప్రాంతంలో అనుకూల వాతావరణం వచ్చినట్లుగా వుంది. మనకు వివిధ ఎన్నికలలో పాలకులలు చేస్తున్న వాగ్దానాలు, పథక రచనలు చేస్తున్న చరిత్ర మనకి తెలియనిది కాదు. ప్రజల కోసం సమస్యల పరిష్కారం చేయడం కంటే పాలకులు దాన్ని వారి అధికారం సమస్యకు వాడుకోవడమే ఎక్కువ. పథకాల పేర నిధులు కేటాయించి దండుకోవడం, అనేకసార్లు అధికారం పొందడానికి సమస్యల పరిష్కారాన్ని విపరీతంగా జాప్యం చేయడమనేది ఒక చారిత్రక వాస్తవం ఉంది.

**జీ.ఓ 203లో ఏమి ఉన్నది :** ఈ జి.ఓ.లో పేర్కొన్న అంశాలు క్లుప్తంగా ఇవి. కర్నూలు సి.ఇ (పి) నుండి రాయలసీమలో కొనసాగుతున్న ప్రాజెక్టుల లైనింగ్ కాల్వల వెడల్పు. శ్రీశైలం నుండి ఇన్‌టెక్ 4 కి.మీ. కాల్వ. రోజుకి 3 టి.ఎం.సి.ఎఫ్ డ్రా చేయుటకు లిఫ్టు పంపుల ఏర్పాటు. పోతిరెడ్డిపాడు హెడ్ వద్ద 40000 ఘ.అడుగులు/సెండ్ నుండి 80000 ఘ.అడుగులు/సెండ్ నీరు వెళ్ళేవిధంగా ఎక్కువ గేట్లు ఏర్పాటు. అదేవిధంగా పోతిరెడ్డిపాడు హెడ్ నుండి బనకచర్ల క్రాస్ వరకు మరొకసారి కాల్వ వెడల్పు లైనింగ్. దిగువన కాల్వల వెడల్పు. రిజర్వాయర్ల సామర్థ్యం పెంచడానికి రూ॥ 7045.06 కోట్లతో తే.31-12-2019 నుండి తే.18-4-2020 వరకు రాష్ట్ర ఇరిగేషన్‌శాఖకు పరిపాలనా అనుమతులకు అంచనాలు పంపారు. దీనిపై రాష్ట్ర జలశాఖ (పి.3)వారు. మూడు రకాల పనుల కొరకు రూ॥ 6829.15 కోట్ల అంచనాకు అనుమతిని ఇస్తూ తే.5-5-2020న జీ.ఓ.ఆర్.టి 203ను విడుదల చేసారు. దీనిలో సంగమేశ్వరం నుండి ఎస్ఆర్ఎంసి పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ వరకు...

- అప్రోచ్ కాల్వ, లిఫ్టు పంపులు రోజుకి 3 టి.ఎం.సి.ఎఫ్ ఎత్తిపోయుడానికి ఏర్పాట్లకు రూ॥ 3,825 కోట్లు అవసరం
- పోతిరెడ్డిపాడు హెడ్‌గేట్లు పెంచడం బనకచర్ల క్రాస్ రెగ్యులేటర్ వరకు కాల్వ వెడల్పు లైనింగ్‌కి - రూ॥ 570.45 కోట్లు. ఎస్కేప్ చానల్స్ తదితరాలున్నాయి.

బనకచర్ల క్రాసు నుండి గాలేరునగరి కాల్వ టన్నర్ వెడల్పు. దిగువస్థాయి రిజర్వాయర్ల సామర్థ్యం పెంచడం తదితరాలకు రూ॥ 939.65 + 36.95 + 1457.10 + 2433.70 ల కోట్లు మొత్తంగా రూ॥ 6829.15 కోట్లు పనులకు నిర్దిష్ట ప్లానులు ప్రారంభించడానికి పరిపాలనా అనుమతులు ఇచ్చారు.

కృష్ణానది నుండి గ్రావిటీ ద్వారా రాయలసీమకు వరద లేదా మిగులు జలాలు కేటాయించినవి పొందాలన్నా పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ మాత్రమే అవకాశం ఇస్తుంది. అదికూడా శ్రీశైలం రిజర్వాయరులో 840 అడుగులకు నీరు చేరితే కాల్వకు నీరు అందుతుంది. కాని 854 అడుగుల వరకు నిత్యం నిల్వవుంటే తప్పా పోతిరెడ్డిపాడు ద్వారా కాల్వకు తగిన నీరు చేరదు. అంటే ఒకటి. కాల్వ లోతు సాధ్యంకాదు. రెండు. శ్రీశైలం రిజర్వాయరులో 840 - 854 అడుగులు నిల్వ వుండాలి. అలావుండనిస్తున్నారా అనేది ప్రశ్న.

డెడ్‌స్టోరేజ్ 800 అడుగులు అయితే 700-740 అడుగుల వరకు వివిధ కారణాల పేరిట నీరు డ్రా చేసుకొంటున్నారు. తిరిగి రిజర్వాయరు నిండటం నేడు మరింత ఇబ్బంది వుంది. ఎందుగంటే కృష్ణాపైన మహారాష్ట్ర రిజర్వాయర్లు కొయినా నుండి ఆలమట్టి (కర్నాటక) నారాయణపూర్ నిండిన తరువాత, మరోవైపు తుంగభద్ర నిండిన తరువాత క్రిందకి రావాలి. కావున వరదల సమయంలో తక్కువ కాలంలో ఎక్కువ నీరు పొందే మార్గం గ్రావిటీ ద్వారా పి.పి.హెచ్.ఆర్ (పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్) పాయింట్ మాత్రమే.

రెండు రాష్ట్రాల మధ్య జలవివాదాల పరిష్కారానికి మూడు నివేదికలున్నాయి. అవి అపెక్స్ కమిటీ, కృష్ణా జలవివాద బోర్డు, రాజ్యాంగం.

రాష్ట్ర విభజన సందర్భంగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కి వున్న నికర జలాల్లో 811లో ఆంధ్రప్రదేశ్‌కి 512, తెలంగాణాకు 299 టిఎంసిఎఫ్‌లు కేటాయించారు. కృష్ణా వాటరు రెండవ తీర్పు ప్రకారం నిత్యం నీటి కేటాయింపులకు ఒక బోర్డుని ఏర్పాటు చేసారు. విభజన చట్టం ప్రకారం జలవివాదం వస్తే అపెక్స్ కమిటీ వున్నది. కేంద్రం జోక్యం చేసుకోవడానికి రాజ్యాంగంలో 262 ఆర్టికల్ అవకాశం ఇస్తుంది. ఇవి అన్ని దాటి అధికంగా నీరు వాడుకొనే అవకాశం వున్నదా అనేది ప్రశ్న.

**జీ.ఓ.లు రాగానే శంఖుస్థాపనలు కాగానే పనులు అవుతున్నాయా? :** ఉమ్మడి రాష్ట్రంలో వివిధ ప్రభుత్వాలతో చిన్నపెద్ద అనేక ప్రాజెక్టులకు అనేకసార్లు ముఖ్యమంత్రులు శంఖుస్థాపనలు చేసారు. అలానే రాయలసీమకు శ్రీబాగు ఒప్పందం కాలం నుండి ఆశలు కలిగించడం, అమలుచేయకపోవడం జరుగుతోంది. సానుభూతి ఎక్కువ, సహకారం తుక్కువ. పోతిరెడ్డిపాడుకు శంఖుస్థాపన చేసింది ఎన్.టి.ఆర్ సి.ఎంగా వున్నప్పుడు కాదు. అంతకుముందే జరిగింది. ముఖ్యమంత్రి అంజయ్య, జలగం వెంగళరావులు శంఖుస్థాపనలకు పరిమితి కాగా, మద్రాసుకు మంచినీటి అవసరం కోసం ఇదే పాయింట్ నుండి తెలుగుగంగ ప్రారంభించి కొంత భాగం పూర్తిచేసి నీరు నడిపించింది నాటి ముఖ్యమంత్రి ఎన్.టి.ఆర్. అంతేకాదు రాయలసీమ ప్రాజెక్టులు మరికొన్ని ప్రారంభించారు. చంద్రబాబు 2004 ఎన్నికల ముందు 44 ప్రాజెక్టులకు శంఖుస్థాపనలు చేసారు. కానీ జనం విశ్వాసం కోల్పోయి రాజశేఖరరెడ్డికి అధికారం ఇచ్చారు. చంద్రబాబు ప్రజల ప్రతినిధిగా కంటే ప్రపంచబ్యాంకు సిఇఓగా చెప్పుకున్నాడు. అన్ని రంగాలలో ప్రపంచబ్యాంకు ఎజెండాని అమలుచేసాడు. చంద్రబాబు కాలంలో తెలంగాణాలో ఒక అనుభవం వున్నది. గోదావరి నుండి 14 లిఫ్టుల ద్వారా 50 టి.ఎం.సి.ఎఫ్‌ని నల్లగొండ కరువు ప్రాంతానికి భువనగిరి వరకు నీరు అందించే దేవాదుల లిఫ్టు ఇరిగేషన్ ప్రాజెక్టుకి స్థానిక సంస్థల ఎన్నికల సందర్భంగా 2002లో శంఖుస్థాపన చేసారు. నేటికి అది పూర్తికాలేదు. వైయస్సార్ అధికారంలోకి వచ్చిన తరువాత 63 ప్రాజెక్టులకు శంఖుస్థాపనలు చేసారు. అందులో 2 సం॥లలో పూర్తిచేసేవి. 5 సం॥లలో పూర్తిచేసేవి. 10 సం॥లు పైన కాలం పట్టేవి ఉన్నాయి. దానిపై నాడు మన పార్టీ అభిప్రాయం తెలిపాం. కరువు వెనుకబడిన ప్రాంతాలకు సాగు, త్రాగునీరు ఇవ్వాలని చిత్తశుద్ధి వుంటే నిధులు కేటాయించాలని నిర్దిష్టంగా ప్రకటించమని కోరాం. అది కూడా చాలా భాగం పూర్తికాలేదు.

చరిత్రలోకి వెళితే ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కంటే ముందు నుండి, ఉమ్మడి కమ్యూనిస్టు పార్టీ కాలం నుండి 1946లో సుందరయ్యగారు రాసిన విశాలాంధ్రలో ప్రజారాజ్యంలో పేజి 26, 27లో పేర్కొన్న ప్రాజెక్టులు ప్రతిపాదనకు పరిమితం అయినది. వాటిపై బలమైన ఉద్యమాలు చేసినది కనబడలేదు. ఆనాడే సంగమేశ్వరం ప్రాజెక్టు ప్రతిపాదన ద్వారానే రాయలసీమకు నీరు అందించాలని రాసారు. అలాగే నల్లగొండకు, ప్రకాశంకు నీరు అందాలంటే

( మిగతాది 18వ పేజీలో )

( 12వ పేజీ తరువాయి)

తే. 25-9-2019న కేంద్ర పర్యావరణ మంత్రిత్వశాఖ మరొక ధృవీకరణ పత్రాన్ని ఎన్‌జిటి వద్ద దఖలు పరుస్తూ, 2013-19 వరకు పర్యావరణ అనుమతిలిచ్చిన ప్రాజెక్టుల పర్యవేక్షణ ఇప్పుడున్న సిబ్బందితో ప్రయత్నిస్తే ఆ కంపెనీని తనిఖీ చేయడానికి నాలుగున్నర సంవత్సరాలు పడుతుందనీ, ఒకవేళ 50 శాతం సిబ్బందిని పెంచినట్లుయితే తనిఖీకి రెండున్నర సంవత్సరాలు పడుతుందని పర్యావరణశాఖ తెలిపింది. అందుకు ఖాళీగా ఉన్న అన్ని విభాగాల్లోని పోస్టులన్నీ భర్తీచేయాలి. యువవృత్తి నిపుణులను నియమించుకోవాలి. నూతన ప్రాంతీయ కేంద్రాలను ఏర్పరచాలి. కేంద్ర పర్యావరణశాఖ, రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండళ్ళను చురుకుగా పనిచేయించాలి. ఈ మంత్రిత్వశాఖలో పర్యవేక్షణా యంత్రాంగాన్ని ఏర్పరచాలి. మొత్తం తనిఖీలను నిర్వహించడానికి చట్టాలను అమలుచేయడానికి ఆన్‌లైన్‌ని కూడా వినియోగించాలి.

'బి' కేటగిరీలో ఉండే ప్రాజెక్టులు చట్టాలలో పేర్కొన్న పర్యావరణ అనుమతుల్లో పేర్కొన్న నిబంధనలను పాటిస్తున్నాయా? లేదా పరిశీలించే బాధ్యతలను రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలికి, రాష్ట్ర పర్యావరణ ప్రభావ అంచనా అధారిటికి అప్పజెప్పాలి. ఈ శాఖలలో ఇప్పటికే కేటాయించిన పోస్టులలో సిబ్బంది లేరు. వారిని ఎస్‌పిసిబిల మీద, ఎస్‌ఇఐఎఎలు రాష్ట్ర ప్రభుత్వాలు అధికార పరిధిని కలిగి ఉన్నాయి. పర్యావరణ అనుమతులను పర్యవేక్షించే విషయంలో అస్పష్టత నెలకొని ఉంది. అందువలన బి కేటగిరీ ప్రాజెక్టుల సంబంధిత కాలవ్యవధిలో పర్యవేక్షించడం కష్టంగా మారింది.

ఎస్‌ఇఐఎఎలు, ఎస్‌పిసిబిలు పూర్తి సమాచారం వున్నట్లయితే కాలవ్యవధిని నిర్ణయించుకుంటామంటున్నాయి. అందుకుగాను ఇంతకుముందే నిర్దేశించినట్లుగా పర్యవేక్షణకు 6 నెలల కార్యాచరణ ప్రణాళికను రూపొందించాలి. కాలవ్యవధిని తగ్గించాలి. తనిఖీలను పెంచాలి. పారదర్శకతను పాటించాలి. సమగ్ర పర్యావరణ నిబంధనలను పాటించే పద్దతులను తేవడం ద్వారా పర్యావరణాన్ని కాపాడుతూ మానవ వనరుల వినియోగ అవసరాన్ని తగ్గించాలి.

అందుకుగాను ఖాళీగా ఉన్న పోస్టులన్నీ భర్తీచేయాలి. అన్ని విభాగాల్లో కూడా పర్యవేక్షణను సమర్ధవంతంగా నిర్వహించడానికి అవసరానికి తగ్గట్లుగా అదనపు సిబ్బందిని నియమించాలి.

తే. 21-11-2019 గ్రీన్ ట్రిబ్యునల్ ఇచ్చిన ఉత్తర్వుల్లో పర్యావరణ అనుమతుల ఉల్లంఘన భారీస్థాయిలో జరుగుతున్నట్లు గుర్తించింది. బి కేటగిరీ ప్రాజక్టుల్లో హర్యానాలో హౌసింగ్ ప్రాజెక్టులు పర్యావరణ అనుమతులు ఉల్లంఘించబడ్డాయని నిర్ధారించింది. ఘనపదార్ధాల నిర్వహణ, మురుగు నిర్వహణ, భూగర్భ జలాలను చట్టవిరుద్ధంగా తోడెయ్యడం లాంటి చర్యలకు పాల్పలడుతున్నట్లు గుర్తించింది. అదేదో హర్యానా రాష్ట్రానికే ఇది పరిమితం కాలేదని మొత్తం తగినంత పర్యవేక్షణ లేనందున పర్యావరణ, సమ్మిళిత, నిలకడైన వృద్ధి అనే ముందు జాగ్రత్త చర్యలు ఆచరణ సాధ్యంకావడం లేదని తెలిపినట్లు ట్రిబ్యునల్ పేర్కొంది.

పర్యావరణ అనుమతులు పర్యవేక్షణ, అందులో పేర్కొన్న షరతుల అమలు చాలా బలహీనంగా ఉందనీ, వాటి మధ్య పెద్ద అగాధమే ఉందని ట్రిబ్యునల్ చెప్పింది. అందువలన పర్యావరణ అనుమతులు జారీ చేయడంలోని ప్రయోజనం నిరర్ధకమౌతుందని ప్రకటించింది. 2016లోనే కాగ్ నివేదిక ఈ బలహీనలను బయటపెట్టిందనీ, గ్రీన్ ట్రిబ్యునల్ తెలిపింది.

దేశవ్యాప్తంగా 351 నదీ జలాలు, 122 నగరాలు, 100 పారిశ్రామిక ప్రాంతాలలో పర్యావరణం తీవ్రస్థాయిలో దెబ్బతిన్నదనే సమాచారం పర్యవేక్షణా యంత్రాంగం ఎలా విఫలమైందో తెలుస్తుందని, జరుగుతున్న మరణాలు, వ్యాధుల గణాంకాలు గురించి ప్రత్యేకంగా చెప్పనక్కరలేదని ట్రిబ్యునల్ పేర్కొన్నది. కేంద్ర పర్యావరణ మంత్రిత్వశాఖ జారీచేసిన పర్యావరణ అనుమతుల అమలు తీరుగురించి, వాటిపై గణాంకాలు గురించి అడిగినప్పుడు, ఆ శాఖ తరపున హాజరైన కౌన్సిల్ అటువంటి సమాచారం తమ దగ్గర ఏమీలేదని చెప్పడం తమను షాక్‌కు గురిచేసిందని ట్రిబ్యునల్ అభిప్రాయపడింది. విధిగా సమాచారం సేకరించాలని, ఆ గణాంకాల మీద ఆధారపడి పర్యావరణ అనుమతుల అములతీరుని సమీక్షించి తగుచర్యలు తీసుకోవాలని ట్రిబ్యునల్ చెప్పింది.

నిలకకైన వృద్ధి, ముందు జాగ్రత్త చర్యలని దృష్టిలో ఉంచుకొని జారీచేసిన పర్యావరణ అనుమతుల సంపూర్ణ అమలును, జీవిచే హక్కులో భాగంగా పరిగణించాలని ట్రిబ్యునల్ ఈ సందర్భంగా పేర్కొంది. కేటగిరీ 'ఎ' ప్రాజెక్టులను కనీసం సంవత్సరానికి ఒకసారైనా పర్యవేక్షించే విధంగా చూసినప్పుడే అది అర్ధమంతమైన పర్యవేక్షణ అవుతుందని ట్రిబ్యునల్ పేర్కొంది.

పర్యవేక్షణ యంత్రాంగాలు నిరంతరం విఫలం చెందడాన్ని అర్ధవంతంగా సరిచేసి, పర్యావరణ నిబంధనలను అమలుచేసే యంత్రాంగాలుగా వాటిని మలచాలని ట్రిబ్యునల్ చెప్పింది. వైఫల్యాలకు ప్రభుత్వ యంత్రాంగాన్ని కూడా బాధ్యులుగా చేసినప్పుడే, అది అధికారుల్లో తాము కూడా శిక్షలకు గురవుతామనే భావన కలిగిస్తుందనీ, పర్యావరణాన్ని కాపాడటం తమ ప్రాధమిక విధియని గుర్తిస్తారనీ, కాలుష్యకారకులతోగానీ, పర్యావరణ చట్టాల ఉల్లంఘనలకు పాల్పడే వారితోగానీ కుమ్మక్కు కారాదనే దృష్టి కలిగించాలని, ఒకవేళ కుమ్మక్కు అయినట్లయితే యాజమాన్యంతోపాటు ప్రభుత్వ అధికారులను కూడా బాధ్యులుగా చేయాలని చెప్పింది. పర్యావరణ నస్టాన్ని కూడా వారి నుండి రాబట్టడం ద్వారా ఇది ప్రభుత్వ అధికారులలో భయాన్ని కలిగించి నిరోధక వ్యవస్థగా పనిచేస్తుందని చెప్పింది.

351 నదులు కాలుష్యబారిన పడ్డాయనే కేంద్ర కాలుష్య నియంత్రణ మండలి ప్రకటన పర్యావరణం ఎంతటి తీవ్ర ప్రమాదంలో ఉందో తెలియజేస్తుదనీ, శుద్ధిచేయని మురుగు వ్యర్ధాలను నదుల్లోకి కలపరాదనీ సుప్రీంకోర్టు పలుసార్లు చెప్పినా, 75 నుండి 89 శాతం జలాలు కలుషితమౌతున్నాయని కొన్ని అధ్యయనాలు తెలియజేస్తుండటం ఆందోళనకరంగా ఉందని అభిప్రాయపడింది. పర్యావరణ నష్టాన్ని పూడ్చటానికి రాష్ట్రాలు/కేంద్రపాలిత ప్రాంతాలు ప్రతీ నెలా పరిహారం చెల్లించాలని, తద్వారా కార్యాచరణ ప్రణాళికలను అమలుచేయాలని ఇచ్చిన ఆదేశాలను పట్టించుకోకపోవడం, ఇచ్చిన కాలవ్యవధి పరిధిలో వాటిని అమలుచేయక పోవడం, 16 రాష్ట్రాలు మాత్రమే కార్యాచరణ ప్రణాళికలు రూపొందించడం ఆందోళనకర విషయంగా పేర్కొన్నది.

102 నగరాలు కాలుష్యనగరాలుగా కేంద్రపర్యావరణ మండలి ప్రకటించిన సందర్భంలో, మానవుల ఆరోగ్యంపై పెనుప్రమాదం కలిగించే అవకాశమున్న పరిస్థితిలో, దానిని 6 నెలల కాలవ్యవధిలో ప్రమాదరహిత స్థాయికి తగ్గించడానికి తగిన ప్రణాళికలు రూపొందించమని రాష్ట్రాలు/కేంద్ర పాలిత ప్రాంతాలకు చెప్పడంతోపాటు, ఎయిర్ క్వాలిటీ మానటరింగ్ కమిటీని ఏర్పాటుచేసి కార్యాచరణ ప్రణాళికలను అమలు చేయించటానికి బాధ్యత వహించమని ఆదేశించినట్లు ట్రిబ్యునల్ ఈ సందర్భంగా ప్రస్తావించింది. స్వచ్ఛమైన గాలిని కాపాడుకోవటానికి దేశవ్యాపితంగా పటిష్టమైన యంత్రాంగాన్ని ఏర్పాటుచేసుకోవాలని, వాటిని అనుసంధానం చేసుకోవాలని కేంద్ర పర్యావరణ మండలికి, రాష్ట్రాల పర్యావరణ మండళ్ళకు బాధ్యత అప్పజెప్పినట్లు ట్రిబ్యునల్ పేర్కొన్నది.

మున్సిపాలిటీలు ఘనవ్యర్ధాల నిర్వహణలో 2016లో రూపొందించిన రూల్స్‌ని అమలుచేయడం లేదని కేంద్ర పర్యావరణ మండలి 2018లో రూపొందించిన నివేదిక ద్వారా ట్రిబ్యునల్‌కి తెలియవచ్చింది. అందుకు కార్యాచరణ ప్రణాళికలు సిద్దం చేయమని చెప్పింది. 16 రాష్ట్రాలలోని 43 పారిశ్రామిక ప్రాంతాలు ప్రమాదకర స్థాయిలో కాలుష్యాన్ని కలిగి ఉన్నాయనీ, 32 ప్రాంతాలు తీవ్రస్థాయిలో కాలుష్యాన్ని కలిగి ఉన్నాయని కేంద్ర పర్యావరణ మండలి తే. 13-12-2018న ప్రకటించింది. అయితే అది 2017-18 నాటికి అది 100 ప్రాంతాలకు పెరిగినట్లు తెలిపింది. దానిమీద ఆధారపడి కాలుష్య కారకుల దగ్గర నుండి పరహారం రాబట్టమని, పర్యావరణ పునరుద్దరణ చర్యలు చేపట్టమని ట్రిబ్యునల్ ఆదేశించినట్లు చెప్పింది.

సుప్రీంకోర్టు ఒక కేసులో రాష్ట్రాల కాలుష్య నియంత్రణ మండళ్ళు వృత్తినైపుణ్యం లేనివారిని, అనుభవం లేనివారిని నియమిస్తుందని చెప్పింది. అర్హత కలిగిన వారిని, నిష్పక్షపాతంగా రాజకీయ ప్రమేయం లేని వారిని కీలకమైన ఈ పదవుల్లో నియమించడం లేదని చెప్పింది. అత్యున్నత న్యాయస్థానం ఇచ్చిన తీర్పులను బాహటంగా ఉల్లంఘిస్తూ, రాజకీయ నియామకాలు చేస్తున్నారని ట్రిబ్యునల్ పేర్కొంది. రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలికి ఛైర్మన్‌లను

( మిగతాది 15వ పేజీలో )

( 14వ పేజీ తరువాయి)
నియమించమని ఒకవేళ ఫిర్యాదులొస్తే, నిలువరించజాలమని సుప్రీంకోర్టు చెప్పిన విషయాన్ని ట్రిబ్యునల్ ఈ సందర్భంగా గుర్తుచేసింది.

రాష్ట్రాల కాలుష్య నియంత్రణ మండళ్ళు శక్తివంతంగా పనిచేయడం లేదని అందుకు కొన్ని మార్గదర్శకాలను 2012లో పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ జారీ చేసిందనీ, వాటిని దృష్టిలోకి తీసుకొని సమర్ధవంతంగా పనిచేయించడానికి తగు చర్యలు చేపట్టాలని ట్రిబ్యునల్ కోరింది.

న్యాయ చరిత్ర ఉన్న వారిని ఛైర్మన్‌లుగా నియమించడం అవరమని భావించి తే.20-7-2018ననే అలాంటి ఉత్తర్వు ఇచ్చినట్లు ట్రిబ్యునల్ పేర్కొంది. అదేవిధంగా ప్రతి జిల్లాలో ప్రతీ రాష్ట్రంలో కూడా పర్యావరణ సమస్యలపై నివేదికలు రూపొందించడానికి టాస్క్‌ఫోర్సులు ఏర్పాటుచేయాలని ఒక కేసులో తే.31-8-2018న ట్రిబ్యునల్ ఉత్తర్వులు ఇచ్చినట్లు చెప్పింది. చట్టపరమైన బాధ్యత కలిగిన అధికారులు ఘోరంగా వైఫల్యం చెందినందున వారిని దానికి బాధ్యులను చేయాలని తే.8-8-2018న మరొక కేసులో ఉత్తర్వులిచ్చినట్లు ట్రిబ్యునల్ పేర్కొంది. రాజ్యాంగంలోని ఆర్టికల్ 21 ప్రకారం ఇతర హక్కులతోపాటు, స్వచ్ఛమైన వాతావరణాన్ని పొందే హక్కు కూడా ఒక భాగం. అందువలన పౌరుల ఆరోగ్యంపైన తీవ్ర ప్రతికూల ప్రభావాన్ని చూపుతుంది కాబట్టి, ఏ బాధ్యతాయుతమైన అధికారి కూడా నిరాశతో నిరాకరించడానికి వీలులేదని ట్రిబ్యునల్ పేర్కొంది. రాష్ట్రాల కాలుష్య నియంత్రణా మండళ్ళు సంతృప్తికరమైన పరిపాలన అందించనందున దేశవ్యాపితంగా పెద్దఎత్తున కాలుష్యం కారణంగా మరణాలు సంభవిస్తున్నాయని ప్రజలు రోగాల పాలవుతున్నారని ట్రిబ్యునల్ విశ్లేషించింది. అందుకు సత్వరం పరిష్కారానికి తగు చర్యలు చేపట్టాలని ట్రిబ్యునల్ చెప్పింది. ప్రస్తుత ఎల్‌జి పాలిమర్స్ కంపెనీ విషయంలో దోషులను విచారణ పరిధిలోకి తీసుకురావడంలోనూ, పర్యావరణాన్ని పునరుద్దరించడంలో, పరిహారాలు చెల్లింపజేయటంలోనూ రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి కీలకమైన తన పాత్రను నిర్వహించలేదని ట్రిబ్యునల్ అభిప్రాయపడింది. అందుకు తక్షణమే నియామకం ద్వారా దానిని అధిగమించాలని సూచించింది.

సుప్రీంకోర్టు ఆదేశాలను అనుసరించడానికి నియామకాలు చేపట్టడానికి అవసరమైన అర్హతలపైన, పద్ధతి పైన తక్షణమే సమీక్షించాల్సి ఉంది. అదేవిధంగా అన్ని కాలుష్య నియంత్రణ మండళ్ళను కాలుష్య నిరోధక కమిటీల పనితీరుపై ఆడిట్ నిర్వహించి పరిష్కార చర్యలు చేపట్టాలి. రాష్ట్రాల కాలుష్య నియంత్రణ మండళ్ళను, కాలుష్య నిరోధక కమిటీలను పనిచేయించడానికి సమర్ధవంతమైన పర్యవేక్షణ యంత్రాంగాన్ని ఏర్పరచాలని ట్రిబ్యునల్ సూచించింది. లేనట్లయితే స్వచ్ఛమైన పర్యావరణం కలగానే మిగులుతుంది. వాస్తవరూపం దాల్చదు.

రాష్ట్రాల కాలుష్య నియంత్రణ మండళ్ళు, రాష్ట్రాల కాలుష్య నిరోధక కమిటీల పనితీరుపై తే.10-7-2019న కేంద్ర కాలుష్య నియంత్రణ మండళి ఒక రిపోర్టుని ట్రిబ్యునల్ వద్ద దాఖలు చేసినప్పటికి అందులో వాటి పనితీరుపై అంచనా లేదని ట్రిబ్యునల్ పేర్కొంది.

సమర్ధవంతమైన నిర్వహణపై ఆడిట్ అంటే ఏమిటో ట్రిబ్యునల్ ఈ తీర్పు సందర్భంగా ఉదహరించింది. పర్యావరణ పర్యవేక్షణ, పర్యవేక్షణా యంత్రాంగపు సామర్థ్యం/నడిపిన తీరు, సాంకేతిక, శాస్త్రజ్ఞానం కలిగిన వారిని నియమించడం, రవాణా సదుపాయాల మద్దతు, సమర్ధత తదితర అంశాలపై ఆడిట్ నిర్వహించాలని పేర్కొంది. చట్టపరమైన బాధ్యతలను నిర్వర్తించడంలో ఈ విభాగాలన్నింటి యొక్క పనితీరుపై విశ్లేషణ చేయాలని కోరింది. రాష్ట్ర కాలుష్య నియంత్రణా మండలి/రాష్ట్రాల కాలుష్య నిరోధక కమిటీలలో ఉన్న ఖాళీలను 4 నెలలలోపు భర్తీచేయాలని కోరింది. ఎలాంటి ఆంక్షలు కల్పించరాదని రాష్ట్రాల చీఫ్ సెక్రటరీలను కోరింది. వివిధ ప్రాంతాల్లో నిర్వహిస్తున్న ప్రయోగాశాలల నన్నింటిని సమర్ధవంతంగా నడపడానికి పూనుకోవాలని చెప్పింది. ఈ విషయాలపై కేంద్ర కాలుష్య నియంత్రణ మండలి ఒక నివేదికను రూపొందించి తదుపరి వాయిదాలో ప్రవేశపెట్టాలని ట్రిబ్యునల్ కోరింది. ఈ పని చేపట్టడానికి పర్యావరణ అనుమతులు ఇచ్చే సందర్భంలో వచ్చిన నిధులను ఖర్చు పెట్టాలి. ఇతర అధికారుల సమ్మతితో ఖర్చుపెట్టడం పేరిట వాయిదా వేయరాదు. మొత్తంగా అమలుతీరుపై కేంద్ర పర్యావరణశాఖ ఒక నివేదికను తదుపరి తేదికి ప్రవేశపెట్టామని ట్రిబ్యునల్ సూచించింది.

ఈ పరిస్థితుల నేపథ్యంలో క్రింది ఆదేశాలు జారీచేస్తున్నట్లు ట్రిబ్యునల్ పేర్కొన్నది.

1) విశాఖ కలెక్టర్ వద్ద కంపెనీ జమ చేసిన 50 కోట్లను పరిహారంలో కొంత భాగంగా పరిగణిస్తూ, మధ్యంతర పరిహారాలకు, పర్యావరణాన్ని పునరుద్ధరించడానికి, బాధితులకు పరిహారం చెల్లించడానికి వినియోగించాలి.

2) సాధారణ పరిస్థితిని పునరుద్ధరించడానికి కేంద్ర పర్యావరణ మంత్రిత్వశాఖ నుండి ఇద్దరిని, కేంద్ర కాలుష్య నియంత్రమండలి నుండి ఇద్దరిని, రాష్ట్ర ప్రభుత్వం నుండి చీఫ్ సెక్రటరీద్వారా ముగ్గురు ప్రతినిధులను, విశాఖ కలెక్టర్‌ని, అలాంటి వారిని ఇతర విభాగాల నుండి ఎవరినైనా నియమించి, ఆ కమిటీ ద్వారా 2 నెలలలోపు అవసరమైన ప్రణాళికను రూపొందించాలి. కేంద్ర పర్యావరణశాఖ నోడల్ ఏజెన్సీగా వ్యవహరించాలి.

3) కేంద్ర పర్యావరణశాఖ, కేంద్ర కాలుష్య నియంత్రణ మండలి, ఎన్ఇఇఆర్ఐ అనే సంస్థ నుండి కమిటీని వేసి పరిహారం అంతిమంగా ఎంత చెల్లించాల్సి ఉంటుందో అంచనావేయాలి. ఆ కమిటీ రెండు వారాలలోపు ఈ విధిని పూర్తిచేయాలి. అందుకు పర్యావరణ మంత్రిత్వశాఖ కార్యదర్శి బాధ్యత వహించాలి.

4) చట్టపరమైన అనుమతులు లేకుండా కంపెనీని నడపడానికి అనుమతిచ్చి వైఫల్యం చెందిన వ్యక్తులను గుర్తించి, వారిపై తగిన చర్యలు తీసుకొని రెండు నెలలలోపు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నివేదికను పంపాలి

5) సంబంధిత చట్టపరమైన అనుమతులు పొందకుండా కంపెనీ తిరిగి ప్రారంభించరాదు. ఒకవేళ చట్టపరమైన అనుమతులు వచ్చి, కంపెనీ తన పనిని ప్రారంభించాలనకుంటే ఆ అంశాన్ని ఈ ట్రిబ్యునల్ ముందుకు తేవాలి. తద్వారా చట్టాలను పాటించడానికి అవకాశం ఉంటుంది.

6) కేంద్ర పర్యావరణ మంత్రిత్వశాఖ ఒక నిపుణుల కమిటీని నియమించి ప్రమాదకర రసాయనాలతో కార్యకలాపాలు నిర్వహించేటప్పుడు పర్యావరణ చట్టాల ఉల్లంఘన జరుగకుండా చూడటానికి, పర్యావరణ నిబంధనలను అతిక్రమించకుండా ఉండటానికి తనిఖీలు నిర్వహించడానికి, ఇలాంటి సంఘటనలు భవిష్యత్తులో పునరావృతం కాకుండా ఉండటానికి విధి విధానాలు రూపొందించాలని ట్రిబ్యునల్ కోరింది. దీనిపైన ప్రత్యేక దృష్టి సారించాలని, ఆ దిశగా తీసుకున్న చర్యలపై నివేదికను మూడు నెలలలోపు ట్రిబ్యునల్‌కు నివేదించాలి.

7) చట్టపరంగా తీసుకునే క్రిమినల్ చర్యలకు లేదా ఏ ఇతర చర్యలకు ఈ ఉత్తర్వులు ఆటంకం కాదు.

తే.3-11-2020కి తదుపరి వాయిదా వేసింది.

ఎల్‌జి పాలిమర్స్ కంపెనీ, ప్రభుత్వ అధికార యంత్రాంగం, రాజకీయ నాయకత్వం ఎంత లోతుగా సంబంధాలను కలిగి ఉన్నాయో ఎన్‌జిటి తీర్పు నిర్ధారించింది. పర్యావరణ నేరాలు జరగడం అనివార్యం, వాటి నివారణ దుస్సాధ్యం అన్నంతగా ఎన్‌జిటి ప్రస్తావించిన అంశాలను చూస్తే అవగతమౌతుంది. అత్యంత వేగంగా మొత్తం పౌరసమాజం ముఖ్యంగా పాలకవర్గాలు చేపట్టే విధ్వంసకర విధానాలను అభివృద్ధిగా భ్రమించి నిత్యం బలపరిచే ధనికవర్గాలు, ఎగువ మధ్యతరగతి స్పందించకపోతే మన చుట్టూ కుప్పలాగా పేర్చి ఉన్న విషతుల్య రసాయనాలను వెదజల్లే భారీ పరిశ్రమల, ప్రాజెక్టుల బారిన పడకతప్పదు.

అదే సందర్భంలో ప్లాస్టిక్ భూతాన్ని పూర్తిగా భూగోళం నుండి కనుమరుగయ్యేటట్లు చేయాలని ప్రపంచ పర్యావరణ మేధావులు, శాస్త్రవేత్తలు, క్రియాశీలక కార్యకర్తలు నిరంతరం ఘోషిస్తూ ఉంటే, ప్రభుత్వాలు ప్రపంచ స్థాయి నుండి పంచాయితీ స్థాయిదాకా తీర్మాణాలు కూడా చేసి ఉంటే, నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ ప్లాస్టిక్ ఉత్పత్తులను, వ్యాపారాన్ని, వాడకాన్ని నిషేధించే విషయంపై ప్రస్తావన చేయకపోవడం ఆశ్చర్యాన్ని, విస్మయాన్ని కలిగిస్తుంది. జీవావరణం, పర్యావరణం కాపాడబడాలంటే అందులో మానవాళి కూడా మిగిలి ఉండాలంటే ప్లాస్టిక్, సింథటిక్, పాలిథీన్ తదితర ఉత్పత్తుల తయారీ, రవాణా, వాడకంలపై తగు నిర్ణయాలు చేసుకోవడానికి ఇది కీలక సమయంగా పరిగణించాలి.

అదేవిధంగా ఆ దిశలో ఆలోచించే క్రమంలో ఎల్‌జి పాలిమర్స్ కంపెనీని,

( మిగతాది 18వ పేజీలో )

( మొదటి పేజీ తరువాయి)

అవి నేటికీ మరుగునపడ్డ నేరాలయాలుగా వున్నాయి. వాటిని కరోనా వైరస్ బట్టబయలు చేయలేదు. నిజానికి వాళ్ళ పనిస్థలాలే ప్రాథమికంగా నేరస్థ స్థలాలు. అక్కడ జరిగే నేరాలను బహిర్గతం చేయడం మరో ప్రధాన కర్తవ్యం!

వలస శ్రామికవర్గం నిరంతరం శ్రమించే పనిస్థలాలలో వాళ్ళకు జరుగుతున్న అమానుష అన్యాయాల గూర్చి తెలుసుకుందాం! ఇందులో రెండు చీకటి కోణాలున్నాయి. తాజా కరోనా వలస కార్మికుల బ్రతుకుల గూర్చి అనేక చీకటి కోణాలను బహిర్గతపరిచింది. అయినా అట్టి చీకటి కోణాల జాబితాలో పై రెండు చీకటి కోణాలు లేవు. ఆ రెండింటిని గూర్చి ఇప్పుడు తెల్సుకుందాం.

మొదటిది, వలస శ్రామికవర్గం సామాజిక పునరుత్పత్తి కేంద్రాలతో సంబంధాలను తెంచుకొని తమ పనిస్థలాలలోనే వుండి పోవడం! ఇది సామాజిక అమానుషం! కరోనా కారణంగా నేడు వెలుగులోకి వచ్చిన అమానుషమైన వలస కార్మికుల బ్రతుకుల్లో ఈ అంశం లేదు. కానీ సామాజిక, రాజకీయ విశ్లేషకులు లోతుగా పరిశీలిస్తే నేడు రోడ్డెక్కిన వలస కార్మికుల దుస్థితి నుండి ఈ చీకటి కోణం కూడా అర్థమౌతుంది. దీన్ని పరిశీలిద్దాం

తన పెట్టుబడి గ్రంథంలో కారల్ మార్క్స్ సరుకుల గూర్చి విశ్లేషిస్తూ అవి రెండు రకాలైనవని పేర్కొన్నాడు. ఒకటి, నిర్జీవ సరుకు కాగా, రెండు సజీవ సరుకులు! పరిశ్రమలలో కార్మికవర్గం ఉత్పత్తి చేసే సకల వస్తురాశిని నిర్జీవ సరుకులంటారు. వాటిని ఉత్పత్తిచేసే శ్రామికుల శ్రమశక్తి కూడా మార్కెట్లో కూలికి అమ్ముడుబోయే సరుకేనని మార్క్స్ అంటాడు. అయితే ఇది ప్రాణంతో కూడింది. అందుకే దీన్ని సజీవ సరుకుగా మార్క్స్ పేర్కొంటాడు. ఈ రెండు సరుకులు లేకుండా పెట్టుబడిదారీ వ్యవస్థ మనుగడ వుండదని మార్క్స్ నొక్కి చెప్పాడు. నేడు మార్కెట్లోకి విడుదల చేయబడి అమ్మకం జరుగుతున్న సకల నిర్జీవ వస్తూత్పత్తులకు సృష్టికర్త శ్రమశక్తి! అంటే మార్క్స్ మాటల్లో ' సజీవ సరుకు '! అట్టి ' సజీవ సరుకు ' ను ఉత్పత్తి చేసేది కూడా ' సజీవ సరుకే '! అయితే దానినే ' పునరుత్పత్తి ' అంటారు. ఇంకా నిర్దిష్టంగా చెప్పాలంటే, ' శ్రామికుల పునరుత్పత్తి ' అంటారు.

ఈ సందర్భంగా వలస కార్మికుల గూర్చి రెండు విషయాలను పేర్కొనాల్సి వుంది. మొదటిది, వలస కార్మికులు బయటకు వెట్టికూలీలుగా కనిపించే అవకాశం వుంది. అది నిజం కాదు. వీరు కూడా మిగిలిన కార్మికవర్గం వలనే వేతన కార్మికవర్గం మాత్రమే. అయితే నాటి లేబరు మార్కెట్లో వలస కార్మికుల ' శ్రమశక్తి ' కి సగటు ధర చెల్లించబడదు. అందుకు కారణాలున్నాయి. వారికిగల నిర్దిష్టమైన ఆర్థిక, రాజకీయ, సామాజిక, భౌగోళిక నిర్దిష్ట భౌతిక పరిస్థితులు అందుకు కారణం. అందువల్ల ఆనాటి సమాజంలో సగటు కార్మికవర్గంతో పోల్చితే వలస కార్మికులు ' పనిగంటలు ఎక్కువ – కూలి తక్కువ ' స్థాయిలో వుండే మాట నిజమే. అయినతం మాత్రాన వీరు వెట్టి కూలీలు కారు. వీరు సారాంశంలో వేతన కార్మికులే. అనగా వలస కార్మికులకూ, వారితో పనిచేయించుకునే వివిధ యాజమాన్యాలకూ మధ్య వుండే సంబంధం స్థూలంగా ' కూలి –పెట్టుబడి ' మధ్య సంబంధమే. ఇక రెండో విషయంలోకి వద్దాం. వలస కార్మికవర్గమంతా పారిశ్రామిక వర్గంకాదు. ఇందులో ప్రధాన భాగం సేవారంగంలో పనిచేస్తున్నది. పారిశ్రామికరంగంలో పనిచేసే కార్మికవర్గమంతా సరుకులని ఉత్పత్తి చేసే తయారీ రంగంలో చేసేది కాదు. అయితే స్థూలంగా వీరందరూ ' కూలి – పెట్టుబడి ' సంబంధంతో పనిచేస్తున్నవాళ్ళే! ప్రత్యక్షంగా సరుకుల ఉత్పత్తి చేయకపోవచ్చు. కానీ సరుకుల పంపిణీ, సరఫరా, వినియోగం వంటి వివిధ విభాగాలలో పనిచేస్తున్నారు. ఈ స్థూల అర్థంలో వలస కార్మికవర్గాన్ని ఇక్కడ పేర్కొనడం గమనార్హం!

సజీవ సరుకైన శ్రమశక్తిని తన శరీరంలో ధరించిన శ్రామికుడు/ శ్రామికురాలు నిరంతరంగా నిర్జీవ సరుకుల ఉత్పత్తి కోసం శ్రమిస్తారు. అదే సమయంలో అట్టి నిర్జీవ సరుకైన భౌతిక సంపదల ఉత్పత్తి ప్రక్రియ కోసం నూతన శ్రామికవర్గాన్ని కూడా ఉత్పత్తి చేయాలి. అంటే రేపటి తరం శ్రామికవర్గాన్ని పునరుత్పత్తి చేయాలి. ఇంకా అర్థమయ్యే విధంగా చెప్పాలంటే పిల్లలను కనాలి. రేపటి తరం పెట్టుబడిదారీ వర్గం క్రింద పనిచేసే శ్రామికవర్గాన్ని పునరుత్పత్తి చేసి అందించాలి. ఈ విధంగా శ్రామికవర్గం ఏకకాలంలో ఒకవైపు నిర్జీవ సరుకును ఉత్పత్తి చేయాలి. మరోవైపు సజీవ సరుకును పునరుత్పత్తి చేయాలి. ఒకటి ఉత్పత్తి ప్రక్రియ కాగా, రెండవది పునుత్పత్తి ప్రక్రియఅంటారు. ఈ రెండు రకాల ప్రక్రియలను నిరంతరాయంగా కొనసాగించాల్సి వుంది.

నేడు వెలుగులోకి వచ్చిన వలస కార్మికుల సమస్య దీనికి సంబంధించిన ఒక చీకటి కోణాన్ని పరోక్షంగా బహిర్గత పరిచింది. కరోనా కారణంగా రోడ్డెక్కిన వలస శ్రామికవర్గం ఎక్కడికి ప్రయాణం సాగించింది? ఈ ప్రశ్నకు ఎవరైనా ఠకీమని చెప్పే జవాబు ' స్వంత వూళ్ళు ' లేదా స్వంత ఇళ్ళ ' కు అనేది. కానీ మార్క్స్ మాటల్లో వాళ్ళల్లో అత్యధిక శాతం మంది వెళ్ళేది 'పునరుత్పత్తి' కేంద్రాలకని చెప్పాల్సి వుంది.

వలస కార్మికులలో యువతే ఎక్కువ! అందులో అవివాహితులే ఎక్కువ! అంటే పెళ్ళిళ్ళు ఇంకా కాలేదు. అదే సమయంలో గణనీయ శాతం మంది వివాహితులే! పెళ్ళిళ్ళు జరిగిన యువతలో కూడా తమ కుటుంబాలను స్వంత గ్రామాలలో వదిలేసి పనిస్థలాలలో వుండి పోవడం రివాజు. పెళ్ళిళ్ళు అయ్యాక కూడా ఇదే పరిస్థితికి గురవుతారు. ఒక్కమాటలో చెప్పాలంటే, ' పునరుత్పత్తి ' కేంద్రాలకు దూరంగా మెజారిటీ వలస శ్రామికవర్గం వుంటుంది. శ్రమశక్తిని పునరుత్పత్తి చేసే వయస్సులో అట్టి పునరుత్పత్తి కేంద్రాలకు దూరంగా వుండటం గమనార్హం!

శ్రామిక సంతతిని పునరుత్పత్తి చేసే స్థలాల (కుటుంబాల)కు కోట్లాది వలస శ్రామికవర్గం ' భౌతిక దూరం ' (ఇదే ఆచరణలో వాస్తవ సామాజిక దూరం) పాటించడం సామాజిక అస్థిరతకు నిదర్శనం. అయితే వలస కార్మికులు పెళ్ళిళ్ళు చేసుకోవడం లేదా? పిల్లలను కనడం లేదా? నూతనతరం శ్రమశక్తిని పునరుత్పత్తి చేయడం లేదా? ఇలాంటి ప్రశ్నలు రావచ్చు. ఇవన్నీ జరుగుతున్నాయి. అయితే యాంత్రికంగా, సాంకేతికంగా మాత్రమే! వాటిలో ' సజీవ సామాజికత ' లేదు. ఆయా పనిస్థలాల యాజమాన్యాలు ఏడాదికి రెండుసార్లు లేదా మూడుసార్లు ఒక్కొక్క దఫా 15 నుండి 20 రోజులపాటు బృందాల వారీగా వలస కార్మికులకు సెలవులిస్తాయి. అదికూడా ఆయా యాజమాన్యాలు తమ కార్ఖానాలు, కర్మాగారాలు, ఎస్టాబ్లిష్‌మెంట్లలో పనికి ఆటంకం కలగకుండా సెలవులు మంజూరు చేస్తాయి. ఒక బృందం స్వంత వూళ్ళు వెళ్ళి తిరిగి డ్యూటీలో చేరాక మరో బృందానికి సెలవులిస్తాయి. యాజమాన్యాలిచ్చిన సెలవు దినాలలో ప్రయాణకాలం పోగా మిగిలిన రోజులో సజీవశ్రమశక్తిని పునరుత్పత్తి చేసే కాలంగా వుంటుంది. ఈ అమానవీయ అంశాన్ని రాయాడానికి మాటలు పెకలడం లేదు. ఆయా ఇటుకబట్టీ/టైల్స్/ క్వారీ/క్రషర్/కర్మాగారం/కార్ఖానా/ఎస్టాబ్లిస్‌మెంట్ల ఓనర్లు కూడా రేపటితరంలో తమ కొడుకులు/కూతుళ్ళు వాటిని నడిపించుటకు ఓనరుగా రూపొందించాలి. వారికి అవసరమైన రేపటి శ్రామికశక్తి పునరుత్పత్తి కోసం మాత్రమే తమ స్వంత వూర్లకు వెళ్ళేందుకు సెలవుల్ని మంజూరు చేస్తాయి. అంతేతప్పా, ఆధునిక మానవజాతి అనుభవించే సగటు ' సామాజిక జీవితం ' వలస శ్రామికవర్గానికి దాదాపు లేదనే చెప్పాలి.

ఇక రెండవ చీకటికోణంలోకి వద్దాం. ఇటీవలనే ఈ కరోనా లాక్‌డౌన్ కాలంలో 134వ మేడేను జరుపుకున్నాం. ఈ అంశం దానితో ముడిపడి వుంది. ప్రపంచ శ్రామికవర్గ చరిత్రను మేడే తిరగరాసింది. అది మొదటిసారి ప్రపంచ శ్రామికవర్గానికి ఒక సామాజిక జీవితాన్ని అందించింది. అది వలస కార్మికవర్గానికి లేకుండా పోయింది. అదో సామాజిక చీకటి కోణం, దీన్ని చూద్దాం.

1840వ దశాబ్దంలో చారిత్రాత్మక ఇంగ్లీష్ కార్మికోద్యమం (చార్టిస్టు ఉద్యమం) ప్రపంచంలో తొలిసారి కార్మికవర్గానికి ఒక సామాజిక జీవితం కావాలని కోరింది. వారికి ' ఇల్లు & మిల్లు ' అనే రెండు జీవితాలే కాకుండా ' సమాజం ' అనే మూడో జీవితానికి ఒక భౌతిక పునాదివేసింది. అయితే మరో నాలుగు దశాబ్దాల తర్వాత మేడే పోరాటం అందుకొక వ్యవస్థీకృత నినాదమిచ్చింది. అదే ' 8 గంటలు పరిశ్రమ – 8 గంటలు విరామం (నిద్ర) – 8 గంటలు వినోదం ' అనే నినాదం! మిగిలిన పౌరసమాజానికి వున్నట్లే శ్రామికవర్గానికి కూడా మూడో జీవితం వుండాలన్నదే పైనినాదంలోని సారాంశం! అదే ' సామాజిక జీవితం '!

వాస్తవానికి నేడు 8 గంటల పనిదినం అమలులో వున్న కార్మికులకు కూడా ఫ్యాక్టరీ లేదా కర్మాగారంలో పనికోసం అంతకంటే ఎక్కువ కాలన్నే వినియోగించాల్సి వుంది. అతడు లేదా ఆమె ఇంటి నుండి ఫ్యాక్టరీకి మరియు ఫ్యాక్టరీ నుండి ఇంటికి చేరే సమయాలను కూడా అందులోనే లెక్కించాలి.

( మిగతాది 17వ పేజీలో )

(16వ పేజీ తరువాయి )

ఫ్యాక్టరీలో కూడా డ్యూటీ ఎక్కేముందు కనీసం దిగేముందు పావుగంట చొప్పున సమయం వినియోగమౌతుంది. ఇవన్నీ కలుపుకుంటే 8 గంటల పనిదినం అమలులో వున్న పరిశ్రమలు లేదా గనులు లేదా కర్మాగారాల కార్మికులు కూడా పరిశ్రమ (పని) కోసం 9 నుండి 10 గంటల కాలాన్ని వినియోగించాల్సి వస్తుంది. అదేవిధంగా శారీరక శ్రమచేసే శ్రామికవర్గం రోజుకు కచ్చితంగా8 గంటల విరామం (నిద్ర) పొందాల్సి వుంది. ఈ 8 గంటలలో సుమారు 7 గంటలపాటు నిద్రాకాలం వుంటుంది. నిద్రపోవడానికి ముందూ, వెనుకా అరగంట చొప్పున సన్నద్ధ లేదా ఉపశమన కాలాలను కూడా ' విరామకాలం ' లోనే కలుపుకోవాలి. మిగిలిన 8గంటల కాలమే కార్మికుడి/కార్మికురాలి ' సామాజిక జీవితం '! నిజానికి నేడు 8 గంటల పనిదినం అమలు జరిగే సంఘటిత లేదా ప్రభుత్వరంగ కార్మికవర్గం కూడా సమగ్రంగా ' సామాజిక జీవితం ' గడపలేదు. అందుకే సోషలిజాన్ని సాధించిన తర్వాత సోషలిస్టు రష్యాలో పనిదినాన్ని 8 గంటల నుండి 6 గంటలకు తగ్గించే ఆలోచన ముందుకొచ్చింది. దానిపై లెనిన్ ఆలోచనలున్నాయి. అయితే నిరంతర అంతర్యుద్ధాలు, బాహ్యయుద్ధాల వల్ల ఆ ప్రతిపాదన కార్యరూపం ధరించకపోవడం మరో అంశమనుకోండి. ఏదిఏమైనా మేడే చారిత్రాత్మక పోరాటం లేవనెత్తిన నినాదం కార్మికుడు/కార్మికురాలికి తొలిసారి మూడో జీవితాన్ని అందించుటకు కారణమైంది. అది నేడు వెలుగులోకి వచ్చిన కోట్లాది మంది వలస కార్మికవర్గానికి నేటికీ దక్కలేదు.

పరిశ్రమ (పని), విరామం (నిద్ర)లతోపాటు వినోదం (సామాజిక జీవితం) కోసం కూడా రోజులో సమకాలం (8 గంటలు) కేటాయింపు జరగాలనేది మేడే పోరాట ప్రాధాన్యత! ఈ సామాజిక జీవితంలోనే కార్మికవర్గం తమ కుటుంబాలతో కలిపి సామాజిక జీవితాన్ని గడపాల్సి వుంది. పార్కుల సందర్శన, సినిమా దర్శనం, నలుగురిలో తిరగడం, రచ్చబండల గోష్ఠులు, అధ్యయనం, పఠనం, వినోద, విజ్ఞాన, విహార కార్యాలన్నీ ఈ ' సామాజిక జీవితం ' లోకే వస్తాయి. అది కార్మికవర్గానికి పౌరహోదాతోపాటు మానవుడిగా సమాజంలో గుర్తింపును అందిస్తుంది. శ్రామికుడి/శ్రామికురాలి మనోవికాసానికి అది సహకరిస్తుంది. ఈ మూడో ' సామాజిక జీవితం ' లేనివాళ్ళు మనుషులుగా, పౌరులుగా సమాజంలో ఆదరణ పొందలేరు. ఈ కోవలోకి వలస కార్మికవర్గం వస్తుంది.

వలస కార్మికవర్గం నేడు రోడ్డుమీద కాలినడకన వెళ్ళున్న దుస్థితిలో నూతన కళ్ళద్దాలలో నుంచి పౌరసమాజం వారిని చూసింది. కన్నీళ్ళు కార్చింది. సాటి మనుషులుగా గుర్తించింది. మనవతతో ఆదరించింది. సంఘీభావం తెలిపింది. ఇదంతా ఒక ఎత్తు! కానీ పౌరసమాజం నేటికి దర్శించలేని మరోచోటు వుంది. అదే వలస కార్మికవర్గం నిరంతరం శ్రమించే ' పనిస్థలం '! అక్కడ దాగిన చీకటికోణం ఈ వాస్తవాన్ని వెల్లడిస్తుంది. అంటే వలస కార్మికవర్గానికి ' సామాజిక జీవితం ' లేదనే నిప్పులాంటి ఓ నిజాన్ని ' పనిస్థలం ' వెల్లడిస్తుంది. ఇంగ్లీషు కార్మికవర్గం అనుభవిస్తున్న దుర్భర బ్రతుకుల గూర్చి 24 ఏళ్ళ యువకుడిగా ఎంగెల్స్ ' ఇంగ్లాండ్‌లో కార్మికవర్గ స్థితిగతులు ' గ్రంథాన్ని 1844లోనే రచించాడు. ఆనాడు మాంచెస్టర్ బట్టల మిల్లుల కార్మికులకు ' ఇల్లు-మిల్లు ' అనే రెండు జీవితాలే వున్నాయి. సామాజిక జీవితం అనేది మచ్చుకు కూడా లేదు. ' ఇల్లు-మిల్లు ' అంటే ' పని-నిద్ర ' అని అర్థం. ఈ రెండు బ్రతుకులు కాకుండా ఏదైనా రోజులో కొన్ని నిమిషాల వ్యవధి అదనంగా దొరికిందంటే, పెట్టుబడిదార్ల గంజాయి, మద్యం వంటి సరుకులకు వినియోగదారులుగా జీవించడానికి మాత్రమే! అది నాటి ఇంగ్లాండ్ కార్మికవర్గ బ్రతకుల దుర్భర స్థితి! అదే దుర్భరస్థితి యధాతధంగా నేటి సామాజిక, సాపేక్షిక పరిస్థితులు వుండనివ్వకపోవచ్చు. విద్యుత్ వినియోగం నుండి ఆధునిక మరుగుదొడ్ల వరకు నేడు ఉనికిలోకి వచ్చాయి. ఈ సగటు సామాజిక సౌకర్యాల దృక్కోణంలో కొన్ని మార్పులు వుంటే వుండొచ్చు. కానీ ఇక్కడ సాపేక్షిక, సామాజిక దృష్టి ముఖ్యమైనది. ఆ దృష్టితో చూస్తే నాటి ఇంగ్లీషు కార్మికవర్గానికి ఏ ' సామాజిక జీవితం ' (సోషల్ లైఫ్) లేదో నేడు భారతదేశ వలస శ్రామికవర్గానికి కూడా లేదని చెప్పవచ్చు.

భారతదేశ వలస కార్మికవర్గానికి నేడు స్థూలంగా ' వినోదం ' లేదు. ఇక వారికి ' విజ్ఞానం ' ఎక్కడ లభిస్తుంది? ' విహారం ' మాట వాళ్ళ నిఘంటువులో దొరకదు. ఒక సందర్భంలో సాలెపురుగు మరియు తేనెటీగ నైపుణ్యాల గూర్చి కారల్ మార్క్స్ ప్రస్తావిస్తాడు. వలస కార్మికుల నైపుణ్యం కొంతవరకు వాటి నైపుణ్యంతో పోల్చదగినదేమో. సాలెగూటిలో సాలెపురుగు అటూ-ఇటూ యాంత్రికంగా అస్తమానం చక్కర్లుకొడుతూ తన నేత పనిని సాగిస్తుంది. ఆధునిక సామాజిక జీవితాన్ని అనుభవించలేని వలస కార్మికవర్గం కూడా సాలెగూటిలో సాలెపురుగువలే నిరంతరం తనకి అప్పగించిన పనిని యాంత్రికంగా చేస్తుంది. తాను సామాజిక జీవితాన్ని కోల్పోతూ ఇతరులకు సర్వసుఖాలను అందించే పనిలో నిత్యం నిమగ్నమౌతుంది.

రోజును మూడు సమభాగాలుగా విభజిస్తే, ఒక్కొక్క విభాగానికి ఎనిమిది గంటల కాలం చొప్పున కేటాయింపు జరుగుతుంది. వలస కార్మికవర్గానికి మూడోభాగం (వినోదం-సామాజిక జీవితం) లభించదు. వారు కోల్పోయిన ఆ 8 గంటల కాలాన్ని కూడా ఆయా యాజమాన్యాలు పరిశ్రమ (పని) విభాగంలో కలుపుతాయి. దీనితో ' 16 గంటల పని - 8 గంటల విరామం (నిద్ర) ' గా ఒకరోజు కాలం వర్గీకరించబడుతుంది. అయితే ఇది మక్కీకి మక్కీగా ఆచరణలో అమలు జరుగదు. వలస కార్మికులు ఏ ఆధునిక సామాజిక భౌతిక పరిస్థితుల మధ్య నేడు బ్రతుకుతున్నారో, అవి 16 గంటల పనిదినాన్ని యధాతధంగా అమలు జరగనివ్వకుండా ఆటంక పరుస్తాయి. కావున కబ్జా చేయబడే 8 గంటల' సామాజిక జీవితకాలం ' లో నుండి సుమారు 4 నుండి 6 గంటల వరకు పరిశ్రమ (పని) విభాగంలోకి ఆయా యాజమాన్యాలు మళ్ళించగలవు. (అరుదుగా 8 గంటల మొత్తాన్ని కూడా మళ్ళించి 16 గంటల పనిదినాన్ని కొంత శాతం మందికి అమలుచేయించగలవు) ఈ విధంగా నేడు వలస కార్మికవర్గానికి స్థూలంగా 12 నుంచి 14 గంటల పనిదినం అమలులోకి వుండనవచ్చు.

పైన పేర్కొన్నట్లు వలస కార్మికవర్గం కోల్పోతున్న మూడో విభాగమైన 8 గంటలలో 4 నుంచి 6 గంటల వరకు పరిశ్రమ (పని)లోకి దారిమళ్ళించబడినదనుకుందాం. మిగిలిన 2 నుంచి 4 గంటలు వారికి సామాజిక జీవితాన్ని అందించబోదు. అది తమకి కేటాయించిన దుర్భర గదుల్లో కూర్చొని మొబైల్ ఫోన్లతో గడపడానికి ఉపయోగపడుతుంది. అదేవిధంగా మద్యం, ఖైనీ, గుట్కాల వంటి మత్తులో గడపడానికి కేటాయిస్తారు. రోజులో 12 నుంచి 14 గంటల శ్రమలో పొందిన అలసట నుండి స్వాంతన లేదా ఉపశమనం పొందేందుకు వాళ్ళు ప్రయత్నిస్తున్నారు. తద్వారా' సామాజిక జీవితం 'కు బదులు ఈ తరహా మానశిక ఆనందాన్ని పొందే స్థితికి అవకాశం లభిస్తుంది. సమాజం గురించే కాకుండా సమాజంలో తమ స్థానం గూర్చి, కార్మికులుగా తమ హక్కుల గూర్చి, కార్మిక సంఘాల ఆవశ్యకత గూర్చి ఆలోచించనివ్వకుండా ఈ తరహా ' మానసిక ఉపశమనం ' పొందడానికి ఆయా యాజమాన్యాలు వ్యూహాత్మకంగానే సావకాశం కల్పిస్తాయి.

నేడు రోడ్డెక్కిన వలస కార్మికుల బ్రతుకుల్లో అనేక బాధలను నేటి సమాజం తొలిసారి కొత్తకోణంలో చూడగలిగింది. ముఖ్యంగా వారిని తమ ' సాటి మనుషులు ' గా ఆదరించింది. ఇది ముమ్మాటికీ పెద్ద ముందడుగే! కానీ వాళు ్ళ రోడ్డుమీద నడిచేకాలం ఓ నెల లేదా 2 నెలలు మాత్రమే! వలస కార్మికుల జీవితకాలంలో ఇది నూరోవంతు మాత్రమే! కానీ మిగిలిన తొంభై తొమ్మిది వంతుల జీవితకాలంలోని చీకటికోణాలు అంతకంటే ఎంతో ప్రాధాన్యత గలవి. వాటిని కూడా చూడటానికి కరోనా ఓ కారకం (ఫ్యాక్టరు)గా వుంటుంది.

సంఘటిత కార్మికవర్గంతో పాటు అసంఘటిత కార్మికవర్గంలోని అత్యధిక శాతం మంది తరతమ స్థాయిల్లో శ్రమదోపిడీతోపాటు మరెన్నో రకాల దోపిడీ, పీడనలకు గురవుతోంది. దేశంలోని సుమారు 45 కోట్లమంది అసంఘటితరంగ కార్మికవర్గంలో దాదాపు మూడోవంతు మంది వలస కార్మికవర్గమే! ఈ వలస కార్మికవర్గం మిగిలిన కార్మికవర్గం అనుభవించే దోపిడీ పీడనలతోపాటు పైన పేర్కొన్న రెండు అదనపు సామాజిక అమానుష పీడనలను కూడా అనుభవిస్తున్నది. మొదటిది సజీవ సరుకైన కొత్తతరం శ్రమశక్తిని పునరుత్పత్తి చేసే కుటుంబాలకు ఏడాదిలో 90 శాతం కాలం దూరంగా వుండటం! రెండవది, మిగిలిన పౌరసమాజం అనుభవించే సామాజిక జీవితం ' కోల్పోవడం ' వారిని కేవలం జీతభత్యాల దృష్టితోనే కాకుండా, ఈ సామాజిక కోణాలతో కూడా వలస కార్మికవర్గాన్ని సంఘటితం చేయాల్సి వుంది. ఈ తక్షణ కర్తవ్యం కార్మికవర్గ విప్లవశక్తుల మీద వుంది. అదే విప్లవ, ప్రజాతంత్ర కార్మికవర్గ శక్తుల తక్షణ కర్తవ్య! కరోనా నేర్పిన రాజకీయ పాఠమిది. **- పి.ప్రసాద్**

## పర్యావరణంపై మార్క్స్

*"ప్రకృతిలో భాగంగానే మనిషి మనుగడ సాగిస్తున్నాడు. కాబట్టి ప్రకృతి మనిషి దేహమే. మానవజాతి అంతరించిపోకుండా ఉండాలంటే మనిషి ప్రకృతితో నిరంతరం సంభాషిస్తూ ఉండాలి. సంబంధం కలిగి ఉండాలి. మనిషి భౌతిక, మానసిక జీవితం ప్రకృతితో ముడిపడి ఉంటుందని అంటున్నామంటే ప్రకృతి తనతో తాను ముడిపడి ఉందని అర్థం, ఎందుకంటే మనిషి ప్రకృతిలో భాగమే'.*

*'చేప' సారాంశం నీటిలో దాని అస్తిత్వమే. 'మంచి నీటి చేప' సారాంశం నది లోని నీరు. ఒకసారి ఆ నదిని పరిశ్రమ అవసరాల కోసం వినియోగించడం మొదలు పెట్టాక, పరిశ్రమల నుండి వెలువడే రసాయనాలతో, వ్యర్థ పదార్థాలతో, మరపడవలతో ఆ నది కలుషితం అయిన తర్వాత, లేదా ఆ నది నీటిని వేరే అవసరాల కోసం పక్కకు మళ్లించిన తర్వాత చేప అస్తిత్వానికి అవసరమైన మాధ్యమం లేకుండా పోతుంది. అంటే చేప తన అస్తిత్వాన్ని కోల్పోతుంది'.*

*'లండన్ లోని 45 లక్షల మంది ప్రజలు తమ విసర్జనలతో థేమ్స్ నదిని కలుషితం చేయడం మినహా చేయగలిగిందేమీ లేదు. దాని మూల్యం మాత్రం భారీగా ఉంటుంది'.*

*'ఒక సమాజం మొత్తంగానీ, ఒక యావత్తు దేశం గానీ, లేదా భూమిపై ఉన్న మొత్తం సమాజాలన్నీ కలుపుకున్నాగానీ వారు భూమికి యజమానులు కారు. కేవలం ఆ భూమిపై గల వనరులను వినియోగించుకోవడం, దాని ప్రయోజనాలు పొందడం మాత్రమే వారు చేయాలి. తమ తరువాతి తరాలకు ఈ భూమిని మరింత మెరుగైన స్థితిలో అప్పచెప్పడం వారి బాధ్యత.'*

*'భూమి-ప్రకృతితో మానవుల సంబంధాలు ఒక హేతుబద్ధమైన పద్ధతిలో (సమ సమాజంలో -అను) పునఃనిర్మించబడిన తరువాత బానిసత్వ వ్యవస్థ మాదిరిగానో, భూస్వామ్య పెత్తందారీ విధానం మాదిరిగానో, వ్యక్తిగత ఆస్తి అనే అర్థంలేని ప్రాతిపదికనో కాకుండా... మనిషికి, భూమికి మధ్య సాన్నిహిత్యం పెరుగుతుంది. ఎందుకంటే ఈ వ్యవస్థలో భూమి సరుకుగా పరగణించబడదు గనుక! "*

150 సంవత్సరాల క్రితమే మార్క్స్ వివిధ సందర్భాలలో వ్యక్తం చేసిన పై అభిప్రాయాలు ఎంత ముందుచూపుతో ఉన్నాయో చూడండి! మానవ సమాజం ప్రకృతి నుండి వేరుపడితే కలిగే హానికర పర్యవసానాల గురించి మార్క్స్ చేసిన హెచ్చరికలు సరైనవేనని నేడు జరుగుతున్న పరిణామాలు స్పష్టం చేస్తున్నాయి. ( 'డౌన్ టు ఎర్త్' సౌజన్యంతో ) ( ఫేస్‌బుక్ నుండి సేకరణ)

## నల్ల పొద్దుల యుద్ధం

– ఉప్పెన

*రక్తముడుకుతుంది – మాకు రక్తముడుకుతుంది*
*గుండె మండు తుంది – మాకు గుండె మండు తుంది*
*ఒళ్ళు బలిసిన తెల్ల జాతి బూటుకిందా నల్ల జాతి*
*ఊపిరి కోసం పెనుగులాడి ఊపిరాగినా గొంతును చూసి*

*అగ్రరాజ్యంలో ఉగ్రవాదమై – వర్ణ వివక్ష హెచ్చురిల్లుతే*
*తెలుపు రంగుపై నలుపు రంగు – తిరగబడి రోడ్డెక్కితే*
*బంకర్లోనా దాక్కున్నడు – వర్ణోన్మాది డ్రోనాల్డ్ ట్రంపు "రక్త"*

*తెల్ల వర్ణం జుల్మం మీద – నల్ల పొద్దులు పొడుస్తు వున్నయ్*
*పోరు దారులు నడుస్తు వున్నయ్ – ఎర్ర పిడికిళ్ళు బిగిస్తు వున్నయ్*
*ఉద్యమాల ఉప్పెన గర్జన – విశ్వమంతటా వినిపిస్తుంది "రక్త"*

*దేశ దేశాలకు గొడవలు పెట్టి – యుద్ధాలకు ఉసిగొల్పేసి*
*ఆయుధాలను అమ్ముకోని – ఆర్థికంగా తెగ బలిసేసి*
*ఎదురు లేదని విర్ర వీగిన –అమెరికా తెల్ల పొగరుకు*
*బెదురు పుట్టి బంకర్లో దూరే "రక్త"*



**అమెరికాలో వర్ణ దురహంకారంపై నల్లజాతి ధిక్కార స్వరం! జార్జి ఫ్రాయిడ్ అవమానుష హత్యపై వెల్లువెత్తిన ప్రజా ఆందోళన! ప్రపంచ వ్యాపిత సంఘీభావం!**

(13వ పేజీ తరువాయి)

నేటి ఎన్ఎస్‌పి (నాగార్జున సాగర్) పైన నందికొండ ప్రాజెక్టు కట్టాలని ప్రతిపాదిన ఉన్నది. ఆ తరువాత జలవిద్యుత్‌కి శ్రీశైలం, సాగునీటికి ఎన్ఎస్‌పిని నిర్మాణం చేసారు. కరువు ప్రాంతాలను విస్మరించారు. అలాగే 1981 నుండి సాగునీటి సమస్య ముందుకు వస్తోంది. రాయలసీమకు నీరు అందించే పథకాలు పిపిహెచ్ నుండి తెలుగుగంగ, హెచ్ఎన్ఎస్‌కి, జిఎన్ఎస్ఎస్‌లు తదితరాలు ముందుకు వచ్చాయి. తెలంగాణాలో భీమా, నెట్టెంపాడు, కల్వకుర్తి ప్రాజెక్టులు ముందుకు వచ్చాయి. రెండు చోట్లా 40 సం॥లకిపైగా అసంపూర్ణంగానే వున్నాయి.

తే.5-6-2020 కృష్ణా వాటరు బోర్డు సమావేశం జరిగింది. దీనిలో రెండు రాష్ట్రాల నుండి ఇరువైపులా నాటకీయ కుమ్ములాటను బోర్డు ముందు ప్రదర్శించారు. పాలమూరు, రంగారెడ్డి, దిండి ప్రాజెక్టు, సంగమేశ్వర లిఫ్టుకు అనుమతులు లేవని, పరస్పర ఆమోదాలు లేనివిగా ప్రదర్శించారు. కానీ రెండు రాష్ట్రాలలోని పై ప్రాజెక్టులు శ్రీశైలం రిజర్వాయర్ నుండి లిఫ్టు, గ్రావిటీ ద్వారా నీటిని తీసుకుంటాయి. ఈ రెండు కరువు ప్రాంత ప్రాజెక్టులే. ఇవి వివాదంలో వుంచడంలో ఇద్దరికీ ప్రయోజనాలున్నాయి. అనేది గమనించారు. కెసిఆర్ ప్రభుత్వ ఖజానాలో నిధులు లేవు, ఆంధ్రప్రదేశ్‌లో ఎన్నికలున్నాయి. సమస్య పరిష్కారం కంటే నాటకీయ వివాదంతో ప్రయోజనాలు పొందే ఎత్తుగడగానే దీన్ని చూడాలి. బోర్డు వివరమైన ప్రాజెక్టు రిపోర్టు దాని అనుమతి లేకుండా (సి.డబ్ల్యూ.సి ద్వారా) ప్రాజెక్టులు ప్రారంభించవద్దని రూలింగ్ ఇచ్చింది. కాగల కార్యం గంధర్వులు తీర్చినట్లు వుంది.

ఇప్పుడు జి.ఓ 203 సంగతి ఏమిటీ? దానితో రాయలసీమ న్యాయం జరిగేది మాత్రం వాస్తవం. ఈ మేరకు రాయలసీమ జలసాధన, సాగునీటి ప్రాజెక్టుల సమితి, ప్రజాసంఘాల వేదిక చేస్తున్న ఉద్యమాన్ని బలపరచడం సరైనది. నీటి పంపకాలు జరిగే వరకు ఇతర ఏర్పాట్లు ఆపనవసరం లేదు. మిగులు, వరదజలాలు ఎలా పంచుకోవాలో నిర్దిష్ట పరిష్కారం కోసం కృషి చేయవలిసిందే.


రాష్ట్ర విభజన తరువాత రెండు రాష్ట్రాలలో ప్రతిపక్ష, అఖిలపక్ష సమావేశాలు జరిపే సాంప్రదాయం పాలకులు వదిలివేసారు. ప్రతిపక్షానికి, అఖిలపక్షానికి మిగిలింది ప్రజల్లోకి వెళ్ళడమే. రాజ్యమేలుతున్నది స్వయానా కార్పొరేట్ శక్తులు కావడంతో భవిష్యత్తులో రాష్ట్ర ప్రజలు తీవ్ర కష్టాలకు గురికాక తప్పదు. (మిగతాది భాగం వచ్చే సంచికలో)

(15వ పేజీ తరువాయి)

ఇతర అనేక విషతుల్య రసాయనాలను వెదజల్లే కంపెనీలను శాశ్వతంగా మూసెయ్యాలని డిమాండ్ చేయాలి. ఎల్‌జి పరిశ్రమ యాజమాన్యాన్ని, ప్రభుత్వ అధికారులను, ఆ నిర్ణయాలు చేసే కాలంలో ఆ మంత్రిత్వశాఖలకు మంత్రులుగా వ్యవహరించిన వారిని బాధ్యులుగా చేస్తూ వారినందరిని ప్రమాదానికి కారకులుగా పరిగణిస్తూ కేసులు నమోదు చేసి అరెస్టు చేయాలి. కంపెనీ స్థలాన్ని ప్రభుత్వం స్వాధీనం చేసుకొని భాదితులకు స్థానికులందరికి పర్యావరణ హితమైన, సూక్ష్మస్థాయి, ప్రమాదరహిత, వ్యవసాయాధారిత పరిశ్రమలను నెలకొల్పి ఉపాధి కల్పించాలి. ఎల్‌జి కంపెనీకి 10 కి.మీ. పరిధిలోని ప్రజలందరికి వైద్య పరీక్షలు రాబోయే 10-12 నెలలపాటు నిర్వహిస్తూ స్టైరీన్ బాధితులను గుర్తించాలి. ఆర్ ఆర్ వెంకటాపురంలో ప్రభుత్వం శాశ్వత ఆసుపత్రిని నిర్మించాలి. ఎక్కడికక్కడే ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను ఏర్పరచాలి. బాధితులను గురించి హెల్త్ కార్డులు మంజూరు చేసి, జీవితకాలం వారందరికి ఉచితంగా వైద్యం అందించాలి. పర్యావరణాన్ని, జీవావరణాన్ని పునరుద్ధరించడానికి అన్ని చర్యలు చేపట్టాలి. బాధితులపై ప్రజాసంఘాలపై, రాజకీయ పార్టీలపై బనాయించిన తప్పుడు కేసులు ఎత్తివేయాలి. ఈ మొత్తం డిమాండ్లను సాధించడానికి ప్రభుత్వాలతో పనిచేయించడానికి విశాల ఐక్య ఉద్యమాన్ని నిర్మించాల్సి ఉంది.

– ఎం.వెంకటేశ్వర్లు

## సి.పి.ఐ (ఎం.ఎల్) సీనియర్ నాయకుడు, బలియాపాల్ ఉద్యమ నాయకుడు కా॥ కామ్రేడ్ గణనాథ్ పాత్రో కి విప్లవ జోహార్లు!



ఒడిశా సీనియర్ కమ్యూనిస్ట్ విప్లవకారుడు, బలియపాల్ యాంటీ టెస్ట్ రేంజ్ ఉద్యమ వ్యవస్థాపక నాయకుడు మరియు నారాయణపట్న భూపోరాట ఉద్యమ నాయకుడిగా పేరు పొందిన కామ్రేడ్ గణనాథ్ పాత్రో (GP) తే.6-6-20న సాయంత్రం 5.30 ని.లకు రూర్కెలలో అమరులైనారు. గత కొన్ని సంత్సరాలుగా అనారోగ్యంతో బెడ్ రిడ్డెన్ అయ్యారు.

70 వ దశకంలో శ్రీకాకుళం సాయుధ రైతాంగ పోరాటం కలిగించిన ఉత్తేజంతో చిన్న వయస్సులోనే తాను అప్పటికి పర్లాకిమిడి ప్రభుత్వ కళాశాలలో కెమిస్ట్రీ లెక్చరర్‌గా చేస్తున్న ప్రభుత్వ ఉద్యోగాన్ని వదిలివేసి శ్రీకాకుళ పోరాటంలో పాల్గొన్నారు. తర్వాత అరెస్ట్ అయ్యి సుదీర్ఘకాలం జైల్లో ఉన్నారు.


తర్వాత తరిమెల నాగిరెడ్డి, డివిగారి రాజకీయాలను అనుసరించి యు.సీ.సీ.ఆర్.ఐ (ఎం.ఎల్) పార్టీలో కొనసాగారు. ఒడిశాలోని బాలశోర్ జిల్లా బలియపాల్ లో కేంద్ర ప్రభుత్వం నెలకొల్పే ఖండాంతర టెస్ట్ రేంజ్ మిస్సైల్ కేంద్రానికి వ్యతిరేఖంగా అక్కడి ప్రజలని కూడగట్టి బలమైన ప్రజా ఉద్యమాన్ని నిర్మించారు. యు.సి.సి.ఆర్.ఐ (ఎం.ఎల్) పార్టీలో ఉన్నప్పుడే ఆయన కేంద్ర కమిటీ సభ్యులుగా ఉండి ఐక్యతలో భాగంగా ఏర్పడిన సి.పి.ఐ (ఎం.ఎల్)లో కూడా కేంద్ర కమిటీ సభ్యుడిగా కొనసాగారు.

తర్వాత కాలం (2006-07)లో సి.ఎస్ పార్టీతో వచ్చిన రాజకీయ, ఉద్యమ నిర్మాణ విభేదాల వల్ల ఆ పార్టీ నుండి బయటకి వచ్చి 2007 నాటికి ఒడిశాలోని కోరాపుట్ జిల్లా నారాయణపట్న ప్రాంతంలో వెల్లువలా సాగుతున్న ఆదివాసీ ఉద్యమానికి నాయకత్వం వహించారు.

ఆ సందర్బంగా అరెస్ట్ కాబట్టి సుదీర్ఘకాలం (3 సం.లు పైగా జైల్లో ఉన్నారు. ఆయన విప్లవ జీవితంలో చాలా కష్టాలను, రాజ్య అణచివేతను ఎదుర్కొన్నారు. తన చివరి శ్వాస వరకు ఆయన మార్క్సిజం-లెనినిజం మరియు మావో ఆలోచనా విధానానికి కట్టుబడి నూతన ప్రజాస్వామిక విప్లవోద్యమ నిర్మాణానికి తన శేష జీవితాన్ని అర్పించారు. కామ్రేడ్ GPకి విప్లవ జోహార్లు.

**సి.పి.ఐ (ఎం.ఎల్) న్యూడెమోక్రసీ,**
**ఆంధ్రప్రదేశ్ రాష్ట్రకమిటీ**

## తెలంగాణా సాయుధ పోరాట యోధురాలు, విప్లవ శ్రేయోభిలాషి కా॥ పోటు కాంతమ్మగారికి విప్లవ జోహార్లు



కామ్రేడ్ పోటు కాంతమ్మ గారు 98సంవత్సరాల వయస్సులో తే.1-6-2020న అమరులయ్యారు. ఆమెకు విప్లవ జోహార్లు. ఆమె అమరుడు తెలంగాణా సాయుధ పోరాట యోధుడు కా॥ వక్కవంతుల సూర్యం గారి అక్కగారు. ప్రస్తుతం ఏ.ఐ.కె.ఎం.ఎస్ తెలంగాణా రాష్ట్ర అధ్యక్షుడుగా వున్న కా॥ కోటేశ్వరావు అక్క గారు. అలాగే తెలంగాణా సి.పి.ఐ (ఎం.ఎల్) రాష్ట్ర నాయకుడు పోటు సూర్యం గారి మాతృమూర్తి. తెలంగాణా సాయుధ పోరాటం నుంచి, నక్సల్బరి, శ్రీకాకుళ, గోదావరీలోయ పోరాటాల వరకు నైతిక, రాజకీయ మద్దతు అందించిన వీరవనిత.

1940వ దశాబ్దంలో సుమారు ఇరవై ఏళ్ల యువతిగా కాంతమ్మ గారు విప్లవోద్యమంలో దూకారు. ఆ కాలంలో సమాజంలో స్త్రీల దుస్థితి తెల్సిందే. ఐనా ఆ యువతిని ఆనాటి విప్లవోద్యమం ఆకర్షించి, తనలో ఇముడ్చు కోగలిగింది.

ఆనాడు అశేష త్యాగాలకు పార్టీ సిద్ధపడింది. పార్టీ నాయకులు, ఆర్గనైజర్లు విప్లవం కోసం తమ ఆస్తుల్ని గడ్డిపరకగా భావించారు. ఏ క్షణంలో తమ ప్రాణం పోతుందో తెలియని పరిస్థితుల్లో పార్టీ తమకు అప్పగించిన విప్లవ బాధ్యతలను చేపట్టారు. ఆ ఉద్యమ, నిర్మాణ స్థితిగతులే నాడు కాంతమ్మగారి వంటి వారిని పార్టీ ఆకర్షించింది. జైలు జీవితంలో సైతం దృఢంగా నిలబడేట్టు చేసింది.

కాంతమ్మగారు మంచి ఆదరాభిమానాలు కలిగిన మహిళ నాయకురాలు. కాంతమ్మగారి తమ్ముడు సూర్యం చదువుకునేటప్పుడే చాలా చిన్నవయసులోనే కమ్యూనిస్టు పార్టీ ఉద్యమంలో చేరాడు. ఉద్యమంపై పెద్దఎత్తున సాగతున్న నిర్బంధ పరిస్థితుల్లోనే తమ్ముడితో పాటు పాతికేళ్ల వయస్సులోనే కాంతమ్మగారు అరెస్టయ్యి జైలుకి వెళ్ళారు. తర్వాత 16 ఏళ్ళ తన తమ్ముడిని నెహ్రూ పోలీసులు అరెస్టుచేసి సూర్యంతో పాటు ఉన్న నలుగురిని కాల్చి చంపారు. తమ్ముడి జ్ఞాపకంగా తన పెద్ద కుమారుడుకి సూర్యం పెట్టుకున్నారు.

కాంతమ్మగారి ముగ్గురు పిల్లలూ, ఇంకో తమ్ముడు కోటేశ్వరరావు కూడా పోరాటబాటనే పట్టారు. పెద్ద కొడుకు సూర్యం చదువుకునేప్పుడే పార్టీలోకి చేరారు. ఇద్దరు కొడుకులూ విప్లవ పార్టీలో ఉండడం వల్ల పోలీసులు ఆ ఇంటిపై దాడులు చేసేవాళ్లు. వయసు మీద పడ్డా విప్లవ రాజకీయాలపట్ల తనకున్న ఆసక్తిని కాంతమ్మగారు కోల్పోలేదు.

కమ్యూనిస్టు పార్టీ చీలికలకి గురవడంపై కాంతమ్మగారు చాలా ఆవేదన చెందేవారు. విప్లవ విజయం కోసం, సమసమాజం కోసం పరితపించేవారు. తనకి ప్రత్యక్ష, పరోక్ష పరిచయం ఉన్న అన్ని ఎం.ఎల్ పార్టీల అగ్ర నాయకత్వం నుండి లోకల్ క్యాడర్ వరకు అందరి బాగోగులు అడిగి తెలుసుకునేవారు. ఎవరైనా అరెస్టు అయితే వారికి బెయిల్ వచ్చిందా, వారు ఎలా ఉన్నారు అని అడిగి తెలుసుకునేవారు. ఎంతో గుండె నిబ్బరంతో, ఆత్మాభిమానంతో మనుషుల పట్ల అంతులేని ప్రేమతో చివరివరకూ జీవించారు. కాంతమ్మగారి లాంటి వ్యక్తులు చాలా అరుదుగా ఉంటారు. వీళ్లు గొప్ప గొప్ప సిద్ధాంతాలను, పెద్ద పెద్ద ఆదర్శాలను వల్లించరు. కానీ వాటికంటే ఉన్నతంగా జీవిస్తూ తమ చుట్టూ ఉండే మనుషులను, సమాజాన్ని నిశ్శబ్ధంగానే ప్రభావితం చేస్తూ మార్పుకు కారకులవుతారు. అందుకే వాళ్లు సార్థకజీవులు. కామ్రేడ్ పోటు కాంతమ్మగారికి విప్లవ జోహార్లు!

**సి.పి.ఐ (ఎం.ఎల్) న్యూడెమోక్రసీ,** ఆంధ్ర రాష్ట్ర కమిటీ

## ప్రపంచ పర్యావరణ పరిరక్షణా దినం సందర్భంగా విశాఖలో ప్రదర్శన

పపంచ పర్యావరణం పరిరక్షణా దినం సందర్భంగా తే.5-6-2020న సి.పి.ఐ, ఎన్.ఎఫ్.ఐ.యు, పీ.ఓ.బ్ల్యూ, అరుణోదయ సంస్థల ఆధ్వర్యంలో విశాఖపట్నంలోని సుజాతనగర్‌లో శాంతియుత నిరశన జరిగింది. ఎల్.జి పాలిమర్స్‌లో జరిగిన స్టైరీన్ గ్యాస్ లీక్‌కు కారణమై జీవన విధ్వంసానికి కారణమైన కంపెనీ యాజమాన్యాన్ని, ప్రభుత్వ అధికారులను అరెస్టు చేసి శిక్షించాలని, బాధితులకు సరైన న్యాయం చేయాలని, విశాఖలో ఎల్.జి పాలిమర్స్‌తోపాటు అన్ని విషతుల్య కంపెనీలను మూసివేయాలని డిమాండ్ చేసారు. ప్రపంచ వ్యాప్తంగా కర్బన ఉద్గారాల ద్వారా పర్యావరణానికి, జీవావరణానికి, జీవన విధ్వంసానికి కారణమైన అన్ని పరిశ్రమలను మూసివేయాలని డిమాండ్ చేసారు.



## వైయస్సార్ నవశకం పేరుతో దళితుల భూముల్ని ప్రభుత్వం బలవంతంగా లాక్కొనే ప్రయత్నాన్ని మానుకోవాలి!

అసమానతలతో వున్న ఈ నిచ్చెనమెట్ల కులవ్యవస్థలో అణగారిన, అట్టడుగు వర్గాల, దళితుల మేలు కోసం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కృషి ఫలితంగా రాజ్యాంగంలో నిమ్న కులాల వారికీ దళితులకూ కొంతమేరకైనా... కొన్ని హక్కులైనా దక్కుతున్నాయి. దళితులు నామమాత్రంగానైనా పొందుతున్న ఈ హక్కుల్ని సైతం సాధించుకోవడానికి ఈ దోపిడీ ఆధిపత్య కులాల సమాజంలో నిరంతర పోరాటాలను సాగించాల్సిన పరిస్థితి ఏర్పడింది. అందులో భాగంగానే నేడు శ్రీకాకుళం జిల్లా కేంద్రానికి సమీపంలో వున్న పెద్దపాడు గ్రామ పంచాయితీకి చెందిన గాంధీనగర్ ఎస్సీ కాలనీ వాసులూ, తంగివానిపేట ఎస్సీ కాలనీ వాసులూ తమ పోరాట ఫలితంగా హక్కుగా పొందిన భూమి, కబ్జాదారుల హస్తగతం కాకుండా వుండేందుకు దళితులు సంఘటితపడి ఉమ్మడిగా పోరు బాటనే పట్టాల్సి వచ్చింది.

గత తెలుగుదేశం ప్రభుత్వ పాలనలో ఈ రెండు గ్రామాల దళితులూ ల్యాండ్ సీలింగ్ చట్టం ప్రకారం పెద్దపాడు గ్రామ పంచాయతీ పరిధిలోని వానవానిపేట చెరువు వద్ద రెండెకరాల మూడు సెంట్ల భూమిని రెండు కాలనీల దళితులు పోరాడి సాధించుకున్నారు. అలాగే వీరితో పాటు బీసీ కులాలవారు కూడా రెండెకరాల రెండు సెంట్ల భూమిని సాగు నిమిత్తం పొందారు. ఈ మేరకు ప్రభుత్వ ఆధికారుల నుండి ఉత్తర్వులను కూడా లబ్ధిదారులు పొందారు. తుప్పలూ చెట్లూ పిచ్చి మొక్కలతో కూడిన ఈ భూమిని దళితులు సుమారు మూడు లక్షలకు పైగా ఖర్చుపెట్టి చదును చేసుకున్నారు. ప్రస్తుతం ఈ భూమి లబ్ధిదారుల స్వాధీనం లోనే ఉంది. దళిత లబ్ధిదారుల కుటుంబాల్లో పెరిగిన కుటుంబ సభ్యుల సంఖ్యకు తగ్గట్టు నివాసం కోసం ఇండ్ల అవసరాన్ని తెలియజేస్తూ ఉన్నతాధికారులకు దళితులు పలుసార్లు వినతులనిచ్చారు. అయినా దళితుల నివాసం కోసం ఇండ్ల స్థలాల సమస్య ఇప్పటికీ పరిష్కారం కాలేదు. ఇరుకు గదుల్లో ప్రస్తుతం ఒక్కో ఇంట్లో నాలుగేసి కుటుంబాలు తలదాచుకుంటూ ఇబ్బందుల్ని భరిస్తూనే జీవనాన్ని సాగిస్తున్నాయి. దళితులకు ఇచ్చిన సాగు భూమిని ఇండ్ల స్థలాలుగా మార్చి వారికే ఇళ్ల పట్టాలు ఇవ్వాలన్న డిమాండ్‌తో గత ఎనిమిదేళ్లుగా దళితులు ఆందోళన చేసినా వారి కోరిక నెరవేరలేదు.

నేడు అధికారంలోకి వచ్చిన వైయస్సార్సీపీ ప్రభుత్వం నవశకం పేరుతో ఇళ్ల స్థలం లేని పేదలకు పట్టాలు పంపిణీ చేసే కార్యక్రమాన్ని తలపెట్టింది. ఇందుకోసం దళితుల భూమిపై ఈ ప్రభుత్వం దృష్టి పడింది. దళితుల భూముల్ని బలవంతంగా లాక్కునే ప్రయత్నానికి పూనుకుంది. ప్రభుత్వ అధికారులు రాజకీయ నాయకుల కనుసన్నల్లో ఉంటూ, దళితుల భూముల్ని కబ్జాదారులకూ అప్పగించే కుటిల యత్నాలకు సహకరించారు. కొందరు భూ కబ్జాదారులు దళితుల భూమిని కబ్జా చేయడానికి రాత్రి వేళల్లో మట్టి వేసి తమ సొంతం చేసుకునే దుర్మార్గానికి పూనుకున్నారు. వీరి పన్నాగాన్ని పసిగట్టిన దళితులు తమ భూముల్లో ఎర్ర జెండాలను పాతి, తమ స్వాధీన భూమిపైనే శిబిరాన్ని వేసి పోరాట దీక్షను కొనసాగిస్తున్నారు. జనవరి 27 నుంచీ దళితుల పోరాట దీక్ష కొనసాగుతోంది. దళితుల భూములు దళితులకే దక్కాలనే కోరికతో సాగుతున్న పోరాటంలో భాగంగా, ఫిబ్రవరి 3వ తేదీన శ్రీకాకుళం జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట పెద్దఎత్తున ధర్నా నిర్వహించారు. దళిత సంఘాలు, అఖిలభారత భారత రైతు కూలీ సంఘం ఉమ్మడిగా ఈ ధర్నాను నిర్వహించాయి. కలెక్టర్ దృష్టికి కూడా దళితుల భూమి సమస్యను పోరాట సంఘాలు తీసుకెళ్ళి, దళితుల భూమి సమస్యను పరిష్కరించాలని సంఘాలు డిమాండ్ చేశాయి. కలెక్టర్ జోక్యం చేసుకుని దళితుల భూములు కబ్జాదారుల బారిన పడకుండా రక్షించాలనీ ఇండ్ల స్థలాలు దళితులకు దక్కేవిధంగా చర్యలను తీసుకోవాలని పెద్దపాడు పంచాయతీ దళితుల ఐక్య వేదిక పక్షాన ఉద్యమిస్తున్నారు.




## వలస కార్మికులకు ఆహారం, వసతి కల్పించి వారిని వారి స్వంత రాష్ట్రాలకు పంపే ఏర్పాట్లు చేయాలని ఆందోళనలు

**కొవ్వూరు :** పశ్చిమ గోదావరి జిల్లా కొవ్వూరులో గోదావరి నది ఒడ్డున ఇసుకరేవులలో పని చేయు వలస లోడింగ్ కార్మికులు తమకు వసతి కల్పించి, ఆహారం అందించాలని లేదా తమ స్వరాష్ట్రాలకు పంపించాలని లాక్ డౌన్ మొదలునుండి కోరుతున్నారు. కానీ ప్రభుత్వ అధికారులు ఇదిగో అదిగో అంటూ హామీలు ఇస్తూ, ఎటువంటి ఏర్పాట్లు చేయలేదు. చివరికి తమ రాష్ట్రాలకు పంపిస్తామని హామీ ఇచ్చిన ఎమ్ ఆర్ ఓ తను ఏమి చేయలేననిని చేతులెత్తేయడంతో తే. 04-05-2020న వలస కార్మికులు కొవ్వూరు రోడ్లపైకి వచ్చి ఆందోళన చేపట్టారు. వలస కార్మికుల సమస్యను పరిష్కరించాల్సిన అధికారులు ఆ పని చేయకపోగా పోలీసు లాఠీచార్జీ చేయించారు. పలువురికి తీవ్రంగా గాయాలయ్యాయి. పోలీసుల ఈ లాఠీచార్జిని తీవ్రంగా ఖండిస్తూ సి.ఎల్.సి రాష్ట్ర ఉపాధ్యక్షుడు కా॥ ఎన్.శ్రీమన్నారయణ నాయకత్వంలో పి.డి.ఎస్.యు, పీ.ఓ.డబ్ల్యు తదితర ప్రజా సంఘాలు అండగా నిలబడ్డాయి. వీరి ఆధ్వర్యంలో వలస కూలీలు ఆందోళన చేసారు. కొవ్వూరు చుట్టుప్రక్కల గ్రామాల్లో వున్న వలస కూలీలు కూడా కలవడంతో ఆందోళన ఉధృతమయింది. దీనితో అధికారులు దిగివచ్చి వలస కూలీలకు 3 ప్రత్యేక రైళ్ళు ఏర్పాటుచేసి వారి స్వస్థలాలకు పంపించారు. ఈ ఆందోళన రాష్ట్రంలో బాగా చర్చ అయింది.

**కోరుకొండ :** కరోనా - లాక్ డౌన్ కారణంగా దేశంలో పలు ప్రాంతాల్లో వలస కార్మికులు, కూలీలు తిండి, గూడుకి చాలా ఇబ్బందులు పడుతున్నారు. వారి స్వంత రాష్ట్రాలకి వెళ్ళడానికి దోపిడీ ప్రభుత్వాలు రవాణాని ఏర్పాటు చేయకపోవడంతో కాలినడకనే వేల కి.మీ.ల ప్రయాణం సాగిస్తున్నారు. దీనిలో భాగంగా తూర్పు గోదావరి జిల్లా కోరుకొండ మండలంలోని కాపవరంలోని ఇటిక బట్టీలలో పనిచేస్తున్న ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం మరియు మన రాష్ట్రంలోని విజయనగరం జిల్లాకి చెందిన వలస కూలీలకు తిండి, వసతి కల్పించి వారిని వారి స్వస్థలాలకు పంపించాలని ఏ.ఐ.కె.ఎం.ఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి తదితరుల నాయకత్వంతో తే.16-05-2020న కోరుకొండ తాహశీల్దార్ ఆఫీస్ మరియు పోలీస్ స్టేషన్ వద్ద నిరశన కార్యక్రమాలు జరిగాయి.

**శ్రీకాకుళం :** శ్రీకాకుళంలోని సింగుపురం వద్దగల వైష్ణవి ఇంజనీరింగ్ కాలేజీలో ఒడిషా, బీహార్‌లకు చెందిన వలస కూలీలను వుంచిన క్వారెంటైన్‌లో సరైన వసతి, తిండి ఏర్పాట్లు లేకపోవడంతో కూలీలు చాలా ఇబ్బందులు పడ్డారు. ఈ విషయం తెలుసుకున్న ఏ.ఐ.కె.ఎం.ఎస్ నాయకులు జిల్లా కలెక్టర్‌ని, సంబంధిత అధికారులను సంప్రదించి వలస కూలీలకు సరైన ఆహారం, వసతి ఏర్పాటయ్యేలా కృషి చేసారు.

కొవ్వూరు



కాపవరం



# కా॥ అరుణోదయ రామారావు ప్రథమ వర్ధంతి – ఆశయసాధనకై దీక్షబూనుతూ సాగిన నివాళులు

సి.పి.ఐ (ఎం.ఎల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర కమిటీ సభ్యులు, విప్లవ సాంస్కృతికోద్యమ సారధి, అఖిల భారత విప్లవ సాంస్కృతికరంగ కో-కన్వీనర్ కా॥ అరుణోదయ రామారావు ప్రథమ వర్ధంతి సందర్భంగా రాష్ట్ర వ్యాపితంగా సభలు, సమావేశాలు నిర్వహించి నివాళులర్పించమని సి.పి.ఐ (ఎం.ఎల్) రాష్ట్ర కమిటీ మరియు అరుణోదయ రాష్ట్ర కమిటీలు ఇచ్చిన పిలుపులలో భాగంగా రాష్ట్రంలో పలుచోట్ల కా॥ రామారావు వర్ధంతి సభలు, సమావేశాలు, నివాళి కార్యక్రమాలు జరిగాయి.

విజయనగరం జిల్లా పార్వతీపురం పట్టణంలోని పార్టీ శ్రీకాకుళం-పార్వతీపురం ఏరియా కమిటీ ఆధ్వర్యంలో కా॥ రామారావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

సి.పి.ఐ (ఎం.ఎల్) న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో తూర్పు గోదావరి జిల్లా కోరుకొండ మండలం గండికోటలో, పశ్చిమ గోదావరి జిల్లా కన్నాపురం, దొండపూడిలలో మరియు విజయవాడ నగరంలోని పార్టీ ఆఫీస్‌లో కా॥ రామారావు చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి సభలు నిర్వహించారు. ఈ కార్యక్రమాలన్నింటిలో పార్టీ నాయకులు, ఏ.ఐ.కె.ఎం.ఎస్, ఐ.ఎఫ్.టి.యు, పీ.ఓ.డబ్ల్యు, పి.డి.ఎస్.యు నాయకులు పాల్గొని నివాళులర్పించారు.

శ్రీకాకుళం పట్టణంలో ‘ అరుణోదయ ’ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కా॥ రామారావు ప్రథమ వర్ధంతి సభ జరిగింది. విశాఖపట్నంలోని అంబేద్కర్ కాలనీ, జ్ఞానాపురం జెఎన్ఎన్‌యుఆర్ఎం కాలనీలలో కా॥ రామారావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతపురం పట్టణంలోని భగత్‌సింగ్ నగర్‌లో కా॥ రామారావు ప్రథమ వర్ధంతి జరిపి నివాళులర్పించారు.

అమరుడు కా॥ రామారావు ప్రథమ వర్ధంతి సభ, నివాళి కార్యక్రమాలను పెద్దఎత్తున జరపాలని అనుకున్నప్పటికీ దేశంలో నేడు నెలకొన్న కరోనా - లాక్‌డౌన్ పరిస్థితుల రీత్యా ఎక్కడికక్కడ నాయకులు, కార్యకర్తలు కా॥ రామారావుకి వ్యక్తిగతంగానూ, కమిటీల గానూ నివాళులర్పించారు.




ఏలూరు



పార్వతీపురం (విజయనగరం జిల్లా)



గండికోట (తూ॥గో॥జిల్లా)



విజయవాడ



కన్నాపురం (ప॥గో॥జిల్లా)



విశాఖపట్నం



శ్రీకాకుళం



కన్నాపురం(ప॥గో॥జిల్లా)




అనంతపురం

# సిద్దేశ్వరం అలుగు 4వ శంకుస్థాపన వార్షికోత్సవం సందర్భంగా రాయలసీమకు నీటిని కేటాయించాలని సభలు

సిద్దేశ్వరం అలుగు నాలుగవ శంకుస్థాపన వార్షికోత్సవం సందర్భంగా రాయలసీమ జిల్లాల వ్యాప్తంగా జలసాధన సమితి, రాయలసీమ సాగునీటి సాధన సమితి, రాయలసీమ ప్రజా సంఘాల పిలుపు మేరకు తే.31-05-2020న గంతకల్, అనంతపురం, హిందూపురంలలో సభలు జరిగాయి. ఈ సమావేశంలో “ జి.ఓ.నెం.203 అముచేయాలని, సిద్దేశ్వరం అలుగు నిర్మించాలని, హంద్రీనీవాలో రోజుకి 2.0 టిఎంసీల నీరు వచ్చేలా కాలువను వెడల్పు చేయాలని, తుంగభద్ర సమాంతర కాలువ ఏర్పాటుచేయాలని, మడకశిర ఉప కాలువ సామర్థ్యం 1.0 టిఎంసికి పెంచాలని ” తదితర డిమాండ్లను ప్రభుత్వం ముందు వుంచారు.

ఈ సభలలో జలసాధన సమితి, రాయలసీమ సాగునీటి సాధన సమితి, ఓ.పి.డి.ఆర్, ఏ.ఐ.కెం.ఎం.ఎస్, రాయలసీమ విద్యావంతుల వేదిక, పట్టణ పేదల సంఘం, పి.డి.ఎస్.యు తదితర ప్రజా సంఘాలకి చెందిన ప్రభాకర్, రామ్‌కుమార్, రామకృష్ణ, నాగరాజు, మల్లిఖార్జునరెడ్డి, రవికుమార్, బండి నారాయణస్వామి తదితరులు పాల్గొని ప్రసంగించారు.





## ఐ.ఎఫ్.టి.యు జాతీయ కమిటీ పిలుపు మేరకు రాష్ట్రంలో మే 21 నుండి 27 వరకు లాక్‌డౌన్‌ను వ్యతిరేకిస్తూ ఆందోళనలు

కరోనా ఆపద నుండి ప్రజలను కాపాడాల్సిన కేంద్ర ప్రభుత్వం అందుకు విరుద్ధంగా, రాజకీయంగా తన రహస్య ఎజెండాను అమలు చేసేందుకు కరోనాను వినియోగించుకున్నది. కరోనా పేరిట కార్మిక హక్కులపై, బ్రతుకులపై, జీతభత్యాలపై దాడికి దిగింది. ఉద్యోగులపై కూడా డీఏ కోత విధించి దాడి చేసింది. మేడే అమరవీరుల త్యాగ ఫలం 8 గంటల పనిదినాన్ని 12 గంటలుగా మార్చుకొనుటకు రాష్ట్రాలకు వెసులుబాటు ఇచ్చింది. ఆరు రాష్ట్రాలు ఈ మేరకు పరిశ్రమలలో 12 గంటల పనికి రాబోయే మూడు నెలలకు ముందస్తుగా అనుమతి ఇచ్చాయి. కొన్ని రాష్ట్రాలలో మొత్తం కార్మిక చట్టాలను కరోనా పేరుతో 300 రోజులపాటు నిషేధం విధించారు. లాక్‌డౌన్ కాలానికి జీతాలు చెల్లించాలని జీవోలు ఇచ్చినా, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వాటి అమలుకు అవగింజంత శ్రద్ధ పెట్టలేదు. పైగా కంపెనీలకు వత్తాసునిస్తూ వచ్చారు. కేంద్ర ప్రభుత్వం ఉద్దీపన పేరుతో ప్రకటించిన 20 లక్షల కోట్ల ప్యాకేజీలో పారిశ్రామిక రంగానికి 11 లక్షల 75 వేల కోట్ల ప్యాకేజీని ప్రకటించినప్పటికీ కార్మికులకు ప్రత్యక్షంగా ప్రయోజనమేమీ కలుగలేదు.

వలస కార్మికుల గూర్చి మొసలికన్నీరు కార్చుతూ వారిని గాలికి వదిలేశారు. ప్రజల రక్షణ ప్రభుత్వ బాధ్యత కాదంటూ ఎవరి రక్షణ వారే చూసుకోవాలని నీతి బోధనలతో పాలకులు ప్రజలను వంచించారు. సామాన్య ప్రజలకు లాక్‌డౌన్ నిబంధనలు పెడుతూ పరిశ్రమలకు, కంపెనీలకు కార్మికులతో పని చేయించుకునుటకు అనుమతులు ఇచ్చారు. ఇలాంటి అపహాస్య పరిస్థితులను ఎండగడుతూ, కార్మిక, ఉద్యోగ వర్గాలపై కరోనా మాటున ప్రభుత్వం చేస్తున్న దాడిని వ్యతిరేకిస్తూ, రాజకీయ లాకుడౌన్‌ను ఎత్తివేయాలని, రాబోయే 6 నెలలపాటు ప్రతీ నెల ప్రతీ కార్మికుడికి రూ॥ 5 వేలు చొప్పున చెల్లిస్తూ వారికి ఉచితంగా రేషన్ అందించాలని, మాస్కులు, శానిటైజర్లు, క్యారంటైన్ ఉచితంగా ఇవ్వాలని డిమాండ్ చేస్తూ కార్మిక వర్గం వీధులలోకి వచ్చి ఆందోళనలు చేయాలని, మే 21 నుండి 27 వరకు వారం రోజుల పాటు కలసి వచ్చే శక్తులతో ఆందోళనలు చేపట్టాలని ఇఫ్టూ జాతీయకమిటి ఇచ్చిన పిలుపును రాష్ట్రంలో ఇఫ్టూ శాఖలు జయప్రదం చేసాయి.

ఈ మేరకు జాతీయకమిటి కరపత్రాన్ని తెలుగులో ముద్రించి జిల్లాల్లో విడుదల చేయడమైనది. మే 22 న రాష్ట్రంలోని కేంద్ర కార్మిక సంఘాలతో ఐక్యంగా ధర్నాలు చేశారు.

23 నుండి 26 వరకు వివిధ రూపాలలో ప్రచార కార్యక్రమాలు సాగించసారు. 27న చిత్తూరు, తిరుపతి, కర్నూలు, అనంతపురం, గుంతకల్లు, విజయవాడ, నూజివీడు, విస్సన్నపేట, ఏలూరు, జంగారెడ్డిగూడెం, తాడేపల్లిగూడెం, దేవరపల్లి, రాజమండ్రి, కాకినాడ, విశాఖపట్నం, శ్రీకాకుళంలలో కార్మికులు వీధుల్లోకి వచ్చి నిరసన ఆందోళనలు చేపట్టారు. ప్రభుత్వ ఉద్యోగ, కార్మిక వ్యతిరేక విధానాలను ప్రభుత్వం వెనక్కి తీసుకోవాలని నినదించారు.

## రైతాంగ సమస్యలు, వలస కూలీల సమస్యలపై ఏ.ఐ.కె.ఎస్.సి.సి ఇచ్చిన దేశవ్యాపిత పిలుపు - రాష్ట్రంలో నిరసన ప్రదర్శనలు

కరోనా విపత్తు కాలంలో కూడా ఎంతో శ్రమకోర్చి పంటలు పండించి దేశ ప్రజలకి ఆహార సమస్య రాకుండా చేసిన రైతాంగాన్ని పాలకులు కనీసంగా కూడా అభినందించలేదు. వారు ఎదుర్కొంటున్న సమస్యల గురించి కేంద్రంలోని మోడీ ప్రభుత్వం ఏమాత్రం పట్టించుకోకుండా తీవ్ర నిర్లక్ష్యంతో వ్యవహరించింది. రైతాంగం పండించిన పంటలకు తగిన మద్దతు ధర ప్రకటించలేదు. వ్యవసాయ ఉత్పత్తులకు రవాణా సౌకర్యం ఏర్పరచలేదు. కరోనా విపత్తు కారణంగా రైతాంగానికి ఎటువంటి సబ్సిడీలు ప్రకటించలేదు. గ్రామీణ పేదలు, వ్యవసాయ కూలీల జీవనానికి భద్రత కల్పించలేదు. ఇటువంటి స్థితిలో కరోనా కష్ట కాలంలో కూడా దేశానికి ఆహార భద్రతని కల్పించిన రైతన్నలను మే 16న అభినందించే కార్యక్రమం చేపట్టాలని అఖిల భారత రైతాంగ సమన్వయ కమిటీ, వర్కింగ్ గ్రూపు నిర్ణయించింది. అలాగే మే 16 నుండి 27 వరకు రైతాంగ సమస్యలపై ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించాలని, 27న దేశ వ్యాపితంగా నిరశన కార్యక్రమాలు నిర్వహించాలని దేశంలోని అన్ని యూనిట్లను కోరింది.

దీనిలో భాగంగా మన ఆంధ్రప్రదేశ్‌లో ఏ.ఐ.కె.ఎస్.సి.సి ఇచ్చిన పిలుపులో భాగంగా మే 16న పలు సెంటర్లలో రైతాంగాన్ని అభినందించే కార్యక్రమాలు జరిగాయి. 27 వరకు ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. మే 27న రాష్ట్రంలో పలుచోట్ల రైతాంగ సమస్యలపై పాలకుల నిర్లక్ష్యానికి వ్యతిరేకంగా నిరశన కార్యక్రమాలు జరిగాయి.

*రైతాంగం అన్ని రకాల రుణాలను రద్దు చేయాలి! రైతాంగ వ్యవసాయోత్పత్తులను కనీస మద్దతు ధర ఇచ్చి సేకరించాలి! గ్రామీణ పేదలకు ఉపాధి హామీ పథకం ద్వారా ఉపాధి కల్పించాలి! వలస కార్మికులను ఎటువంటి ఛార్జీలు వసూలు చేయకుండా వారిని స్వంత గ్రామాలకు పంపించి తగిన వేతనాలతో ఉపాధి కల్పించాలి! రైతాంగానికి లాక్ డౌన్ పరిహారంగా కుటుంబానికి నెలకి రూ॥10వేలు ఇవ్వాలి! ప్రధాన మంత్రి కిసాన్ పథకాన్ని రూ॥ 18వేలకు పెంచాలి! విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు అన్నీ ఉచితంగా సరఫరా చేయాలి!* తదితర డిమాండ్లతో రాష్ట్రంలో అనేక జిల్లాల్లో భాగాస్వామ్య సంఘాలతోనూ, కొన్ని చోట్ల స్వంతంగా ఏ.ఐ.కె.ఎం.ఎస్ ఈ కార్యక్రమాలను నిర్వహించింది.

**రైతాంగాన్ని అభినందించే కార్యక్రమం :**

విజయనగరం జిల్లాలో కొమరాడ మండలం బంజుకుప్ప, చినకేర్జిల, పార్వతీపురం మండలం విశ్వంభరపురం, సీతానగరం మండలం ఆర్.వెంకంపేట, బొబ్బిలి మండలం పిరిడి, ఎస్.కోట మండలం అడ్డతీగ, కొత్తవలస మండలం సంతోషిపాలెం గ్రామాల్లో జరిగింది. పశ్చిమ గోదావరి జిల్లా కన్నాపురం, రామనర్సాపురం, చింతపల్లి, దార్వాడ, గడ్డపల్లి, గోగుమిల్లి, కల్లుమామిడి, కామయ్యకుంట, మాదపురం, ముంజులూరు, ప్రతాప్‌నగర్, రాజానగరం, రెడ్డిపల్లి గ్రామాల్లో రైతులకు మద్దతుగా ప్రదర్శనలు చేసారు.

**మే 27 నిరశన కార్యక్రమం :**

విజయనగరం జిల్లాలో కొమరాడ మండలం బంజుకుప్ప గ్రామంలో, పశ్చిమ గోదావరి జిల్లా కన్నాపురంలో, చిత్తూరు జిల్లా శ్రీకాళహస్తి, పలమనేరులలో ఏ.ఐ.కె.ఎం.ఎస్ ఆధ్వర్యంలో స్వంతంగా నిరశన తెలియజేసారు.

శ్రీకాకుళంలో తాహశీల్దార్ ఆఫీస్ వద్ద, అనంతపురం కలెక్టరేట్ వద్ద, కర్నూలులో వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయం వద్ద, కర్నూలు జిల్లా ఎమ్మిగనూరు, ఆదోనిలలో తాహశీల్దార్ ఆఫీస్‌ల వద్ద ఇతర భాగాస్వామ్య సంఘాలతో కలిసి నిరశన కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది.

## ఆదివాసీల హక్కుల సాధనకు పునరంకితమవుతూ జరిగిన విప్లవజ్యోతి అల్లూరి సీతారామరాజు వర్ధంతి సభలు

మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు 96వ వర్ధంతి సందర్భంగా శ్రీకాకుళం-విజయనగరం సంయుక్త జిల్లా కమిటీ ఆదివాసీ సుదీర్ఘకాలంగా ఎదుర్కొంటున్న నాన్ షెడ్యూల్ గ్రామాల సమస్య, 2018 జాతీయ అటవీ విధానం అలాగే ఇటీవల సుప్రీంకోర్టు జి.ఓ.నెం.3ని కొట్టివేస్తూ షెడ్యూల్డు ప్రాంతాల్లో ఉపాధ్యాయ నియమకాలు 100 శాతం చెల్లదని ఇచ్చిన తీర్పు తదితర అంశాలపై ఒక కరపత్రం తెచ్చి సోషల్ మీడియాలో పోస్టు చేసింది.

తూర్పు గోదావరి జిల్లా కోరుకొండ, జగ్గంపేటలలో, పశ్చిమ గోదావరి జిల్లా దొండపూడి, కన్నాపురంలలో అల్లూరి విగ్రహాలకి, చిత్రపటాలకి పూలమాలలు వేసి జోహార్లు చెప్తూ నివాళులర్పించారు.

శ్రీకాకుళం : అల్లూరి వర్ధంతి సందర్భంగా శ్రీకాకుళంలోని అల్లూరి విగ్రహం వద్ద జీఓ 3ని సుప్రీం కోర్టు తీర్పును వ్యతిరేకిస్తూ దళిత, ప్రజాసంఘాలు ఏ.ఐ.కె.ఎం.ఎస్, పీ.ఓ.డబ్ల్యు,ఐ.ఎఫ్.టి.యు అల్లూరి విగ్రహం వద్ద నివాళులర్పించాయి



శ్రీకాకుళం

## లాక్‌డౌన్ ఎత్తివేయాలని ఐ.ఎఫ్.టి.యు జాతీయ కమిటీ మే 21 - 27 వరకు ఇచ్చిన నిరసన కార్యక్రమాల పిలుపు ఫోటోలు



విజయవాడ



ఏలూరు


విశాఖపట్నం



తిరుపతి



కాకినాడ



అనంతపురం



శ్రీకాకుళం


కర్నూలు



రాజమండ్రి



గుంతకల్



నూజివీడు



జంగారెడ్డిగూడెం



పోలవరం



తాడేపల్లిగూడెం



విస్సన్నపేట



తిరుపతి



విశాఖపట్నం



విజయవాడ

# ఏ.ఐ.కె.ఎస్.సి.సి రైతాంగం. వలస కూలీల సమస్యలపై మే 16 – 27 ఆందోళనా పిలుపు ఫొటోలు

## విజయనగరం జిల్లా (తే.16-05-2020) కిసాన్ సమ్మాన్ దివాస్





అడ్డతీగ | బంజుకుప్ప | చినకేర్జిల





ఆర్.వెంకంపేట | విశ్వంభరపురం | పిరిడి





కొత్తవలస | ఆర్.వెంకంపేట (మే 27న పిలుపు) | బంజుకుప్ప

## ఇతర జిల్లాలో మే 27న పిలుపు అమలు






శ్రీకాకుళం | అనంతపురం | కర్నూలు






శ్రీకాళహస్తి | పలమనేరు (చిత్తూరు జిల్లా) | ఆదోని (కర్నూలు జిల్లా)





ఎమ్మిగనూరు (కర్నూలు జిల్లా) | కన్నాపురం (ప॥గో॥ జిల్లా) | రామనర్సాపురం (ప॥గో॥ జిల్లా)

## ఏ.ఐ.కె.ఎస్.సి.సి రైతాంగం, వలస కూలీల సమస్యలపై మే 17న ఆందోళనా పిలుపు - పశ్చిమ గోదావరి జిల్లాలో కార్యక్రమాల ఫోటోలు


చింతపల్లి


గెద్దపల్లి


కన్నాపురం


గోగుమిల్లి


ముంజులూరు


రామనర్సాపురం


కల్లుమామిడి


కామయ్యకుంట


ప్రగతినగర్


మాదాపురం


ముంజులూరు


రాజానగరం


రెడ్డికోపల్లి


దార్వాడ


ఉమ్రెంక

## విప్లవజ్యోతి అల్లూరి 96 వర్ధంతి – నివాళులర్పిస్తున్న వివిధ ప్రాంతాలలో కార్యక్రమాల ఫోటోలు


కోరుకొండ


దొండపూడి


కన్నాపురం

# లాక్‌డౌన్ కాలానికి వేతనాలు చెల్లించాలని, మిల్లుల్లో కోవిడ్ నిబంధనలు పాటించాలని డిమాండ్ చేస్తూ సాగిస్తున్న ఆందోళనలో భాగంగా మే 20న సమరశీల పోరాటం సాగించిన జూట్ కార్మికులు

లాక్ డౌన్ కాలానికి కార్మికులకు జీతాలు చెల్లించాలంటూ డబ్బా కొట్టుకుంటూ కేంద్ర ప్రభుత్వం 29-3-2020న జీవో ఇచ్చింది. కానీ దాన్ని పరిశ్రామాధిపతులు అమలుపరచేలా ఎటువంటి చర్యలూ తీసుకోలేదు. రాష్ట్రంలోని జూట్ యాజామాన్యాలు కార్మికులకు ఎటువంటి వేతనాలు చెల్లించలేదు. ప్రభుత్వ ఆదేశాల పేరుతో ఏప్రిల్ 20 నుండి మిల్లులు తిరిగి నడపడానికి సిద్దమయ్యారు. కార్మికుల వేతనాల గురించి, కోవిడ్ నిబంధనలు పాటించడం గురించి ఎటువంటి ప్రకటనా చేయకుండానే కార్మికులని విధుల్లోకి రావాలని ఒత్తిడి చేసారు. కార్మికుల మధ్య చిచ్చుపెట్టి వారి ఐక్యతను దెబ్బతీయడానికి, యూనియన్లను విచ్చిన్నం చేయడానికి పూనుకున్నారు.

నేపథ్యంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల జీ.ఓలు అమలు చేయాలని, కార్మికులకు వేతనాలు చెల్లించాలని, కోవిడ్ నిబంధనలు పాటించాలని డిమాండ్ చేస్తూ రాష్ట్రంలోని IFTU, AITUC, CITU, TNTUC, INTUC అనుబంధ జూట్ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ఐక్యకార్యాచరణలో దాదాపు పది వేల మంది జూట్ కార్మికులు ఆందోళన చేస్తున్నారు. ఈ క్రమంలో విజయనగరం జిల్లాలో బొబ్బిలిలోని నవ్య జూట్ మిల్లు, శ్రీకాకుళం జిల్లాలో సింగుపురంలోని నీలం జూట్ మిల్లు యాజమాన్యాలు ప్రతీ కార్మికుడికి 5 వేల రూ॥ల చొప్పున చెల్లించడానికి ఒప్పందం చేసాయి. రాష్ట్రంలోని నెల్లిమర్ల, ఏలూరు, సాలూరు తదితర మిల్లుల యాజమాన్యాలు మొండివైఖరి ప్రదర్శిస్తూ ప్రభుత్వ అదికారుల, పోలీసు అధికారుల దన్నుతో కార్మికులని బెదిరించి, లొంగదీయాని ప్రయత్నాలు చేసారు.

లాక్ డౌన్ కాలానికి జీతాలు ఇవ్వకుండా ఇతర మిల్లులలో ఇస్తే తానిస్తానంటూ సాలూరు జూట్ యాజమాన్యం మాయమాటలతో కార్మికుల్ని బుజ్జగించింది. కేవలం కార్మికుల నుండి తిరిగి వశూలు చేసుకొనే అడ్వాన్స్‌తో సరిపెట్టి ఆకలి భాధలతో ఉన్న కార్మికులను లొంగదీసుకొని మిల్లును నడిపించుకుంటున్నది. తద్వారా అధిక లాభాలు గడిస్తున్నది. అలా మోసగించిన సాలూరు జూటు యాజమాన్యానికి మే 20న కార్మికులు షాకిచ్చారు. యూనియన్లను గుర్తించకుండా, తాను చెప్పిందే కార్మికులు వింటారని విర్రవీగిన మేనేజ్మెంట్ కు కార్మికులు సరైన గుణపాఠం చెప్పారు. ఇతర మిల్లులలో లాకుడౌను కాలానికి ఇచ్చినట్లుగా తమకూ జీతాలు ఇవ్వాలంటూ మే 20న ఉదయం 6 గంటల షిఫ్ట్ నుండి డ్యూటీలు ఆగిపోయి మిల్లు ఎదుట బైఠాయించారు. అందులో గణనీయ శాతం మంది మహిళా కార్మికురాళ్లే! ఈ బైఠాయింపులో మహిళలే అగ్ర భాగాన నిలిచారు. మేనేజమెంటు వచ్చి సమాధానం చెప్పాలని నినదిస్తున్నారు. మేనేజమెంటు ఏ గుర్తింపు యూనియన్‌ని గుర్తించ నిరాకరిస్తూ వచ్చిందో, అదే ఇప్పు అనుబంధ కార్మిక సంఘం నాయకత్వంలో కార్మికులు ఉద్యమిస్తున్నారు. కార్మికుల ఐక్యతను దెబ్బతీయడానికి, కార్మికుల మధ్య ఘర్షణలు సృష్టించడానికి తనకు తొత్తులుగా వుండే వారితో కార్మికులపై యాజమాన్యం యూనియన్ నాయకులపూ పోలీసు కేసులు పెట్టించింది. ఈ కేసులకి వ్యతిరేకంగా కార్మికులు ప్రధానంగా మహిళలు పెద్దఎత్తున కదిలి తాహశీల్దారు ఆఫీస్, పోలీసు స్టేషన్ల ఎదుల ధర్నా నిర్వహించారు. దీనితో పోలీసులు కార్మిక నాయకుల అరెస్టులకి సిద్ధపడకుండా వెనక్కి తగ్గారు.

అలాగే విధులకు హాజరుకాకుండా లాక్‌డౌన్ కాలానికి వేతనాలకై ఒకే యజమాన్యాన గల ఏలూరు, కొత్తూరు జూటు కార్మికులు ఆందోళన సాగిస్తున్న సంగతీ తెలిసిందే. మే 19, 20 తేదీలలో ఏలూరు మిల్లు ఎదుట వేయి మందికి పైగా కార్మికులు ధర్నాచేశారు. మే 20న లాక్ డౌన్ కాలానికి జీఓల ప్రకారం జీతాలు ఇప్పించాలంటూ ధిక్కార స్వరంతో IFTU, AITUC, CITU, TNTUC, INTUC అనుబంధ జూట్ కార్మిక సంఘాల నేతృత్వంలో ఏలూరు కలెక్టర్ కార్యాలయం ఎదుటవెయ్యి మందికి పైగా జూట్ కార్మికులతో భారీ ధర్నా చేసారు. లాక్ డౌన్ కాలపు ఆంక్షల్ని, పోలీస్ వత్తిళ్ళని లెక్కచేయకుండా ధిక్కార సమరశీల చైతన్యంతో జయప్రదంగా ధర్నా నిర్వహించారు.

నెల్లిమర్ల మిల్లులో కూడా కార్మికులలో అలజడి ప్రారంభమైనది. మే 19న ధర్నా చేశారు. 20న IFTU, CITU, మరో ఇండిపెండెంట్ సంఘాల అనుబంధంగా వున్న మిల్లులోని మూడు కార్మిక సంఘాలు ఐక్య వేదికగా ఏర్పడి సాగిస్తున్న ఆందోళనలో భాగంగా గేటు మీటింగులతో ప్రత్యక్ష కార్యాచరణకు దిగారు. మిల్లులోని కార్మికులు స్వచ్ఛందంగా విధుల్ని నిలిపివేసారు. కానీ యాజామాన్యానికి తొత్తుగా వున్న సంఘం విచ్చిన్నానికి పాల్పడి కార్మికుల్ని బలవంతంగా మిల్లులోకి పంపించడానికి సిద్ధమైంది. జీ.వో జీతాల రూపంలో కార్మికులకు రావాల్సిన దాదాపు కోటిన్నర రూ॥ల సొమ్మును యాజమాన్యం దిగమింగడానికి సహరించేందుకు పూనుకుంది. అధికారుల చర్చలు ఏర్పాటు చేస్తే యాజమాన్యం మాకు మిల్లులో ఒక యూనియన్ వుందని, వారితోనే చర్చలు జరుపుతామని చెప్పడం వీరి నీతిబాహ్య చర్యలు, కుట్రలు కార్మికుల ఎదుట మరింత నగ్నంగా వెల్లడయ్యాయి. జూట్ మిల్లు యాజమాన్యం దిగివచ్చేదాకా ఆందోళన కొనసాగిస్తామని కార్మికులు ప్రకటించారు.



ఏలూరు　　నెల్లిమర్ల　　సాలూరు

# కోరుకొండ మండలంలో ఇండ్ల స్థలాలకు భూసేకరణ పేరుతో జరిగిన అవినీతికి వ్యతిరేకంగా రైతాంగం ఆందోళన

తూర్పుగోదావరి జిల్లా కోరుకొండ మండలంలోని బూరుగుపూడి, కాపవరం గ్రామాల పరిధిలో రాజమండ్రి సిటీ, రాజమండ్రి రూరల్ నియోజక వర్గాల పేదలకు ఇండ్ల స్థలాల పేరుతో 592 ఎకరాలు ముంపు (ఆవ) భూములను భూసేకరణ చట్టం నిబంధనలకు వ్యతిరేకంగా అధికార పార్టీ మరియు వారి అనుచరులు సేకరించి, 100 కోట్ల రూపాయలు దోపిడీ చేశారు. ఈ భూములు ఆవ భూములు కావడం వల్ల ఇండ్ల స్థలాలకు పనికిరావు. దేవిపట్నం, గంగవరం, గోకవరం, సీతానగరం, రాజానగరం, కోరుకొండ, గండేపల్లి, జగ్గంపేట తదితర మండలాలలోని చెరువులు, కాలువల ద్వారా నీరు ఆవ భూములకు చేరుతుంది. ఇవి ఎటువంటి వరి పంటలకు పనికిరాని భూములు. వాణిజ్య పంటలు వేసవి కాలంలో పండుతాయి. అలాంటి భూములను భూసేకరణ చట్టమునకు వ్యతిరేకంగా కొనుగోలు చేసినారు. కావున ఆవ భూములలో ఇండ్ల స్థలాలు ఇవ్వరాదని, గ్రామాలలోని రైతులకు, రైతు కూలీలకు నష్టం జరిగే ఈ భూసేకరణ విరమించుకోవాలని గత 25 రోజులుగా CPI (ML) న్యూడెమోక్రసీ, తో సహా పలు ప్రతిపక్షపార్టీల ఆధ్వర్యంలో రైతులు, రైతు కూలీలు ఆందోళన కార్యక్రమాలు చేపట్టారు. దీనిలో భాగంగా 24కూనవరంలో 40 మంది, 23మునగాలలో 50 మంది, 27బుచ్చింపేటలో 50 మంది రైతులతో మీటింగ్ జరిగింది. దీనిలో సి.పి.ఐ (ఎం.ఎల్) న్యూడెమోక్రసీ పార్టీ నుండి జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వి. వెంకటనాయుడు పాల్గొని ప్రసంగించారు. ఇతర పార్టీల నాయకులు ప్రసంగించారు.



# రాష్ట్ర ప్రభుత్వం విద్యుత్ టారిఫ్‌ని పెంచి బిల్లులు పెంచడానికి వ్యతిరేకంగా రాష్ట్రంలో జరిగిన నిరశన కార్యక్రమాలు

రాష్ట్రంలో మార్చి 20 నుండి మే10 వరకు తీసిన విద్యుత్ బిల్లులు రెండు నెలలకి కలిపి రీడింగ్ తీయడం వల్ల చాలా అధికంగా బిల్లులు వచ్చాయి. ప్రభుత్వం టారీఫ్ రేట్లు కూడా పెంచింది. దీనితో వినియోగదారులు కరోనా కష్టకాలంలో మరింత ఆర్థిక భారాన్ని మోయాల్సి వచ్చింది. రాష్ట్ర ప్రభుత్వ ఈ చర్యలను వ్యతిరేకిస్తూ 10 వామపక్ష పార్టీలు నిరసనలకు పిలుపునిచ్చాయి. ఈ పిలుపు రాష్ట్రంలో పలు జిల్లాల్లో అమలుచేసారు.

– విజయవాడలో మే 18 ఉదయం 8.30 గంటలకు పాయకపురం విదుత్ సబ్ స్టేషన్ వద్ద న్యూడెమోక్రసీ నగర కమిటీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పి.ఓ.డబ్ల్యు, పి.డి.ఎస్.యు, ఐ.ఎఫ్.టి.యు కార్యకర్తలు కూడా పాల్గొన్నారు శ్రీకాకుళంలో విద్యుత్తు చార్జీలు పెంపును వ్యతిరేకిస్తూ వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. కర్నూలులోని కరెంట్ ఆఫీసు వద్ద వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో నిరశన ప్రదర్శన చేసారు. అనంతపురంలో వామపక్షాలతో కలిసి సి.పి.ఐ (ఎం.ఎల్) న్యూడెమోక్రసీ పవర్ ఆఫీస్ వద్ద ధర్నా నిర్వహించింది. పశ్చిమ గోదావరి జిల్లా జంగారెడ్డిగూడెం, దొండపూడిలలో సిపిఐ (ఎం.ఎల్) న్యూడెమోక్రసీ, సిపిఎం, ఎంసిపిఐయు ఆధ్వర్యంలో నిరశన తెలియజేసారు. కొవ్వూరులో పీఓడబ్ల్యు ఆధ్వర్యంలో నిరశన తెలిపారు.

విజయవాడ



శ్రీకాకుళం





కర్నూలు



కొవ్వూరు



జంగారెడ్డిగూడెం



దొండపూడి

(28వ పేజీ తరువాయి)

స్వభావాన్ని బహిర్గత పరిచి పార్లమెంటు పంథాకి, విప్లవ పంథాకి స్పష్టమైన విభజన రేఖ గీసింది. అగ్ర నాయకత్వంపై మిగిలివున్న భ్రమలన్నీ తొలగించి మెజారిటీ కార్యకర్తలు, నాయకత్వాన్ని విప్లవ పంథా వైపు నడిపించింది.

దశాబ్దకాలం పైగా భూమి కోసం, భుక్తి కోసం సాగుతున్న శ్రీకాకుళ రైతాంగ పోరాటంలో 1967 అక్టోబర్ 31న భద్రగిరి ఏజెన్సీ ప్రాంతమైన లేవిడిలో భూస్వాములు కామ్రేడ్స్ ఆరిక కోరన్న, కొండగొర్రి మంగులులను చాటు నుండి కాల్చి చంపిన ఘటన తర్వాత ఉద్యమం మౌళిక మార్పు తీసుకుంది. నక్సల్బరీ పోరాట ప్రేరణతో సాయుధపోరాట మార్గం చేపట్టింది. ప్రజలు సాయుధులై దోపిడీ వర్గాలను తరిమికొట్టారు. దోపిడీ శక్తులకు అండగా వచ్చిన పోలీసులను ఎదిరించారు. ఈ క్రమంలో పోరాటాన్ని అణచివేయడానికి ప్రభుత్వం పోరాట ప్రాంతాలన్నింటినీ కల్లోలిత ప్రాంతంగా ప్రకటించింది పెద్దఎత్తున సాయుధ బలగాలను దించింది. పోలీసులు గ్రామాలను జల్లెడపట్టి ప్రజలను తీవ్ర హింసలు పెట్టారు. దొరికిన కామ్రేడ్స్‌ను ఎన్‌కౌంటర్ల పేరుతో కాల్చి చంపారు. 1969 మే 27న శ్రీకాకుళ సాయుధపోరాట యోధుడు, సి.పి.ఐ (ఎం.ఎల్) కేంద్ర కమిటీ సభ్యుడు అయిన కా॥ పంచాది కృష్ణమూర్తి మరో ఆరుగురు కామ్రేడ్స్ (ముద్ర రామచంద్ర ప్రధానో, బైనపల్లి పాపారావు, శృంగవరపు నర్సింహులు, దున్న గోపాలరావు, తామాడ చినబాబు, మద్దిల నిరంజనరావు) ను సోంపేట వద్ద కంచిలి రైల్వేస్టేషన్‌లో ఒక ద్రోహి ఇచ్చిన సమాచారంతో పోలీసులు పట్టుకొని జలాంత్ర కోట కొండల్లో కాల్చి చంపి ఎన్‌కౌంటర్‌గా ప్రకటించారు.

నక్సల్బరీ వెల్లువ ప్రభావంతో దేశ వ్యాపితంగా అనేక ప్రాంతాల్లో ముఖ్యంగా ముషాహరీ, గోపీవల్లభపూర్–దేబ్రా, భీర్భూం, వైనాడు, ఫిరోజ్‌పూర్ వంటి చోట్ల అనేక రైతాంగ పోరాటాలు వెల్లువెత్తాయి. మన రాష్ట్రంలో నక్సల్బరీ, శ్రీకాకుళ పోరాటాలు చూపిన మార్గంలో గోదావరిలోయ ప్రాంతాలలో విప్లవ సాయుధపోరాట కృషి సాగింది. భారత విప్లవ సాధనకు నక్సల్బరీ చూపిన మార్గంలోనే నాటి నుండి నేటి వరకు దేశంలో కమ్యూనిస్టు విప్లవకారులు ప్రయాణం సాగిస్తున్నారు. ఈ ప్రయాణం అనేక మలుపులతో, ఎగుడు దిగుడులతో, పడుతూ లేస్తూ ముందుకే సాగుతోంది. రాజకీయ, సైద్ధాంతిక విభేదాలతో అనేక సంస్థ లుగా విప్లవకారులు విడి విడిగా వున్నప్పటికీ, మెజారిటీ సంస్థల కార్యక్రమం, పంథా దాదాపు ఒక్కటే. వ్యవసాయక విప్లవం ఇరుసుగా సాగే నూతన ప్రజాస్వామిక విప్లవ లక్ష్యమూ ఒక్కటే. మార్క్సిజం–లెనినిజం–మావో ఆలోచనా విధానమే వారి సైద్ధాంతిక ఆయుధం. కనుక నేడు సెలయేర్లుగా సాగే ఈ ప్రవాహాలు మహా సముద్రంగా మారి భారత విప్లవోద్యమ విజయాన్ని ఖాయం చేస్తాయి. విప్లవకారుల ఐక్యత తథ్యం. విప్లవ విజయమూ తథ్యమే.

నేడు కేంద్రంలో రెండోసారి అధికారం చేపట్టిన బిజెపి–ఆరెస్సెస్ ప్రభుత్వం దేశ సంపదను బహుళజాతి సంస్థలకు, బడా కార్పొరేట్ వర్గాలకు దోచిపెట్టే విధానాలను వేగవంతం చేసింది. పన్నుల తగ్గింపు, వారి బ్యాంకు అప్పుల రద్దు, ఉద్దీపనల పేరుతో లక్షల కోట్ల రూ॥ల ప్రజాధనాన్ని దోచిపెట్టడం వంటి చర్యలతో బడా కంపెనీలకు సేవ చేస్తున్నది. తమ మనువాద ఫాసిస్టు ఎజెండా అమలులో భాగంగా ఆరెస్సెస్ మతోన్మాద శక్తులచే మైనారిటీలపై నిత్య దాడులు, హత్యలు సాగిస్తున్నది. సిఎఎ, ఎన్ఆర్‌సి, ఎన్‌పిఆర్‌లను తెచ్చి దేశం నుండి మత మైనారిటీలను తరిమివేయడానికి కుట్రలు చేస్తున్నది. ఈనాడు కరోనా విపత్తుతో దేశ ప్రజలు ముఖ్యంగా రైతాంగం, వివిధ రంగాలకి చెందిన కార్మికులు, వలస కూలీలు అత్యంత దయనీయ స్థితిని ఎదుర్కొంటుంటే వారి కష్టాలను తీర్చడానికి మోడీ ప్రభుత్వం ఏ ఉపశమన చర్యలు తీసుకోలేదు. కరోనా కష్ట పరిస్థితిని అవకాశంగా తీసుకొని బడా కంపెనీలకు 20 లక్షల కోట్లను సహాయంగా ప్రకటించింది. కానీ సామాన్య ప్రజలకు ఒక్క రూపాయి కూడా విదిల్చలేదు. రైతాంగం ఎప్పటి నుండో కోరుతున్న ఋణాల మాఫీ చేయలేదు. వారి పంటలకు మద్దతు ధరలనివ్వలేదు. కార్మిక చట్టాలను సవరించి 8 గం॥ల పనిదినాన్ని 12 గం॥లు చేయడానికి పూనుకున్నది. క్రమంగా కార్మిక చట్టాలన్నింటినీ రద్దుచేసి కార్మికులను కట్టుబానిసలుగా మార్చడానికి కుట్రలు చేస్తోంది.

ఈ పరిస్థితులలో పాలకులు సాగిస్తున్న దోపిడీవర్గ విధానాలకు వ్యతిరేకంగా రైతాంగం, కార్మికులు, ఆదివాసీలు, దళితులు, మత మైనారిటీలు, మహిళలు తదితర పీడిత వర్గాలనందరినీ సమీకరించి, సంఘటితపరిచి బలమైన ప్రజా ఉద్యమాలు నిర్మిస్తూ, నక్సల్బరీ అందించిన స్ఫూర్తితో విప్లవోద్యమ కృషిలోకి ఈ వర్గాలన్నింటినీ భాగాస్వాములను చేసే కర్తవ్యాన్ని విప్లవకారులు చేపట్టాలి.

***విప్లవాభివందనాలతో,***

**సి.పి.ఐ (ఎం.ఎల్) న్యూడెమోక్రసీ - ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కమిటీ**

# మే 25 నక్సల్బరీ - మే 27 శ్రీకాకుళం అమరవీరుల స్మృతికి నివాళులర్పిద్దాం!
# నక్సల్బరీ, శ్రీకాకుళోద్యమాల స్ఫూర్తితో విప్లవోద్యమ నిర్మాణానికి పునరంకితమవుదాం!

పార్లమెంటరీ పంథాను తుత్తునీయలు చేసి, నయారివిజనిజాన్ని చావుదెబ్బగొట్టి, భారత విప్లవ పంథాను ఎలుగెత్తి చాటిన వసంతకాల మేఘగర్జన " నక్సల్బరీ " కి ఈ మే నెల 25తో 53 సంవత్సరాలు నిండాయి. మార్క్సిజం, లెనినిజం, మావో ఆలోచనా విధానం సైద్ధాంతిక ప్రాతిపదికగా భారత విప్లవ కార్యక్రమం, పంథాలను నక్సల్బరీ దిశానిర్దేశం చేసింది. అది భూమి సమస్యను తిరిగి ఎజెండా మీదకు తెచ్చింది. అది చూపిన బాటలో దేశ వ్యాపితంగా కమ్యూనిస్టు విప్లవకారులు నయా రివిజనిజంతో తెగతెంపులు చేసుకొని వ్యవసాయక విప్లవం ఇరుసుగా సాగే నూతన ప్రజాస్వామిక విప్లవ సాధన కోసం కృషి సాగించారు. నాడు అన్ని దారులు నక్సల్బరీ వైపే అన్నట్లు వేలాది మంది యువకులు, విద్యార్థులు విప్లవోద్యమంలో వెల్లువలా పాల్గొని అసమాన త్యాగాలు చేసారు. నక్సల్బరీలో ఎగిసిన నిప్పురవ్వ శ్రీకాకుళాన్ని మండించింది. శ్రీకాకుళ రైతాంగ ఉద్యమం సాయుధపోరాట బాట పట్టింది.

రాజకీయ, సైద్ధాంతిక విభేదాల వల్ల సి.పి.ఐ నుండి విడివడి 1964లో సి.పి.ఐ (ఎం) ఏర్పడింది. సి.పి.ఎం నాయకత్వం భారత విప్లవ సాధనకు పార్లమెంటరీ పంథాకు భిన్నంగా విప్లవ పంథాను రూపొందించి నాయకత్వం వహిస్తుందని నాడు పార్టీలోని విప్లవశక్తులు ఆశించారు. కానీ విప్లవ పదజాలం ఏమి చెప్పినప్పటికీ ఆచరణలో సిపిఎం నాయకత్వం సిపిఐ బాటలోనే నడుస్తూ నయా రివిజనిస్టుగా అవతారమెత్తింది. విప్లవ పంథాకి తిలోదకాలిచ్చి పార్లమెంటు పంథాలోనే పయనిస్తూ కేడర్‌ని ఎన్నికల ఊబిలోకి దింపింది. దీనికి వ్యతిరేకంగా పార్టీలోని విప్లవ శక్తులు ముఖ్యంగా పశ్చిమ బెంగాల్‌లోని చారుమజుందార్ ప్రభృతులు, ఆంధ్రలో చంద్ర పుల్లారెడ్డి, దేవులపల్లి వెంకటేశ్వరరావు, తరిమెల నాగిరెడ్డి తదితరుల నాయకత్వంలో విప్లవ పంథా కోసం ఆంతరంగికంగా రాజకీయ, సైద్ధాంతిక పోరాటం సాగిస్తూ వచ్చారు. చారుమజుందార్ ప్రసిద్ధి చెందిన 8 రివిజనిస్టు వ్యతిరేక డాక్యుమెంట్లు రూపొందించి రైతు ఉద్యమ పాత్ర, రహస్య పార్టీ నిర్మాణం, సాయుధపోరాటాల సన్నాహాలు తదితర విషయాల గురించి పార్టీలో చర్చ పెట్టి అగ్ర నాయకత్వాన్ని ప్రశ్నిస్తూ వచ్చాడు. ఒక ప్రక్క పశ్చిమ బెంగాల్‌లోని లెఫ్టఫ్రంట్ ప్రభుత్వం సాగిస్తున్న ప్రజా వ్యతిరేక చర్యలను వ్యతిరేకిస్తూనే, మరోవైపు కామ్రేడ్స్ కానుసన్యాల్, సౌరెన్‌బోసు, జంగల్ సంతాల్‌లతో కలిసి పశ్చిమ బెంగాల్‌లోని డార్జిలింగ్ జిల్లా సిలిగురి ప్రాంతంలోని నక్సల్బరీలో రైతాంగ సాయుధపోరాట నిర్మాణానికి కృషిచేసాడు.

వీరి కృషి ఫలితంగా నక్సల్బరీ ప్రాంతంలో జోతేదార్లు సాగిస్తున్న దోపిడీ, పీడనలకు వ్యతిరేకంగా ఆదివాసీ రైతాంగం పెద్దఎత్తున ఉద్యమించి భూముల స్వాధీన కార్యక్రమాన్ని చేపట్టారు. జోతేదార్లకు మద్దతుగా వచ్చిన పోలీసులను ఎదిరించి తమ భూములు రక్షించుకున్నారు. ఈ క్రమంలో 1967 మే 23న పోలీసులు గ్రామాలపై దాడి చేసి ఉద్యమకారులను నిర్బంధించడానికి సిద్ధపడగా, ప్రజలు పెద్దఎత్తున ప్రతిఘటించారు. ఈ ప్రతిఘటనలో ఒక పోలీసు చనిపోయాడు. దీనికి ప్రతీకారంగా ' కమ్యూనిస్టు ముసుగు ' వేసుకున్న లెఫ్టఫ్రంట్ ప్రభుత్వం భారీగా పోలీసులను దించి మే 25న ఆదివాసీలపై దాడికి దిగింది. ఈ దాడిని ప్రజలు వీరోచితంగా ప్రతిఘటించారు. పోలీసులు సాగించిన పాశవిక కాల్పులలో 11 మంది (ధన్వంతరిదేవీ, సీమేశ్వరీదేవి, పుల్మతిదేవీ, సంశరీదేవి, గావుద్రావు షాహీబాణీ, నయాణేశ్వరీ, సోనామతి, సురబాలాదేవీ, ఖర్సింఘ్ లతో సహా మొత్తం ఏడుగురు మహిళలు, ఇద్దరు పురుషులు, ఇద్దరు పిల్లలు) ఆదివాసీలు అమరులయ్యారు. ఈ ఘటన సి.పి.ఎం నాయకత్వ దోపిడీవర్గ

( మిగతాది 27వ పేజీలో )

## విశాఖలోని ఎల్.జి పాలిమర్స్‌ను శాశ్వతంగా మూసివేయాలని, యాజమాన్యాన్ని అరెస్టుచేసి శిక్షించాలని ప్రజాందోళన

విశాఖపట్నంలోని గోపాలపట్నం సమీపంలోని వెంకటాపురంలో వున్న ఎల్‌జి పాలిమర్స్ రసాయన ఫ్యాక్టరీలో తే.7-5-2020 తెల్లవారి జామున ప్రాణాంతకమైన స్టైరీన్ గ్యాస్ లీకై చుట్టుప్రక్కల కాలనీల ప్రజలు తీవ్ర అస్వస్థతకు గురై వందలమంది స్పృహ కోల్పోయారు.మొత్తం ఈ దుస్సంఘటనలో 13 మంది మరణించగా వందల మంది దీర్ఘకాలిక అనారోగ్యాల పాలయ్యారు. ఎప్పటిలాగానే రాష్ట్ర ప్రభుత్వం మృతుల కుటుంబాలకు కోటి రూ॥ల చొప్పున నష్టపరిహారం ప్రకటించి ఘటనకు కారణమైన లోతైన విషయాలు బయటికి రాకుండా కంపెనీ యాజమాన్యాన్ని రక్షించేపని చేపట్టింది.

మొత్తం ఈ ఘటనపై సమగ్ర న్యాయ విచారణ చేపట్టాలని, కంపెనీ యాజమాన్యాన్ని, నిర్లక్ష్యంతో వ్యవహరించిన వివిధ శాఖల ప్రభుత్వాధికారులను అరెస్టుచేసి హత్యానేరం క్రింద విచారించాలని, కంపెనీని తక్షణం ఎత్తివేయాలని డిమాండ్ చేస్తూ వివిధ ప్రజా సంఘాలు విశాఖలోనూ, రాష్ట్రంలో పలు ప్రాంతాలలో ఆందోళనలు చేసారు.

**విశాఖలో ప్రజాందోళన :** యల్.జి. పాలిమర్స్ కంపెనీని శాశ్వతంగా మూసివేయాలని, 13 మంది మృతికి, లక్షలాదిమంది అనారోగ్యానికి కారణమైన యల్.జి.పాలిమర్స్ కంపెనీ యాజమాన్యాన్ని, ప్రభుత్వ అధికార యంత్రాంగాన్ని వెంటనే అరెస్ట్ చేయాలనీ, యల్.జి.పాలిమర్స్ కంపెనీ స్థలాన్ని ప్రభుత్వం స్వాధీనం చేసుకుని స్థానికులందరికి ఉపాధి కల్పించే పర్యవరణహిత పరిశ్రమలు నెలకొల్పాలని, యల్.జి.పాలిమర్స్ కంపెనీకి 10 కి.మీ. పరిధిలోని ప్రజలందరికీ వైద్య పరీక్షలు నిర్వహించి, హెల్త్ కార్డులు మంజూరు చేసి, జీవితకాలం వారి ఆరోగ్యాలను పరిరక్షించేందుకు శాశ్వత ప్రాతిపదికన ప్రభుత్వ ఆస్పత్రిని నెలకొల్పాలని, ప్రజాసంఘాల, కమ్యూనిస్ట్ పార్టీల నాయకులపై బనాయించిన తప్పుడు కేసులు ఎత్తివేయాలని కోరుతూ తే. 1-6-2020 ఉదయం 9.30 గం లనుండి 11.30 వరకు పౌర ప్రజా సంఘాల నాయకత్వంలో నిరసన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి జె వి సత్యనారాయణ మూర్తి, రాజకీయ ఖైదీల విడుదల కమిటీ తరపున కె.పద్మ, ఐ.యఫ్.టి.యు రాష్ట్ర ఉపాధ్యక్షుడు యం. వెంకటేశ్వర్లు, ఎఐటియుసి వామన మూర్తి, సియల్ సి రాష్ట్ర ఉపాధ్యక్షుడు ప్రొఫెసర్ కె.పి.సుబ్బారావు, పి.వి.రమణ, మహిళా చేతన కె పద్మ, పి.ఓ.డబ్ల్యు విశాఖ జిల్లా అధ్యక్షులు యస్. వెంకటలక్ష్మి, ఉపాధ్యక్షులు కె. బాలనాగమ్మ, యన్.యఫ్.ఐ.డబ్ల్యు విమల, అరుణోదయ జిల్లా ప్రధాన కార్యదర్శి కె. నిర్మల, భారత నాస్తిక సమాజం రాం ప్రభు, దళిత హక్కుల సమాఖ్య కొత్తపల్లి వెంకట రమణ తదితరులు పాల్గొన్నారు.

విశాఖపట్నంలో పి.ఓ.డబ్ల్యు, ఎం.ఎన్.ఎస్.ఎస్‌ల ఆధ్వర్యంలో వేపగుంట అప్పన్నపాలెం వద్ద, పెందుర్తి తాహశీల్దార్ ఆఫీస్ వద్ద, మాధవధారలోని ఏకలవ్య కాలనీ వద్ద, జ్ఞానాపురం జెఎన్ఎన్‌యుఆర్ఎం కాలనీలలో ఆందోళనా కార్యక్రమాలు చేసారు. ఈ కార్యక్రమాలలో ఎం.ఎన్.ఎస్.ఎస్, పీ.ఓ.డబ్ల్యు నాయకులు బాలనాగమ్మ, వెంకటరావు, ఇందిర, వరలక్ష్మి, శైలజ, గీత, ఎరుకలమ్మ, కనకమహాలక్ష్మి, లక్ష్మి, జయమ్మ, ఈశ్వరమ్మ, కళ, దాలమ్మ, అప్పారావు, అప్పన్న, తదితరులు పాల్గొన్నారు.

ప॥గో॥జిల్లా – జంగారెడ్డి గూడెం, దొండపూడిలో ఉత్తరాంధ్రలో విషతుల్య పరిశ్రమలను ఎత్తివేయాలని, ఎల్జీ పాలిమర్స్ ఘటనపై సమగ్ర విచారణ జరపాలని డిమాండ్ చేస్తూ నిరశన కార్యక్రమం చేసారు.



విశాఖలో ప్రజా సంఘాల ఆందోళన (మరికొన్ని ఫొటోలు 10వ పేజీలో)